'నా ప్రస్థానంలో ప్రతి మలుపూ జన జీవితంతో ముడిపడి ఉంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16+40 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 6.00

సంపుటి: 12
సంచిక: 78

SUNDAY Special

ఆదివారం 9-6-2019

నటనకు గ్లామర్..

ఐశ్వర్యా రాజేశ్‌తో 'సాక్షి' ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ..

– ఫ్యామిలీలో

అసలు సిసలు సమరం

ప్రపంచకప్‌లో నేడు ఆస్ట్రేలియాతో భారత్ మ్యాచ్

– స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

13న రాష్ట్రంలోకి నైరుతి..

- కేరళను తాకిన రుతుపవనాలు
- 15 నాటికి తెలంగాణ అంతా విస్తరించే అవకాశం
- ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు
- ఈ ఏడాది సాధారణ వర్షాలు... 97 శాతం మేర కురిసే అవకాశం

ఆలస్యంగా...

వాస్తవంగా రుతుపవనాలు ముందు ప్రకటించినట్లుగా ఈ నెల 6న కేరళలోకి, 11న తెలంగాణలోకి ప్రవేశించాలి. రెండ్రోజులు ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయి.

అనుకున్న మేర...

సాధారణంతో పోలిస్తే ఈసారి 97% వర్షాలు కురుస్తాయి. తెలంగాణలో సాధారణ నైరుతి వర్షపాతం 755 మిల్లీమీటర్లు కాగా, 97% లెక్కన ఈసారి 732 ఎంఎం కురిసే చాన్సుంది.

అక్కడక్కడ వర్షాలు..

రాగల 3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతోపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మరోవైపు పలు ప్రాంతాలలో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు.

అలసత్వ ప్రణాళిక...

నైరుతి రానుండటంతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. మే నెలలో ఖరీఫ్ ప్రణాళిక విడుదల చేయాల్సిన వ్యవసాయ శాఖ ఇప్పటికీ విడుదల చేయలేదు.

- వివరాలు 2లో

జెడ్పీలన్నీ గులాబీవే

జిల్లా పరిషత్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కొత్త చరిత్ర

32 జెడ్పీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లూ ఏకగ్రీవం

- 20 జెడ్పీ పీఠాలపై మహిళామణులు
- కో ఆప్షన్ సభ్యులంతా టీఆర్ఎస్ వారే
- విపక్షాల నుంచి ఎదురుకాని కనీస పోటీ
- ముగిసిన పరిషత్ ఎన్నికల ప్రక్రియ
- జూలై తొలి వారంలో కొత్త వారి పదవీ బాధ్యతలు

సాక్షి, హైదరాబాద్

ఎంపీపీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేసిన అధికార టీఆర్ఎస్ జెడ్పీ ఎన్నికల్లోనూ విజయ దుందుభి మోగించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్‌లను గెలుచుకొని కొత్త చరిత్ర సృష్టించింది. శనివారం 32 జిల్లాల్లో జెడ్పీపీ పదవులకు జరిగిన ఎన్నికల్లో 32 జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కో ఆప్షన్ పదవులన్నింటినీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. విపక్షాల నుంచి ఎక్కడా కనీస పోటీ కూడా ఎదురు కాలేదు. సింగిల్ సెట్ నామినేషన్లతోనే చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ అభ్యర్థులు బరిలో నిలిచి గెలిచారు. 20 జెడ్పీ పీఠాలను మహిళలు గెలుచుకున్నారు. తొలుత ఒక్కో జెడ్పీలో ఇద్దరు కో ఆప్టెడ్ సభ్యుల చొప్పున ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించారు. జిల్లా కలెక్టర్లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించిన ఈ ఎన్నికల్లో కో ఆప్టెడ్ మెంబర్స్ ఎన్నికకు అధిక శాతం జిల్లాల్లో ఒక్కో నామినేషనే రావడంతో ఆ స్థానాల్లో వారు ఎన్నికైనట్లు ప్రకటించారు. కొన్ని జిల్లాల్లో మినహా జెడ్పీ ఎన్నికల సందర్భంగా విపక్ష పార్టీల సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కాలేదు. 32 జిల్లాల్లోని జెడ్పీ పదవులను

మిగతా 2వ పేజీలో ▶

శనివారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆశా వర్కర్ల వేతనాల పెంపు ఫైల్‌పై తొలి సంతకం చేస్తున్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో ఎల్వీ సుబ్రహ్మణ్యం, గౌతమ్ సవాంగ్, సజ్జల రామకృష్ణారెడ్డి, అజేయ కల్లం తదితరులు

ఇదో కొత్త చరిత్ర

సరికొత్త రాజకీయ చరిత్రకు ఏపీ సీఎం జగన్ శ్రీకారం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు దాదాపు 60 శాతం పదవులు
- ప్రాధాన్య శాఖలన్నీ ఆ వర్గాలకే కేటాయింపు
- స్పీకర్ పదవి కూడా బీసీ వర్గానికే
- ఐదు ఉప ముఖ్యమంత్రి పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాలకే నాలుగు
- ఎస్సీ మహిళకు హోం మంత్రిగా అత్యున్నత గౌరవం.. అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యం
- ఇంతటి సమతౌల్యంతో మంత్రి మండలి దేశ, రాష్ట్ర చరిత్రలోనే ప్రథమం

ఏపీ హోం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సుచరిత

దళితుల పార్టీగా పేరున్న బీఎస్పీ 2007లో ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన కేబినెట్‌లో మొత్తం 50 మంది మంత్రులు. వారిలో ముఖ్యమంత్రి మాయావతితో సహా 8 మంది దళితులు (16 శాతం).

ఏపీ సీఎం వైఎస్ జగన్ మంత్రివర్గంలోని 25 మందిలో ఐదుగురు దళితులు (20%). పైగా ఇక్కడ దళితులకు లభించిన కీలక శాఖలు యూపీలో కూడా లభించలేదు.

- వివరాలు 14లో

ఇది ప్రజా విజయం

'జెడ్పీ' ఫలితాలపై సీఎం కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ సాధించిన గెలుపు పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజా విజయమని కొనియాడారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు, అధ్యక్షులకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలియచేశారు. టీఆర్ఎస్ పార్టీకి అఖండ విజయం సాధించి పెట్టిన పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

నేడే ఎంసెట్ ఫలితాలు..

మధ్యాహ్నం 12 గంటలకు విడుదల

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఎంసెట్ ఫలితాలు నేడు వెలువడనున్నాయి. కూకట్‌పల్లి జేఎన్‌టీయూలోని యూజీసీ ఆడిటోరియంలో మధ్యాహ్నం 12గం.కు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి ఫలితాలు విడుదల చేస్తారు. అభ్యర్థులు sakshi education.com, https:// eamcet.tsche.ac.in వెబ్‌సైట్‌లో 12.15 నిమిషాల తర్వాత ఎంసెట్ ఫలితాలను పొందవచ్చు.

మీ దాష్టీకాలను ప్రజలు మరిచిపోలేదు

కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపాటు

"టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష విలీనం.. అత్యంత రాజ్యాంగబద్ధంగా జరిగింది. ప్రజా స్వామ్యం గురించి కాంగ్రెస్ మాట్లాడటం.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుంది. కాంగ్రెస్ నేతలు ఇందిరా పార్కు ముందు ధర్నా చేసినా.. గతంలో వారు చేసిన దాష్టీకాలను ప్రజలు మరిచిపోలేదు.

– టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- వివరాలు 4లో

ప్రశ్నించేవారు ఉండొద్దనే విలీనం

దీక్ష చేస్తున్న భట్టి

- ఎమ్మెల్యేలను భయపెట్టి దుర్మార్గంగా కొనుగోలు చేశారు
- సీఎం, స్పీకర్ కలసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు
- ప్రజాస్వామ్య పరిరక్షణ సత్యాగ్రహ దీక్షలో ఉత్తమ్ స్పష్టీకరణ
- కేసీఆర్ అవినీతి లెక్కలు తేలుస్తాం: భట్టి విక్రమార్క
- ఇది ప్రజాస్వామ్యానికే నష్టం: కోదండరాం
- 36 గంటల దీక్షను ఆమరణ దీక్షగా ప్రకటించిన కాంగ్రెస్

4 లో

కేరళ నాకెంతో ప్రియమైనది: మోదీ

- లోక్‌సభ ఎన్నికల్లో అఖండమైన మెజార్టీని సొంతం చేసుకున్న తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా కేరళలో పర్యటించారు. కేరళ బీజేపీ విభాగం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న ప్రధాని.. తన సొంత నియోజకవర్గం వారణాసి మాదిరిగానే కేరళ తనకెంతో ప్రియమైనదని చెప్పారు.

- వివరాలు 15లో

ప్రధాని పర్యటన అబద్ధాలమయం

- గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాలన్నీ అబద్ధాలు, విద్వేషం, విషపూరిత వ్యాఖ్యలతో నిండిపోయాయని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. వయనాడ్ పార్లమెంట్ పరిధిలో పర్యటిస్తున్న రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

- వివరాలు 15లో

మెక్సికోపై సుంకాల వడ్డింపు రద్దు

- మెక్సికో నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 5 శాతం సుంకం విధించాలన్న నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

- వివరాలు 15లో

దేశంలోనే అగ్రగామిగా పేరొందిన రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ గ్రూప్ ప్రత్యేక చిల్డ్రన్స్ హార్ట్ హాస్పిటల్ కు శ్రీకారం చుడుతోంది ఇపుడు మన హైదరాబాద్ లో...

చిన్నపిల్లల అన్నిరకాల గుండె సమస్యలకు, మరియు శస్త్ర చికిత్సలకు (అపరేషన్లు) అత్యాధునిక టెక్నాలజీ, నిష్ణాతులైన ప్రత్యేక చిన్నపిల్లల హార్ట్ స్పెషలిస్ట్స్, మరియు సర్జన్స్ బృందంతో మెరుగైన, ఖచ్చితమైన ఫలితాలు సాధించవచ్చు. ఈ అన్ని ప్రామాణికాలతో ప్రపంచస్థాయిలో వైద్యం అందించడానికే రెయిన్ బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్ ప్రారంభిస్తున్నాం.

వసిహృదయాల సంరక్షణలో రెయిన్‌బో

Rainbow Children's Heart Institute

Because the tiniest hearts deserve the greatest care.

At Road No 10, Banjara Hills, Hyderabad - 500 034.

www.rchi.in

* 24x7 అనుభవజ్ఞులైన కార్డియాలజిస్ట్ మరియు కార్డియాలజీ సర్జన్స్ * అడ్వాన్స్ నియోనాటల్ మరియు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్
* ఫీటల్ మరియు పిల్లల కార్డియాలజీ * పెద్దవాళ్ళలో పుట్టుకతో వచ్చే గుండె (GUCH) వ్యాధులు
* అథ్లెట్ మరియు స్పోర్ట్స్ స్క్రీనింగ్ ఇన్ చిల్డ్రన్ అండ్ అడోలెసెంట్ * ఆధునిక అపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ * అడ్వాన్స్ కార్డియాక్ ఇంటర్వెన్షన్ ల్యాబ్

అపాయింట్ మెంట్ కొరకు కాల్: 040 4368 1000

Follow us on: /RainbowChildrensHeartInstitute

రోమన్ చక్రవర్తి క్రీస్తుశకం 68వ సంవత్సరంలో ఇదే రోజున (జూన్ 9) ఆత్మహత్య చేసుకున్నాడు.



ఒక్క రోజు పెళ్లి!

షరతులు వర్తిస్తాయి..

ఒక్క రోజు కోసం ఎవరైనా పెళ్లి చేసుకుందామనుకుంటున్నారా? ఆ తర్వాత ఓ అందమైన నగరాన్ని ఆమెతో కలసి చుట్టేయాలనుకుంటున్నారా? మనది కాని ఊరిలో.. ఏ మాత్రం పరిచయం లేని ఓ అందమైన అమ్మాయితో ఒక్కరోజు వివాహం.. సాధ్యమే సుమా! అందంగా అలంకరించిన పెళ్లి మండపంలో వధూవరులిద్దరూ ఉంగరాలు మార్చుకోవడంతో మొదలై సిటీ అంతా ఎంచక్కా ఇద్దరూ కలిసి చక్కర్లు కొట్టేయొచ్చు. అందమైన సరసుల్లో విహారానికెళ్లొచ్చు. మధ్య మధ్యలో సెల్ఫీలకూ వీలుంటుంది. మీ స్తోమతను బట్టి ఈ పెళ్లికి మీ బంధుమిత్రులను కూడా ఆహ్వానించొచ్చు. అయితే ఈ పెళ్లి మీరు చేసుకోవాలనుకుంటే వేలం పాటలో పాల్గొనాల్సిందే. ఎంత ఖర్చయినా పర్లేదు ఒక్క రోజు పెళ్లి చాన్స్ కొట్టేయాలనుకుంటే బట్టలు సర్దుకోండి మరి.. కాస్త ఆగండి.. ఈ పెళ్లి తర్వాత ఉండే షరతులు కూడా చెబుతాం.. అప్పుడు ఓకే అనుకుంటే సర్దుకోండి బట్టలు.. ముఖ్యమైనదేంటంటే పెళ్లి చేసుకున్న అమ్మాయిని కనీసం ముద్దు కూడా పెట్టుకోవడానికి వీల్లేదు. అయితే చిన్నపాటి కౌగిలింతకు మాత్రం అవకాశం ఉంటుంది. అసలీ ఒక్క రోజు పెళ్లి ఏంటి..? చక్కర్లు కొట్టడం ఏంటి..? ఆ నిబంధనలేంటి అనుకుంటున్నారా? ఈ తంతు జరిగేది నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డాంలో. యువతను ఆకర్షించి అక్కడి పర్యాటక రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు ఇలా ఓ వింత పెళ్లిని జరిపిస్తున్నారు. పర్యాటకులకు సాధారణ గైడ్ మాదిరిగా కాకుండా ఆత్మీయ స్నేహితురాలిగా మెలుగుతూ దగ్గరుండి ప్రాంతాన్ని ఆ వధువు చూపిస్తుందన్న మాట. ఇరువురి మధ్య గౌరవానికి భంగం రాకుండా ప్రవర్తించడం ఒక గొప్ప అనుభవంగా కూడా భావిస్తున్నారు. పర్యాటకులకు, ఆ ప్రాంతవాసులకు మధ్య సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పేందుకూ ఈ ఆలోచన ఎంతగానో ఉపయోగపడుతోందట. దీని ద్వారా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. 2015 నుంచి ఈ వివాహాలను 'వెడ్ అండ్ వాక్'పేరుతో నిర్వహిస్తున్నారు జోనా రెన్స్. స్థానిక మార్కెటింగ్ సంస్థలు, వ్యాపారులు 'అన్‌టూరిస్ట్ గైడ్ టు ఆమ్ స్టర్‌డాం'పేరుతో వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించారు.

13న రాష్ట్రంలోకి నైరుతి

- కేరళను తాకిన రుతుపవనాలు
- 13న తెలంగాణలోకి ప్రవేశం

సాక్షి, హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళను తాకాయి. ఆదివారం ఉదయం కేరళను తాకినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మాల్దీవులు, కోమోరిన్ ప్రాంతాలు పూర్తిగా, దక్షిణ అరేబియా సముద్రంలో కొన్ని ప్రాంతాలు, లక్ష దీవుల్లో చాలా ప్రాంతాలు, కేరళ, దక్షిణ తమిళనాడుల్లో కొన్ని ప్రాంతాలు, నైరుతి బంగాళాఖాతం, ఆగ్నేయ బంగాళాఖాతం, తూర్పుమధ్య బంగాళాఖాతం, ఈశాన్య బంగాళాఖాతాల్లో కొన్ని ప్రాంతాల్లోకి నైరుతి రుతుపవనాలు విస్తరించినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వై.కె.రెడ్డి, సీనియర్ అధికారి రాజారావు వెల్లడించారు. అక్కడి నుంచి ఈ నెల 11 లేదా 12 తేదీల్లో రాయలసీమలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయన్నారు. అనంతరం 13న తెలంగాణలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. ఆ తర్వాత ఈ నెల 15వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని పేర్కొన్నారు. వాస్తవంగా రుతుపవనాలు ముందు ప్రకటించినట్లుగా ఈ నెల 6న కేరళలోకి, 11న తెలంగాణలోకి ప్రవేశించాలి. రెండ్రోజులు ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయి. భూమి వేడి తగ్గితేనే రుతుపవనాలు వేగంగా ప్రవేశిస్తాయని, వాటికి అనుకూల పరిస్థితులు ఏర్పడాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఈ ఏడాది 97 శాతం వర్షాలు...

సాధారణంతో పోలిస్తే ఈసారి 97 శాతం వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. అంటే ఆ లెక్కను కూడా సాధారణ వర్షాలుగానే పరిగణిస్తామని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో సాధారణ నైరుతి సీజన్ వర్షపాతం 755 మిల్లీమీటర్లు కాగా, 97 శాతం లెక్కన ఈసారి 732 ఎంఎంలు కురిసే అవకాశముంది. గతేడాది ఇదే సీజన్‌లో సాధారణ వర్షపాతాలే కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించినా కేవలం 92 శాతమే వర్షం కురిసింది. 2016లోనైతే సాధారణం కంటే ఏకంగా 19 శాతం అధిక వర్షపాతం తెలంగాణలో నమోదైంది. రుతుపవనాలు ఒకసారి ప్రవేశించాక రెండ్రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరిస్తాయి. కొన్నిసార్లు విస్తరించడానికి నాలుగైదు రోజులు పడుతుంది. గతేడాది ఒకేసారి రాష్ట్రమంతటా విస్తరించాయి. కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించడం గత ఆరేళ్ల లెక్కలతో పోలిస్తే ఇప్పుడే మరింత ఆలస్యంగా వచ్చాయి. గతేడాది మే 29న రాగా, 2016లో జూన్ 7న ప్రవేశించాయి. ఇప్పుడు 8న వచ్చాయి.

ఉపరితల ఆవర్తనంతో అక్కడక్కడ వర్షాలు...

మరోవైపు తూర్పు పశ్చిమ షియర్ జోన్ దక్షిణ భారత్ మీదుగా 2.1 కిలోమీటర్ల నుంచి 3.1 కిలోమీటర్ల మధ్య కొనసాగుతుందని వాతావరణ అధికారులు తెలిపారు. దీంతో తెలంగాణ దాన్ని ఆనుకుని ఉన్న ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక ప్రాంతాల్లో 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందన్నారు. ఫలితంగా రాగల మూడు రోజులు తెలంగాణలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతోపాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మరోవైపు రాగల మూడురోజులు ఉత్తర తెలంగాణ ప్రాంతాలలో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు చాలా వరకు తగ్గి కాస్తంత ఉపశమనం ఏర్పడింది. రుతుపవనాల రాకకు ముందు కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి.

చల్లబడ్డ హైదరాబాద్...

నైరుతి రుతుపవనాలు నాలుగు రోజుల్లో నగరాన్ని తాకనున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి నగరంలో పలుచోట్ల తేలికపాటి వర్షం కురవటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. ఎండ వేడితో ఉక్కిరిబిక్కిరైన నగరవాసులు శుక్ర, శనివారాల్లో కాసింత ఉపశమనం పొందారు. ఇదిలా ఉంటే శనివారం నగరంలో పగటిపూట 34 డిగ్రీల సెల్సియస్ రికార్డు కాగా, అత్యల్పంగా 22.7 డిగ్రీలుగా నమోదైంది. సాధారణంతో పోలిస్తే 3 డిగ్రీలు ఉష్ణోగ్రతలు తక్కువ కావటం విశేషం. కాగా, శుక్రవారం నగరంలో అత్యధికంగా హకీంపేటలో 26.4 ఎంఎం, మేడ్చల్‌లో 17.8 ఎంఎం వర్షం కురిసింది.

వివిధ సంవత్సరాల్లో కేరళకు, తెలంగాణల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన తేదీలు

ఏడాది	కేరళలోకి	తెలంగాణలోకి
2013	జూన్ 3	జూన్ 7 (ఏపీ)
2014	జూన్ 5	జూన్ 19
2015	మే 30	జూన్ 13
2016	జూన్ 7	జూన్ 17
2017	మే 30	జూన్ 12
2018	మే 29	జూన్ 8
2019	జూన్ 8	జూన్ 13 (అంచనా)

వ్యవసాయ ప్రణాళిక విడుదలపై అధికారుల నిర్లక్ష్యం...

ఖరీఫ్ మొదలైంది. త్వరలో రాష్ట్రంలోకి రుతుపవనాలు రానున్నాయి. రైతులు పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. ఆ ప్రకారం వ్యవసాయశాఖ ప్రణాళిక విడుదల చేయాలి. మే నెలలోనే రైతుల ముందుకు తీసుకురావాల్సి ఉండగా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ప్రణాళిక ప్రకారమే రాష్ట్రంలో వ్యవసాయశాఖ కార్యక్రమాలు చేపడుతుంది. సాధారణ పంటల సాగు 2019-20 ఖరీఫ్, రబీల్లో ఎంతెంత చేసే అవకాశముందో ప్రణాళికలో వివరిస్తారు. అంతేకాదు కాళేశ్వరం ప్రాజెక్టు రూపుదిద్దుకుంటున్న తరుణంలో వచ్చే ఆగస్టు, సెప్టెంబర్‌ల్లో అదనంగా ఏడెనిమిది లక్షల ఎకరాలకు నీరిచ్చే అవకాశముంది. ఆ ప్రకారం ఎంత సాగు పెరిగే అవకాశముందో అంచనా వేస్తారు. అంటే సాధారణ సాగు విస్తీర్ణం, పెరిగే విస్తీర్ణాన్ని ప్రణాళికలో ప్రస్తావిస్తారు. మరోవైపు ఉత్పత్తి, ఉత్పాదకతల లక్ష్యాన్ని కూడా వ్యవసాయ శాఖ తన ప్రణాళికలో ప్రస్తావిస్తుంది. ఎరువులు, విత్తనాల లక్ష్యం, సరఫరాలను ప్రస్తావిస్తారు. కానీ ఇంతవరకు ప్రణాళికను అధికారులు విడుదల చేయకపోవడంపై సర్కారు పెద్దలు గుర్రుగా ఉన్నారు. మరోవైపు రైతుబంధు పథకం కింద నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటివరకు ఖరీఫ్‌కు సంబంధించి రెండు విడతల సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

శనివారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు వస్తున్న టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్

బుకాయింపు.. సమర్థింపు!

- విచారణలో మారని రవిప్రకాశ్ తీరు
- తాను చేసింది కరెక్టేనని జవాబులు
- కొన్ని ప్రశ్నలకు దాటవేత

సాక్షి, హైదరాబాద్: టీవీ9 లోగో విక్రయం కేసులో బంజారాహిల్స్ పోలీసుల విచారణ పూర్తయింది. రెండోరోజు విచారణకు హాజరైన ఆ సంస్థ మాజీ సీఈఓ రవిప్రకాశ్ తీరు ఏమాత్రం మారలేదని సమాచారం. ఏ ప్రశ్న అడిగినా బుకాయించడం, చేసిన పనిని సమర్థించుకోవడం, కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దాటవేయడం వంటి పాత ధోరణే ప్రదర్శించినట్టు తెలిసింది. టీవీ9 లోగో, కాపీరైట్స్, ట్రేడ్ మార్కులను మీడియా నెట్స్ ఇండియా కంపెనీకి బదలాయించడంపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ కోసం రెండోరోజు శనివారం ఉదయం 11.00 గంటలకు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ చేరుకున్న రవిప్రకాశ్‌ను పోలీసులు ఆరు గంటలపాటు విచారించారు. ముందుగానే సిద్ధం చేసుకున్న 48 ప్రశ్నలను ఆయనపై సంధించారు. మోజో టీవీకి టీవీ9 లోగోను ఎందుకు విక్రయించారన్న ప్రశ్నకు.. తాను అంతా చట్ట ప్రకారమే చేశానని, తనకు అన్ని హక్కులూ ఉన్నందునే లోగోను విక్రయించానని రవిప్రకాశ్ సమర్థించుకున్నట్లు తెలిసింది. దాదాపు అన్ని ప్రశ్నలకూ సమర్థించుకునే ధోరణిలో.. తానే కరెక్టు అంటూ చెప్పినట్టు సమాచారం. కొన్ని ప్రశ్నలకు వెటకారపు ధోరణిలో సమాధానాలిచ్చినట్టు తెలిసింది. పోలీసులు విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీయడం విశేషం. శుక్రవారం పోలీసుల ఆదేశాల మేరకు టీవీ9 లోగోను విక్రయించిన పత్రాలను రవిప్రకాశ్ సమర్పించగా.. విశ్వసనీయతను నిర్ధారించుకునేందుకు పోలీసులు ఆ పత్రాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నట్లు సమాచారం. రవిప్రకాశ్ చెప్పిన సమాధానాలను నిజమో కాదో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఏసీపీ రావు మీడియాకు తెలిపారు. అవసరమనుకుంటే మరోసారి రవిప్రకాశ్‌ను విచారణకు పిలిపిస్తామని చెప్పారు.

రవిప్రకాశ్‌పై నిఘా...

రవిప్రకాశ్ తిరిగి పరారయ్యే అవకాశాలు ఉండటంతో సైబరాబాద్‌కు చెందిన ఓ షాడో టీం ఆయన్ను నిత్యం నీడలా వెంటాడుతోంది. శుక్రవారం బంజారాహిల్స్‌లో విచారణ పూర్తయిన అనంతరం రవిప్రకాశ్ ఖైరతాబాద్‌లోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌కు మరో వ్యక్తితో కలిసి వెళ్లాడు. అక్కడ ఆయన ఎవరితోనూ మాట్లాడలేదు. ఆయన్నూ ఎవరూ పలకరించలేదు. కాగా, రవిప్రకాశ్‌ను అరెస్టు చేసే విషయంలో ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. న్యాయనిపుణల నుంచి న్యాయ సలహా ఇంకా అందకపోవడంతో అరెస్టులో జాప్యం జరుగుతోంది. న్యాయ సలహా రాగానే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు తెలిపారు.

జెడ్పీలన్నీ గులాబీవే

ఉద్యమ, సామాజిక నేపథ్యాలకు పెద్దపీట

- జెడ్పీ చైర్‌పర్సన్ల ఎంపికలో కేటీఆర్ ప్రత్యేక కసరత్తు
- 64 జిల్లా పరిషత్ పదవుల్లో 40 వెనుకబడిన వర్గాలకే...
- 17 చైర్‌పర్సన్, 23 వైస్ చైర్‌పర్సన్ పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు

▶ మొదటి పేజీ తరువాయి

గెలుచుకునే సంఖ్యాబలం అధికార టీఆర్ఎస్‌కు ఉండటంతో పోటీ అనేదే లేకుండా పోయింది. అంతేకాకుండా అన్ని జిల్లా పరిషత్‌లలో టీఆర్ఎస్ సభ్యులతో కూడిన కోరంతోనే సమావేశం నిర్వహించడంతో విపక్షపార్టీల సభ్యులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు పెద్దగా ఆసక్తి కనబరచలేదు. దీంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండానే చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు ముగిశాయి. జెడ్పీ పదవులు గెలుచుకునే సంఖ్యాబలం ఉండటంతో జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కో ఆప్టెడ్ సభ్యుల ఎన్నికల్లో వివిధ వర్గాలకు ప్రాధాన్యం కల్పించే చర్యలను టీఆర్ఎస్ అధిష్టానం చేపట్టింది. ప్రత్యేక సమావేశానికి ముందే జెడ్పీ చైర్‌పర్సన్ పదవులకు పోటీ పడుతున్న వారి పేర్లను ఆయా జిల్లాల పార్టీ ఇన్‌చార్జీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఏకగ్రీవ తీర్మానాలతో చైర్‌పర్సన్లను ఎన్నుకున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ల ఎన్నిక ముగియడంతో పరిషత్ పోరు పూర్తయింది. అయితే ఎంపీపీ, జెడ్పీ పదవులకు ఎన్నికైన వారితోపాటు కొత్తగా ఎన్నికైన జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులంతా పాత పాలకమండళ్ల పదవీకాలం ముగిశాక జూలై మొదటి వారంలో పదవీ బాధ్యతలను చేపట్టాల్సి ఉంటుంది.

పట్నం సునీతారెడ్డి హ్యాట్రిక్...

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవిని రెండుసార్లు చేపట్టిన పట్నం సునీతారెడ్డి (మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి) ఈసారి వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికై హ్యాట్రిక్ సాధించారు. మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన అంగోతు బిందు ఈ పదవిని చేపడుతున్న పిన్న వయస్కురాలిగా నిలుస్తున్నారు. ఇంజనీరింగ్ పూర్తిచేసిన బిందు 23 ఏళ్ల వయసులోనే జిల్లా స్థాయిలో కీలక పదవిని చేపట్టనున్నారు. బయ్యారం జెడ్పీటీసీ స్థానానికి పోటీ ద్వారా తొలిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సోదరి కుమార్తె.

నేతల కుటుంబ సభ్యుల గెలుపు...

జెడ్పీ చైర్‌పర్సన్లుగా మాజీ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి (కుమ్రం భీం ఆసిఫాబాద్), పుట్టా మధుకర్ (పెద్దపల్లి), కోరం కనకయ్య (భద్రాద్రి కొత్తగూడెం), స్వర్ణ సుధాకర్ (మహబూబ్‌నగర్) ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కోడలు డా. అనితారెడ్డి, మంచిర్యాల జెడ్పీ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు భార్య నల్లాల భాగ్యలక్ష్మి, యాదాద్రి జెడ్పీ చైర్‌పర్సన్‌గా దివంగత నేత, మాజీ హోంమంత్రి ఎలిమినేటి మాధవ్‌రెడ్డి తనయుడు ఎ. సందీప్‌రెడ్డి, మేడ్చల్ ఎంపీపీ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి కుమారుడు శరత్‌చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. నిజామాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా దాదన్నగారి విఠల్‌రావుకు అవకాశం లభించింది. నల్లగొండ జెడ్పీ చైర్‌పర్సన్‌గా అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పని చేసిన బండా నరేందర్‌రెడ్డి, వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన గండ్ర జ్యోతికి (ఎమ్మెల్యే గ్రండ వెంకట రమణారెడ్డి సతీమణి) వరంగల్ రూరల్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. వనపర్తి మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్న లోక్‌నాథ్‌రెడ్డికి ఈసారి వనపర్తి జెడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం లభించింది. గతంలో వివిధ జెడ్పీల్లో వైస్ చైర్‌పర్సన్‌గా విధులు నిర్వహించిన వారికి చైర్‌పర్సన్ పదవులు లభించాయి. కరీంనగర్ జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్న డా. సుధీర్ కుమార్ ఇప్పుడు వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్‌పర్సన్ అయ్యారు. కరీంనగర్ జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్న రాయిరెడ్డి రాజిరెడ్డి తాజా ఎన్నికల్లో హుస్నాబాద్ జెడ్పీటీసీగా గెలుపొంది సిద్దిపేట జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ అయ్యారు.

సాక్షి, హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీఆర్ఎస్.. జెడ్పీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్ల ఎంపికలో ప్రత్యేక పంథా అనుసరించింది. పదవుల కేటాయింపులో సామాజిక సమతౌల్యం, ఉద్యమ నేపథ్యాలకు పెద్దపీట వేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. మొత్తం 32 జిల్లాల్లోని 64 జెడ్పీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు జరిగిన ఎన్నికల్లో మొత్తం 40 పదవులు బడుగు, బలహీనవర్గాలకు దక్కాయి. బీసీలకు 7, ఎస్సీలకు 6, ఎస్టీలకు మరో 4 జెడ్పీ చైర్‌పర్సన్ పదవులను టీఆర్ఎస్ కేటాయించింది. మొత్తం 17 జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులను బడుగు బలహీన వర్గాలకు అప్పజెప్పడంతోపాటు మరో 23 జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పదవులను సైతం బలహీన వర్గాలకు చెందిన నాయకులకు కేటాయించింది.

కేటీఆర్ విస్తృత కసరత్తు...

ఈ మొత్తం ఎంపికలకు సంబంధించి గత మూడు రోజులుగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ప్రత్యేకంగా కసరత్తు చేశారు. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని దాదాపు అన్ని జిల్లా స్థానాలకు సంబంధించి చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు సంబంధించిన ఎంపికపై ఏకాభిప్రాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారు. పలు జిల్లాల మంత్రులు కేటీఆర్‌తో సమావేశమై జెడ్పీ చైర్‌పర్సన్‌లను ఎంపిక చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకులెవరైనా జెడ్పీటీసీలుగా గెలిచి ఉంటే వారి వివరాలు ఇవ్వాలని మంత్రులకు సూచించారు. ఈ మేరకు పలు జిల్లాల్లో ఉద్యమ నేపథ్యం కలిగి, పార్టీలో కొనసాగుతున్న పలువురు నాయకులకు జెడ్పీ పదవులు దక్కేలా చర్యలు తీసుకున్నారు. ఉద్యమకారుల కోటాలో జెడ్పీ చైర్‌పర్సన్ పదవులు పొందిన వారిలో ములుగు జిల్లాకు చెందిన కుసుమ జగదీశ్, నల్లగొండ జిల్లాకు చెందిన బండ నరేందర్ రెడ్డి, వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన డాక్టర్ సుధీర్ కుమార్, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రాథోడ్ జనార్దన్ ఉన్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యార్థి నాయకుడు సిద్ధం వేణుకు జెడ్పీ వైస్ చైర్మన్‌గా అవకాశం దక్కింది. కేవలం జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవుల్లోనే కాకుండా కో ఆప్షన్ సభ్యుల ఎంపిక విషయంలోనూ ఇదే సూత్రాన్ని పార్టీ అమలు చేసింది. జిల్లా పరిషత్ పదవులకు జరిగిన ఎంపికపై పార్టీ శ్రేణులతోపాటు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో ఈ విషయంలో కేటీఆర్ చేసిన కసరత్తును టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నికలు జరగని ఎంపీపీలకు విడిగా నోటిఫికేషన్...

మండల ప్రజాపరిషత్ (ఎంపీపీ) ఎన్నికల్లో భాగంగా ఎన్నికలు జరగకుండా మిగిలిపోయిన 22 అధ్యక్ష, 26 ఉపాధ్యక్ష పదవులతోపాటు 18 కో ఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు తేదీని నిర్ణయిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడిగా నోటిఫికేషన్ ఇవ్వనుంది. మిగతా స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి. శుక్ర, శనివారాల్లో కలిపి మొత్తం 513 మంది ఎంపీపీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. మొత్తంగా టీఆర్ఎస్‌కు 429 ఎంపీపీలు, కాంగ్రెస్‌కు 62, బీజేపీకి 6, ఇండిపెండెంట్లకు 12, ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌కు 2, సీపీఎం, టీడీపీలకు చెరో ఎంపీపీ అధ్యక్ష పదవులు లభించినట్లు ఎస్ఈసీ ప్రకటించింది.

నేడు తిరుమలకు ప్రధాని రాక

- స్వాగతం పలకనున్న ఏపీ సీఎం వైఎస్ జగన్, గవర్నర్ నరసింహన్

తిరుమల: శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం తిరుమల రానున్నారు. ఆయనకు శ్రీవారి ఆలయం ఎదుట ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్వాగతం పలుకుతారు. అనంతరం ప్రధాని మహాద్వారం నుంచి ఆలయంలోకి ప్రవేశించి శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రధానమంత్రిగా మోదీ 2015 అక్టోబర్ 3న, 2017 జనవరి 3న శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం ప్రధాని హోదాలో మూడోసారి తిరుమల వస్తున్నారు.

ప్రధాని పర్యటన వివరాలు:

- ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం 3 గంటలకు శ్రీలంకలోని కొలంబో విమానాశ్రయం నుంచి బయలుదేరుతారు.
- 4.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు.
- 4.40 గంటలకు విమానాశ్రయం దగ్గర ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశ స్థలికి చేరుకుంటారు.
- 5.10 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 6 గంటలకు తిరుమల చేరుకుంటారు.
- శ్రీవారిని దర్శించుకున్న అనంతరం 7.20 గంటలకు రోడ్డు మార్గాన రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరతారు.
- 8.10 గంటలకు రేణిగుంట చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు.

జెడ్పీ విజేతలు వీరే...

జిల్లా	జెడ్పీ చైర్‌పర్సన్	వైస్ చైర్‌పర్సన్	కో ఆప్షన్ సభ్యులు
ఆదిలాబాద్	రాథోడ్ జనార్దన్ (ఎస్టీ)	ఆరే రాజన్న	అందుల్లా అంజాద్, తాహెర్‌బిన్
కొమురం భీం	కోవా లక్ష్మి (ఎస్టీ-మహిళ)	కోనేరు కృష్ణ	అబు తాలిబ్, సిద్దిఖ్ మహ్మద్
మంచిర్యాల	నల్లాల భాగ్యలక్ష్మి(ఎస్సీ-మహిళ)	టి.సత్యనారాయణ	షేక్‌నయీంపాషా, మహ్మద్‌అజర్
నిర్మల్	కె.విజయలక్ష్మి (జనరల్-మహిళ)	సాగర బాయి	సుభాశ్‌రావు, రఫీక్ అహమ్మద్
నిజామాబాద్	దాదన్నగారి విఠల్ (జనరల్)	రజితా యాదవ్	మహ్మద్ సిరాజ్, ఎంఏ మొయిజ్
జగిత్యాల	దావా వసంత (బీసీ-మహిళ)	హరిచరణ్‌రావు	మహ్మద్ సలీం, సుభాన్
పెద్దపల్లి	పుట్టా మధుకర్ (బీసీ)	రేణుక	మహ్మద్ సలావుద్దీన్, ఎం.దివాకర్
జయశంకర్	జక్కు శ్రీహర్షిణి (ఎస్సీ-మహిళ)	కళ్లెపు శోభ	అబ్దుల్ రహీం, మహ్మద్ యాకూబ్
భద్రాద్రి	కోరం కనకయ్య (ఎస్టీ)	చంద్రశేఖర్‌రావు	ఎండీ షరీఫోద్దీన్, సయ్యద్‌రసూల్
మహబూబాబాద్	ఎ.బిందు (ఎస్టీ-మహిళ)	వెంకటేశ్వర్‌రెడ్డి	ఎండీ ఖాసీం, షేక్‌యాకూబ్‌పాషా
వరంగల్-రూరల్	గండ్రజ్యోతి (జనరల్-మహిళ)	ఆకుల శ్రీనివాస్	షేక్ నబీ, మహ్మద్ సర్వర్
వరంగల్-అర్బన్	సుధీర్ కుమార్ (ఎస్సీ)	గజ్జెల శ్రీరాములు	జుబేదా, షేక్ ఉస్మాన్
కరీంనగర్	కె. విజయ (ఎస్సీ-మహిళ)	పేరాల గోపాలరావు	షుక్రుద్దీన్, షాబిర్ పాషా
రాజన్న సిరిసిల్ల	నేలకొండ అరుణ (జనరల్-మహిళ)	సిద్ధం వేణు	మహ్మద్ అహ్మద్, చాంద్ పాషా
కామారెడ్డి	శోభారాజు(బీసీ-మహిళ)	ప్రేం కుమార్	అబ్దుల్ మాజిద్, మొయినుద్దీన్
సంగారెడ్డి	మంజుశ్రీ జైపాల్ (జనరల్-మహిళ)	సీ.హెచ్. ప్రభాకర్	ముస్తాఫా, మహ్మద్ అలీ
మెదక్	ఆర్.హేమలత (బీసీ-మహిళ)	లావణ్యారెడ్డి	ఎండీ మన్సూర్, సయ్యద్ యూసుఫ్
సిద్దిపేట	వేలేటి రోజాశర్మ (జనరల్-మహిళ)	రాజిరెడ్డి	సయ్యద్ సలీం, సయ్యద్ రహీం
జనగామ	పి.సంపత్‌రెడ్డి (జనరల్)	భాగ్యలక్ష

ఫిరాయింపులు ఆందోళనకరం

- ఫిర్యాదులపై మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలి
- ఫిరాయింపుదారులను రీకాల్ చేయాలని డిమాండ్ వినిపిస్తోంది
- చట్టసభల్లో ఆటంకాలు దురదృష్టకరం
- హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అవార్డుల కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

సాక్షి, హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు దారులను రీకాల్ చేసే డిమాండ్ బలంగా వినిపిస్తోందని, ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఫిరాయింపుల పరిస్థితిని చూస్తుంటే ఆందోళన కలుగుతోందని ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఈ తరహా ఫిర్యాదులను మూడు నెలల్లో పరిష్కరించే దిశగా ప్రిసైడింగ్ అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులపై ఎన్నికల పిటిషన్లు, క్రిమినల్ కేసులు నిర్ణీత పద్ధతిలో ప్రత్యేక కోర్టుల ద్వారా త్వరగా నిర్ణయం తీసుకునే విధంగా పరిస్థితి మారాలన్నారు. ఆదివారం ఇక్కడ జరిగిన హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 46వ వార్షిక అవార్డుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చట్టసభల్లో తరచూ అంతరాయాలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ఈ తరహా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ నిర్మాతల దృష్టికి ఈ తరహా విధానాలు ప్రతికూలంగా కనిపిస్తాయని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నిలబెట్టడంలో విఫలం అయినట్లుగానే భావించాలన్నారు. చట్ట సభల్లో తరచూ అంతరాయాలు ప్రజాస్వామ్య మూల స్థంభం పట్ల విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తాయన్నారు. ప్రజా జీవితాల్లో ఉండేవారు కేవలం ప్రత్యర్థులు మాత్రమేనని, శత్రువులు కాదనే విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ''చర్చించండి...నిర్ణయం తీసుకోండి...కానీ ఆటంకాలు సృష్టించకండి''అని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. చట్టసభల సమర్థవంతమైన పని తీరు కోసం ఇదే సరైన మార్గమని తెలిపారు. ఇటీవల ఎన్నికల్లో ప్రజలు స్థిరమైన ప్రభుత్వం దిశగా తమ ఎంపికను స్పష్టంగా తెలియజేశారన్నారు. ఆకలి, పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం లాంటి సమస్యలను అధిగమించే దిశగా ప్రభుత్వాలు ముందుకు సాగాలన్నారు.

జయేశ్‌రంజన్‌కు పురస్కారం అందజేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ఆరోగ్యం, విద్య, ఉపాధి, మెరుగైన మౌలిక వసతుల ద్వారా ఆర్థికాభివృద్ధిని ప్రజలు ఆనందంగా మలచాలని అభిప్రాయపడ్డారు. ప్రైవేటు ప్రభుత్వ రంగాల్లో సమర్థవంతమైన నిర్వహణ పద్ధతులు ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ముందుకు సాగాలని, ఆర్థిక వృద్ధిని సమాజవృద్ధిగా మలిచేందుకు హెచ్ఎంఏ వంటి సంస్థల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. దేశంలో జీఎస్టీ ఓ విప్లవాత్మక పన్నుల వ్యవస్థకు కొలమానమన్నారు. 17 ఏళ్ళ నుంచి కొనసాగుతున్న సుదీర్ఘ చర్చలను కొలిక్కి తీసుకురావడంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చూపిన చొరవ, చాకచక్యాన్ని ఆయన ప్రశంసించారు. జీఎస్టీ కౌన్సిల్ 34 సమావేశాల్లో అన్ని నిర్ణయాలు ఓటింగ్ లేకుండా ఏకగ్రీవంగా తీసుకోవడాన్ని ప్రస్తావిస్తూ, ఇది గొప్ప నిర్వహణ ద్వారానే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు.

సంస్కరణలు వేగవంతం

ప్రధానమంత్రి ప్రారంభించిన సంస్కరణలను వేగవంతం చేయడానికి సమయం ఆసన్నమైందని, రాబోయే సంవత్సరాల్లో భారతదేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రపంచ బ్యాంకు తాజా సూచనలను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, ప్రపంచ దేశాలన్నీ భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎదురు చూస్తున్నాయన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు కలసికట్టుగా అన్ని కార్యక్రమాలను పూర్తి చేయాలని, ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకోవాలని సూచించారు. పారదర్శకత, సమగ్రత, నైతికత, నిజాయితీ సూత్రాలు చాలా ముఖ్యమని, వ్యాపార కార్యకలాపాల్లో అవి ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. అభివృద్ధి క్రమంలో అవినీతి, కుంభకోణాలకు ఆస్కారం ఇవ్వకూడదన్న ఆయన, ఆర్థిక నేరస్థులు విదేశాలకు పారిపోయే అవకాశం ఇవ్వకూడదని తెలిపారు.

జయేశ్ రంజన్‌కు మేనేజర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం

ఈ కార్యక్రమంలో వివిధ కేటగిరీల కింద పురస్కార గ్రహీతలకు ఉపరాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. మేనేజర్ ఆఫ్ ద ఇయర్ – 2018ను తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ పీసపాటి తదితరులు హాజరయ్యారు.

ఆ టీచర్లకు పోస్టింగ్‌లు ఇవ్వకపోతే ఉద్యమిస్తాం: బీసీ నేత కృష్ణయ్య

హైదరాబాద్: టీచర్ పోస్టులకు సెలక్ట్ అయిన అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్‌లు కల్పించాలని, లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. సెలక్ట్ అయిన టీచర్లకు వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు శనివారం ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించగా సుమారు 200 మందిని అరెస్టు చేసి షాహినాద్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిని ఆర్.కృష్ణయ్య, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్య నారాయణ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం పబ్లిస్ సర్వీస్ కమిషన్ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారని, అనేక వివాదాల మధ్య ఆరు నెలల క్రితం అన్ని సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి ఫైనల్ సెలెక్టెడ్ టీచర్ల జాబితాను విద్యాశాఖ అధికారులకు పంపారని గుర్తుచేశారు. వారం రోజుల్లో వీరికి పోస్టింగ్ ఇవ్వకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇదే విషయంపై విద్యాశాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడినట్లు కృష్ణయ్య తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

వైఎస్ జగన్ సామాజిక న్యాయం ఆదర్శనీయం..

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం తన మంత్రివర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం బీసీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున సామాజిక ప్రాతినిధ్యం కల్పించలేదని గుర్తు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపులకు ఉప ముఖ్యమంత్రి పదవులు కల్పించడం చారిత్రాత్మకం అని అన్నారు. అలాగే బీసీలకు స్పీకర్ పదవి ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు.

NEW OSG UNIVERSITY
Ongole, Andhra Pradesh
Ph: 9346838173 (Under Govt. of A.P., Act 2016)
Admission 2019-20
Spot Registration & Counselling
B.Sc (Hons) - Agriculture
Eligibility: 60% above in Inter (MPC/BiPC)
Date: 17th, 18th & 19th June 2019
at University Campus, Edugundlapadu, Ongole.
NOTE : REGISTRATION MUST.
Registrar Now Call:9014965113, 9581308467

పిల్లల కోసం కార్డియాలజీ సెంటర్

- దేశంలోనే తొలిసారిగా రాజధానిలో ఏర్పాటు
- ప్రారంభమైన 'రెయిన్‌బో చిల్డ్రన్ హార్ట్ ఇన్‌స్టిట్యూషన్'
- శిశువుల్లో హృద్రోగ సమస్యలను తగ్గించడమే లక్ష్యం

సాక్షి, హైదరాబాద్: పుట్టే ప్రతి వెయ్యి మంది శిశువుల్లో పది మంది హృద్రోగ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పలువురు వైద్యనిపుణులు తెలిపారు. వీరిలో 80 శాతం మంది పిల్లలు చికిత్సకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు చికిత్స అందించగలిగితే.. వీరందరినీ కాపాడవచ్చని స్పష్టం చేశారు. పుట్టుకతోనే గుండె జబ్బులతో బాధపడుతున్న శిశువుల కోసం దేశంలోనే తొలిసారిగా వంద పడకలతో బంజారాహిల్స్ రోడ్ నంబర్-10లో 'రెయిన్‌బో చిల్డ్రన్ హార్ట్ ఇన్‌స్టిట్యూషన్'ను ఏర్పాటు చేశారు. దీనిని ఆ ఆస్పత్రి ఇన్‌టెన్సివిస్ట్ యూనిట్ డైరెక్టర్ దినేష్‌కుమార్ చిర్ల, కార్డియాలజీ కన్సల్టెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ తపన్‌కుమార్ దాస్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మేనరికం వివాహాలు, పోషకాహార లోపం వల్ల శిశువులు పుట్టకముందే గుండె జబ్బుల బారిన పడుతున్నారని తెలిపారు. పుట్టిన తర్వాత కూడా సకాలంలో చికిత్సలు అందక అనేక మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పుట్టుకతోనే గుండె జబ్బుల బారిన పడుతున్న శిశువుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పారు. వైద్య సదుపాయాల లేమి, తల్లిదండ్రులు ఆర్థికంగా వెనుకబడటం వంటి కారణాల వల్ల నూటికి 80 శాతం మంది చికిత్సకు నోచుకోకుండా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 20 శాతం మంది పిల్లలకు మాత్రమే వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. గర్భస్థ సమయంలో తల్లి సరైన పోషకాహారం తీసుకోకపోవడం, విటమిన్ల లోపంతో అనేక మంది శిశువులు పుట్టుకతోనే గుండె జబ్బులతో బాధపడుతున్నట్లు తెలిపారు.



లోగోను ఆవిష్కరిస్తున్న డాక్టర్ దినేశ్‌కుమార్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ తపన్‌కుమార్ దాస్

ఏటా 2 లక్షల మంది చిన్నారులకు..

2008 లెక్కల ప్రకారం దేశంలో ఏటా రెండు లక్షల మంది చిన్నారులు పుట్టుకతోనే గుండె జబ్బుల బారిన పడి, ప్రభుత్వ టీచింగ్ ఆస్పత్రుల్లో చేరుతున్నారని వైద్యులు తెలిపారు. అయితే ఆయా ఆస్పత్రుల్లో పీడియాట్రిక్ కార్డియాలజీ విభాగాలు, నిపుణులు లేకపోవడంతో శిశువు ఆరోగ్య పరిస్థితిపై చర్చించి, డిస్చార్జ్ చేస్తున్నారే కానీ పూర్తిస్థాయి చికిత్సలు అందించలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఇలాంటి శిశువులందరికీ చికిత్స అందించాలనే ఉద్దేశంతోనే ఈ పీడియాట్రిక్ కార్డియాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వారు స్పష్టం చేశారు. శిశువులను కాపాడేందుకు అవసరమైన అన్ని వనరులను అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. గర్భస్థ సమయంలోనే జబ్బును గుర్తించి, చికిత్స చేసే అవకాశం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటా

కేంద్ర డెప్యూటీ హోంశాఖ మంత్రి కిషన్‌రెడ్డి

రేణిగుంట(చిత్తూరు జిల్లా): ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశ ప్రజలు సుఖ, శాంతులతో ఉండాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తానని కేంద్ర డిప్యూటీ హోంశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఆయన హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. దేశంలో సుపరిపాలన అందించడం వల్ల మోదీ నాయకత్వాన్ని ప్రజలు బలపరచి మళ్లీ అధికారాన్నిచ్చారని చెప్పారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

MBBS
Ministry Of Health Of Russia
SMOLENSK STATE MEDICAL UNIVERSITY
Invites Indian students for direct Government Admissions
Recognized by India, WHO, USA & UK, Min. Qual.-50% in XII in PCB
UNIVERSITY- Founded in 1920, Very high standards of education, English Medium in all years, 1250 Indian students (460 Girls) studying, 101 getting degree in 2019. Closed campus. 8 hospitals (6000 Beds).
MCI SCREENING TEST- Our graduates of 2008 to 2018 have given BEST results among graduates of all foreign medical colleges (Official web sites of Indian Embassy, Moscow and NBE, New Delhi who conducts Screening Test confirm this).
HOSTELS- 2 and 4 seated big rooms, separate blocks for boys and girls.
INDIAN MESS - Mess with Indian food cooked by Indian cooks.
Fee (Tuition+Hostel+Med.Ins.) - USD 6500/year (App. Rs. 4,50,000/-)
(25% subsidy available if full fee of 6 years paid in 1st year)
and one time payment of Rs.1,50,000/- (By Bank Draft only) which includes – Admission, student visa fee, air ticket Delhi - Moscow.
Bank loans are available. Scholarship for topper students.
Contact: Dr. Aeron, Tel: Russia +79605805555
Official Internet Site:www.sgmu.info
Information Center in A.P. (Parents of Students)
Mrs. M. Sujatha Naidu - 9491772471

ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
1వ అంతస్తు, కోర్ 4ఎ, ఈస్ట్ కోర్ట్, ఇండియా హ్యాబిటేట్ సెంటర్, లోధిరోడ్, న్యూఢిల్లీ-110 003.
టెలిఫోన్ : 011-2468 2206 - 2468 2219, ఫ్యాక్స్ : 011-2468 2202. వెబ్‌సైట్: www.ireda.in

అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002లోని రూల్ 8(6) క్రింద స్థిరాస్తుల కోసం (మెసర్స్ నిడో ఎనర్జీ సిస్టమ్స్ (ప్రై.) లిమిటెడ్ - ప్రాజెక్ట్ నంబరు 1935).

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇక మీదట SARFAESI యాక్ట్ 2002 అని పేర్కొనబడును) క్రింద మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 6 మరియు 8తో చదువబడే సెక్షను 13(2) క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (IREDA), న్యూఢిల్లీ యొక్క అధీకృత అధికారి సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 30-09-2012 నాటికి రూ. 11,73,78,404/- (పదకొండు కోట్ల డెబ్బయ్ మూడు లక్షల డెబ్బయ్ ఎనిమిది వేల నాలుగు వందల నాలుగు రూపాయలు మాత్రమే) వసూలయ్యే వరకు తదుపరి వడ్డీ, ఇతర వ్యయం, చార్జీ మరియు మనీలతో లిక్విడేటెడ్ డ్యామేజీల ద్వారా అదనపు వడ్డీ తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత మెసర్స్ నిడో ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రాజెక్ట్ నంబరు 1935)ను కోరుతూ 28 ఆగస్టు, 2013 తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీత/తనఖాపెట్టిన వ్యక్తి / గ్యారంటార్(ర్లు) సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రూల్ 9తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షను 13(4) క్రింద సంక్రమించిన అధికారాన్ని వినియోగించుకుంటూ దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను 02-11-2013న ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (IREDA) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అదే, అక్కడ ఏమున్నదో అదే మరియు ఎటువంటి సహాయంలేని ప్రాతిపదిక"పైన వేలం ద్వారా నవరవిల్లి గ్రామం, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆస్తి వేలం వేయబడే ప్రదేశంలో వేలం ద్వారా విక్రయించబడును. అమ్మకంలో, స్వయంగా లేదా తగు విధంగా అధికారం పొందిన ఏజెంట్ ద్వారా బిడ్ వేయవలసిందిగా సాధారణ ప్రజలను కోరడమైనది. ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదార్లు వేలం సమయంలో తమ అసలు PAN కార్డ్ / ఓటర్ ఐడి / డ్రైవింగ్ లైసెన్స్ / ఆధార్ కార్డ్ / పాస్‌పోర్ట్ దాఖలు చేయాలి. దిగువ తెలిపిన ఆస్తులు రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడవు మరియు బయానా లేని బిడ్ ఖచ్చితంగా తిరస్కరించబడుతుంది. పెంచబడవలసిన బిడ్డింగ్‌ల మొత్తం అమ్మకాన్ని నిర్వహించే అధీకృత అధికారిచే నిర్ణయించబడును. బిడ్ మొత్తానికి లేదా బిడ్డరుకు సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే, ఆస్తులు మరోసారి వేలానికి ఉంచబడతాయి. గెలుపొందిన బిడ్డరు ఆస్తి కొనుగోలుదారుగా ప్రకటించబడతారు. అయితే అతను/ఆమెచే వేయబడే బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. అర్హత గల/అత్యధిక బిడ్డరు బిడ్ మొత్తంలో 25% మొత్తాన్ని ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (IREDA)పేరున న్యూఢిల్లీ వద్ద చెల్లింపబడేలా తీసిన పే-ఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS విధానంలో (మిగిలిన 75% మాత్రమే) పాట కొట్టి వేయబడిన వెంటనే, బయానా నర్దుబాటు చేసిన తర్వాత చెల్లించాలి. లేనట్లయితే బయానా స్వాధీనం చేసుకోబడుతుంది. కొనుగోలుదారు అమ్మకం రాబడులలో మిగిలిన 75%ను అధీకృత అధికారి, IREDA, కోర్ 4ఎ, ఇండియా హ్యాబిటేట్ సెంటర్, లోధి రోడ్, న్యూఢిల్లీ - 110 003 వారికి ఆస్తి అమ్మకం తేదీ నుండి 15వ రోజున లేదా ఆలోగా, ప్రత్యేకించి అట్టి రోజున లేదా 15వ రోజు ఆదివారం లేదా మరే ఇతర సెలవు దినమైనా అయితే, 15వ రోజు తర్వాత మొదటి రోజున డిపాజిట్ చేయాలి. నిర్ణీత కాలంలోగా చెల్లించడంలో విఫలమైతే, కొత్త అమ్మకం ప్రకటన జారీ చేసిన తర్వాత ఆస్తి తిరిగి అమ్మబడుతుంది. విఫలమైన కొనుగోలుదారు ఆ తర్వాత విక్రయించబడే ఆస్తికి లేదా అందులోని ఏ భాగానికి అయినా సంబంధించిన అన్ని క్లెయిమ్‌ల కోల్పోతారు. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ మొదలైన వాటికి సంబంధించిన అన్ని వ్యయాలను కొనుగోలుదారు భరించాలి.

క్ర. సం.	ఆస్తుల వివరణ	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	వేలం తేది, సమయం మరియు ప్రదేశం	రిజర్వు ధర	బయానా
1	**స్థిరాస్తులు / భూమి వివరాలు :** నవరవిల్లి గ్రామం, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని సర్వే నంబర్లు 105-1 (BA), 105-1, 105-2, 105-4, 105-5, 105-6, 105-3BAA & 102-8లోని ఎకరాలు 4.91½ సెంట్లు (4 ఎకరాల 91.5 సెంట్లు) విస్తీర్ణం గల భూమి, అందులోని భవనం, కట్టడాలు, నిర్మాణాలు, నెలకొల్పినవి మొదలైనవి, నిర్మించిన / నెలకొల్పిన మరియు / లేదా నిర్మించబడే / నెలకొల్పబడేవి అందులో నెలకొల్పిన / స్థాపించిన లేదా నెలకొల్పబడే / స్థాపించబడే ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్స్ భూమికి కలుపబడి ఉన్న లేదా భూమికి కలుపబడిన దేనికైనా బిగించిన మరియు అందులో ప్రతీ భాగంతోపాటు. సరిహద్దులు : **తూర్పు :** పొరుగువారి వ్యవసాయ మెట్ట భూమి **పశ్చిమం :** ఎన్‌హెచ్ 5 **ఉత్తరం :** గ్రామానికి ప్రస్తుత 30 అడుగుల వెడల్పు రోడ్డు **దక్షిణం :** పొరుగువారి వ్యవసాయ భూమి మరియు చెరువు	28.08.2013	02.11.2013	27-06-2019న ఉ.11.00 గం.లకు IREDA బ్రాంచ్ ఆఫీసు, 5-9-21, గ్రౌండ్ ఫ్లోర్, జీవన్ ప్రకాశ్, (ఎల్‌ఐసి బిల్డింగ్), సెక్రటేరియేట్ ఎదుట, సైఫాబాద్, హైదరాబాద్-500063, తెలంగాణ రాష్ట్రంలో	రూ. 510.00 లక్షలు	బిడ్‌లో పాల్గొనడానికి రూ. 51.00 లక్షలు పే-ఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా (అసలు రిజర్వు ధరలో 10%)

ఎవరి ఆస్తి అయితే అమ్మబడుతోందో ఆ అసలు యాజమాని / తనఖాపెట్టిన వ్యక్తి దానిని గమనించవలెను మరియు ఆస్తి యొక్క సముచితమైన మార్కెట్ ధర వసూలుకు సంబంధించి తన వైపు నుంచి కృషి చేయాలి. IREDA ఉత్తమమైన ఆచరణ సాధ్యమైన ధరకు ఆస్తి విక్రయించే స్వేచ్ఛ కలిగి ఉంది.
పైన తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు వద్ద 12 జూన్, 2019న తనిఖీ చేసుకోవచ్చును. ఏవేని ఇతర వివరాల కోసం అధీకృత అధికారి, IREDA's కార్యాలయం, ఇండియా హ్యాబిటేట్ సెంటర్, లోధి రోడ్, న్యూఢిల్లీ - 110 003 వారిని సంప్రదించవచ్చును. ఏ కారణం తెలుపకుండా ఏదేని బిడ్‌ను తిరస్కరించు హక్కు IREDAకు కలదు.

ఇతర నియమ, నిబంధనలు :

1. బిడ్డర్లు బయానా (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) మొత్తం డిపాజిట్ చేసే సమయంలో KYC నిబంధనలు పాటించాలి మరియు స్వయం ధృవీకృత KYC డాక్యుమెంట్లు ఏర్పాటు చేయాలి. KYC డాక్యుమెంట్ల యదార్థతకు సంబంధించి బిడ్డరుదే పూర్తి బాధ్యత అవుతుంది.
2. గెలుపొందిన బిడ్డరు ప్రభుత్వానికి చెల్లించతగు అన్ని చట్టబద్ధమైన బకాయిలు, సేల్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ చార్జీలతోపాటు స్టాంపు డ్యూటీలు, చార్జీలు, ఆస్తులకు సంబంధించిన పన్నులు మరియు రేట్లు, అవుట్ గోయింగ్ ప్రస్తుతం ఉన్నవి మరియు భవిష్యత్తులో ఉండేవి రెండింటినీ భరించాలి.
3. గెలుపొందిన బిడ్ మొత్తం / ముగింపు బిడ్ మొత్తం మరియు ఏదేని ఇతర చార్జీలు మొత్తం చెల్లించిన తర్వాత అమ్మకం ప్రతిఫలంగా గెలుపొందిన బిడ్ మొత్తానికి మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడును.
4. ఆస్తి అన్ని విధాలా "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అదే, అక్కడ ఏమున్నదో అదే మరియు ఎటువంటి సహాయం లేని ప్రాతిపదిక"పై విక్రయించబడును. కాగోరు బిడ్డర్లు IREDA's చార్జ్‌లతోపాటు ఏ అథారిటీ యొక్క ఆస్తులపై ఏదేని క్లెయిమ్, చార్జ్‌లు/తాకట్టు రుణ భారాలకు సంబంధించి విచారణ జరుపుకోవాలి మరియు తమ బిడ్ దాఖలుకు ముందు ఆస్తి టైటిల్, విస్తీర్ణం, నాణ్యత మరియు పరిమాణం గురించి తమంతటతాము సంతృప్తి చెందాలి. ఆస్తిలో ఏదైనా వ్యత్యాసం ఉంటే పాల్గొనే బిడ్డరు బిడ్ దాఖలు తేదీ నుంచి అన్ని భవిష్యత్ వనరుల కోసం తానే పూర్తిగా బాధ్యత వహించాలి.
5. బిడ్ దాఖలు / అమ్మకం నిర్ధారించిన తర్వాత అమ్మకానికి ఉంచబడే ఆస్తి, ఆస్తిపై చార్జ్‌లు / తాకట్టు రుణ భారాలు లేదా ఏదేని ఇతర విషయం మొదలైన వాటికి సంబంధించి ఏ స్వభావం గల క్లెయిమ్ స్వీకరించబడదు.
6. అమ్మబడుతున్న ఆస్తికి సంబంధించి ఏదేని చార్జ్, లీన్, తాకట్టు రుణభారాలు, ఆస్తి పన్ను బకాయిలు, విద్యుత్ బకాయిలు మొదలైన వాటికి లేదా ప్రభుత్వానికి, స్థానిక అథారిటీ లేదా ఏ సంస్థకైనా ఏవైనా ఇతర బకాయిలకు సంబంధించి అధీకృత అధికారి / IREDA బాధ్యత వహించరు.
7. కాగోరు బిడ్డర్లు టైటిల్ డీడ్ కాపీలను చదువుకుని, ఆస్తి టైటిల్-మార్కెటబిలిటీ, ఆస్తిపై ఏదేని హక్కు, ప్రయోజనం, తాకట్టు రుణ భారాలు, బకాయిలు ఉంటే వాటికి సంబంధించి తమంతటతాము సంతృప్తి చెందడానికి తమ స్వంత విచారణలు కూడా జరుపుకోవలెను.
8. ఏ కారణం తెలుపకుండా యజమాని, బిడ్డరు, ప్రజలు మొదలైన వారికి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఏ సమయంలోనైనా ఏదేని బిడ్‌ను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకం నిలిపివేయు / వాయిదావేయు / రద్దుచేయు లేదా ఈ అమ్మకం యొక్క ఏవేని నియమ నిబంధనలను చేర్చు/తొలగించు/మార్చుచేయు సంపూర్ణ హక్కు మరియు విచక్షణాధికారం అధీకృత అధికారికి కలదు.

సం/- S L బర్మన్, అధీకృత అధికారి, IREDA.
మొబైల్ - 9910170025, ఇ-మెయిల్ : slburman@ireda.in

మినార్ డిజైన్‌లోని పెచ్చు ఊడిపడిన భాగం (ఫైల్)

పార్టీ బలోపేతంపై సీపీఐ దృష్టి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై సీపీఐ దృష్టి సారించింది. క్షేత్రస్థాయి నుంచి కేడర్‌ను పటిష్టపరిచి, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించింది. అసెంబ్లీ, పంచాయతీ, లోక్‌సభ, పరిషత్ ఎన్నికల్లో పార్టీ పెద్దగా ప్రభావం చూపకపోవడానికి గల కారణాలను ఆ పార్టీ విశ్లేషించుకుంటోంది. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు సమీక్షలు నిర్వహించుకుని.. లోపాలు, సంస్థాగతంగా ఎదురవుతున్న బలహీనతలు తెలుసుకోవాలని భావిస్తోంది. జిల్లా, మండల స్థాయిల్లో చురుకుగా వ్యవహరించని నాయకులను తొలగించి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్ర కార్యదర్శివర్గం, రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకున

రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించుకుంటూ కూర్చున్నాడనే అపప్రదను నీరో మూటకట్టుకున్నాడు. అది నిజమా కాదా అన్నది ఇప్పటికీ ఓ ప్రశ్నే.

'గిన్నిస్'కే అలుపొచ్చేలా..!

రికార్డులతో రికార్డు సృష్టించిన ఆశ్రిత ఫర్మాన్..

ఏకంగా 226 గిన్నిస్ రికార్డులు సొంతం

ఫొటోలో ఉన్న పెద్దాయన పేరు ఆశ్రిత ఫర్మాన్. ఆయనచేతిలో ఉన్నవేంటో తెలుసా గిన్నిస్ రికార్డులు. అవన్నీ గిన్నిస్ రికార్డులా.. లేదా ఒక్క దాన్నే జిరాక్స్ తీసుకున్నాడా ఏంటి అనుకుంటున్నారా? కాదండీ ఆ రికార్డులన్నీ ఆయనవే. అమ్మో అన్ని గిన్నిస్ రికార్డులా..! జీవితంలో ఒక్క రికార్డుకే నానా తంటాలు పడతారు.. అలాంటిది అన్ని రికార్డులు సాధించాడా.. గ్రేట్ కదా.. అమెరికాకు చెందిన ఈయన పేరు మీద ప్రస్తుతానికి 226 గిన్నిస్ రికార్డులు ఉన్నాయి. చిన్నప్పటి నుంచి ఒక్క గిన్నిస్ రికార్డు అయినా సాధించాలని అనుకునే వాడట. అయితే శారీరకంగా అంతగా దృఢంగా ఉండకపోవడంతో అది సాధ్యం కాదని భావించేవాడట. అయితే 1978లో ఓ స్వామి ఇచ్చిన ధైర్యంతో తొలిసారిగా అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన 24 గంటల సైకిల్ రేసులో పాల్గొన్నాడు. కానీ మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. కానీ మరుసటి ఏడాదే 27 వేల జంపింగ్ జాక్స్ చేసి తొలి గిన్నిస్ రికార్డును తన పేరు మీద రాసుకున్నాడు. అప్పటినుంచి వెనక్కి చూసుకోలేదు. ఎప్పుడూ వినూత్నమైన ఫీట్లు చేసుకుంటూ ఒకదాని తర్వాత ఒకటి అలా దాదాపు 600 గిన్నిస్ రికార్డులను సాధించారు. ప్రస్తుతం ఆయన దగ్గర 226 గిన్నిస్ రికార్డులు ఉన్నాయి. అంటే వాటిని ఎవరూ ఇంకా అధిగమించలేదన్న మాట. తాజాగా ఒక్క నిమిషంలో 26 పుచ్చకాయలను తన ఉదరంపై పెట్టుకుని పగులగొట్టుకున్నాడు. ఇది కూడా రికార్డులోకెక్కింది. కంగారూ బంతిపై గెంతుకుంటూ ఎక్కువ దూరం వెళ్లడం.. పెద్ద బంతిపై ఎక్కువ సేపు నిలబడటం.. నీటిలో చిన్న బంతులను ఎగరేసి పట్టుకోవడం.. నీటిలోపల ఎక్సర్‌సైజ్ చేయడం.. నీటిలోపల సైకిల్ తొక్కడం ఇలా తనకు ఏది అనిపిస్తే దాన్ని కొద్ది రోజుల్లోనే నేర్చుకోవడం గిన్నిస్ రికార్డుల్లో తన పేరు రాసుకోవడం.. తన జీవితం మొత్తం ఇలా రికార్డులు సాధిస్తూనే ఉంటానని చెప్పుకొచ్చాడు.

మత్స్య సంపదలో మైలురాయి

3 లక్షల టన్నుల చేపల ఉత్పత్తిపై కేటీఆర్ ట్వీట్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మత్స్య సంపదలో 3 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడంపై టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ట్విట్టర్‌లో హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ, మార్కెటింగ్ సౌకర్యాలను పెంచడం తదితర రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాల వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. కాళేశ్వరం, పాలమూరు నీటిపారుదల ప్రాజెక్టుల పనులు శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో మత్స్యకారుల జీవనోపాధితోపాటు ఉపాధి అవకాశాలకు ఇది మరింత ఊతమిస్తుందని ట్వీట్‌లో పేర్కొన్నారు.

నాయకత్వంపై నమ్మకం లేకే ఫిరాయింపులు: తలసాని

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలకు నమ్మకం లేనందునే టీఆర్ఎస్‌లోకి చేరారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డితో కలసి శనివారం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందిరాపార్కు వద్ద కాంగ్రెస్ నేతలు ఉత్తమ్, భట్టి తదితరులు కేవలం ఫొటో షూట్ కోసమే దొంగ దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 19 మంది ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు తట్టుకోలేకపోవటంతో పాటుగా అభివృద్ధి కోసమే ఆ 12 మంది టీఆర్ఎస్‌లో చేరారన్నారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం..50% నిధులు మాత్రమే ఇచ్చేదని.. తాము విపక్ష ఎమ్మెల్యేలపై నిధుల కేటాయింపులో వివక్ష చూపడం లేదన్నారు. గతంలో తమ పార్టీ గుర్తుపై గెలిచిన ఎంపీ, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లోకి ఎలా చేర్చుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఏపీ మంత్రి వర్గంలో సీఎం జగన్ అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేశారని వ్యాఖ్యానించారు.

టీఆర్‌టీ కౌన్సెలింగ్ తేదీలను ప్రకటించాలి: టీటీఎఫ్

సాక్షి, హైదరాబాద్: టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ)కు సంబంధించి కౌన్సెలింగ్ తేదీలను ప్రకటించాలని టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రఘునందన్, కె.రమణ డిమాండ్ చేశారు. టీఆర్‌టీ పరీక్ష నిర్వహించి ఏళ్లు గడుస్తున్నా టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసిన వారిని ప్రభుత్వం అరెస్టు చేయడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమగోడు చెప్పుకునేందుకు వచ్చిన అభ్యర్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం అప్రజాస్వామికమని, వీలైనంత త్వరగా భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి: జస్టిస్ ఈశ్వరయ్య

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అఖిల భారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. ఈమేరకు వారు సీఎంకు వేర్వేరుగా లేఖలు రాశారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 సీట్లు గెలుచుకుందని, అఖండ విజయం సాధించినప్పటికీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకోవడం, జాతీయ పార్టీలను టీఆర్ఎస్‌లోకి విలీనం చేసుకోవడం ప్రజాస్వామ్య విలువలు, ధర్మం, న్యాయానికి, నైతిక విలువలకు విరుద్ధమని వారు ఖండించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు చూస్తుంటే పార్టీలు వేరైనా అగ్రవర్ణాలన్నీ ఒకటే అనే అంశం అవగతమవుతోందన్నారు. ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించేలా సీఎం వ్యవహరించాలని, లేదంటే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

12న వీఆర్‌వో సంఘం కార్యవర్గ సమావేశం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం (వీఆర్‌వో) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 12న నాంపల్లిలోని రాజమాతా హోటల్‌లో మధ్యాహ్నం 12 గంటలకు జరగనుందని ఆ సంఘం అధ్యక్షుడు గరికె ఉపేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి హరాలే సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 5వ రాష్ట్ర మహాసభ, రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక తేదీ, మహాసభ స్థలం ఖరారు, సంఘ నిర్మాణం, అంతర్ జిల్లాల బదిలీలు, రెవెన్యూ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు వెల్లడించారు.

మీ దాష్టీకాలను ప్రజలు మరిచిపోలేదు

- కాంగ్రెస్‌పై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- రాజ్యాంగ బద్ధంగా కాంగ్రెస్ శాసనసభా పక్ష విలీనం
- అభ్యంతరాలు ఉంటే.. స్పీకర్, కోర్టులను ఆశ్రయించండి
- జిల్లా, మండల పరిషత్ పదవుల్లో సామాజిక న్యాయం
- 60 శాతానికి పైగా పదవులు వెనుకబడిన వర్గాలకే
- విలేకరుల సమావేశంలో కేటీఆర్ వెల్లడి

శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: 'టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష విలీనం.. అత్యంత రాజ్యాంగబద్ధంగా జరిగింది. ప్రజాస్వామ్యం గురించి కాంగ్రెస్ మాట్లాడటం.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుంది. కాంగ్రెస్ నేతలు ఇందిరా పార్కు ముందు ధర్నా చేసినా.. గతంలో వారు చేసిన దాష్టీకాలను ప్రజలు మరిచిపోలేదని' టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో 23 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను చంద్రబాబు కలుపుకున్నప్పుడు ప్రశ్నించారా అని కాంగ్రెస్ నేతలను నిలదీశారు. 'దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడంతో పాటు.. ఆయారాం.. గయారాం సంస్కృతిని ప్రవేశ పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. నాయకులు పార్టీలు మారేలా ప్రోత్సహించిన సంస్కృతి కూడా వారిదే. కాంగ్రెస్ పార్టీ వికృత రాజకీయాలకు సంబంధించి ప్రజల అనుభవంలో అనేక ఉదాహరణలు ఉన్నాయి. 1971లో తెలంగాణ ప్రజా సమితి పేరిట గెలిచిన 11 మంది ఎంపీలను.. కాంగ్రెస్‌లో విలీనం చేసుకున్నారు'అని విమర్శించారు. '2004లో టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని పోటీ చేసి.. గెలిచిన 26 మంది ఎమ్మెల్యేల్లో పది మందిని రాజ్యాంగ విరుద్ధంగా కాంగ్రెస్‌లో కలుపుకున్నారు. తాజాగా గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ పార్టీ బీ ఫారం మీద గెలిచిన ఎంపీ, ఎమ్మెల్సీలను చేర్చుకుని.. రాజీనామా చేయించారా'అని ఆయన ప్రశ్నించారు.

'స్థానికం'లో సామాజిక న్యాయం...

జిల్లా, మండల పరిషత్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్ద సంఖ్యలో పదవులు ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం పాటించామని కేటీఆర్ అన్నారు. '32 జిల్లాల్లోని జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులతో పాటు, 85 శాతానికి పైగా మండల పరిషత్‌లు టీఆర్ఎస్ దక్కించుకోవడం కొత్త చరిత్ర. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత టీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకున్న 2 జాతీయ పార్టీలకు దారుణ పరాభవం ఎదురైంది. 32 జిల్లా పరిషత్ అధ్యక్ష పదవుల్లో 17 స్థానాలు వెనుకబడిన వర్గాలకు, 15 జనరల్ కేటగిరీకి ఇచ్చాం. 23 జిల్లా పరిషత్ ఉపాధ్యక్ష పదవులను వెనుకబడిన వర్గాలకు ఇచ్చాం. మొత్తంగా 32 జిల్లా పరిషత్‌ల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు కలుపుకుని 40 పదవులు వెనుకబడిన వర్గాలకే ఇచ్చాం'అని కేటీఆర్ వివరించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి పదవులకు ఎన్నికైన నేతలు విజయగర్వంతో పొంగిపోకుండా గ్రామ స్వరాజ్యం దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

విలీనం స్పీకర్ పరిధిలోది..

'టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష విలీనం అంశం రాష్ట్ర శాసన సభాపతి చూసుకోవాల్సిన వ్యవహారం. అందులో మా పరిధి, పాత్ర ఎంత మాత్రమూ ఉండదు. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం మాకు లేదు. శాసన సభా పక్ష విలీనం చట్ట విరుద్ధంగా జరిగిందనుకుంటే.. స్పీకర్‌తో పాటు సుప్రీంకోర్టు వంటి అనేక వేదికలున్నాయి. టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు గట్టిగా మాట్లాడుతున్నారు. గతంలో మా పార్టీ ఎంపీ, ఎమ్మెల్సీలకు రాహుల్ స్వయంగా కండువాలు కప్పినప్పుడు ప్రజాస్వామ్య విలువలు గుర్తుకు రాలేదా?. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరుతామంటే టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ వద్దంటారా?. చేరికలు కేవలం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నాయా?. ప్రజాస్వామ్యంలో పార్టీ మారడం కొత్తకాదు. బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలను బీజేపీ చేర్చుకుంటోంది. రాష్ట్రంలోని అన్ని ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ ఏకపక్ష విజయం సాధిస్తోంది. ప్రజలే ప్రతిపక్షం ఉండొద్దని తీర్పు ఇస్తున్నారు' అని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు.

ప్రశ్నించేవారు ఉండొద్దనే విలీనం

- ఎమ్మెల్యేలను భయపెట్టి దుర్మార్గంగా కొనుగోలు చేశారు
- సీఎం, స్పీకర్ కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు
- కాంగ్రెస్‌ను అణచివేయాలనుకునే ఆటలు సాగనివ్వం
- ప్రజాస్వామ్య పరిరక్షణ సత్యాగ్రహ దీక్షలో ఉత్తమ్ స్పష్టీకరణ
- కేసీఆర్ అవినీతి లెక్కలు తేలుస్తాం: భట్టి విక్రమార్క
- ఇది ప్రజాస్వామ్యానికే నష్టం: కోదండరాం
- 36 గంటల దీక్షను ఆమరణ దీక్షగా ప్రకటించిన కాంగ్రెస్

సాక్షి, హైదరాబాద్: సీఎం కేసీఆర్ అక్రమాలను శాసనసభలో ప్రశ్నించేవారు లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను భయపెట్టి, దుర్మార్గంగా కొనుగోలు చేసి పార్టీని విలీనం చేస్తున్నట్టు ప్రకటించారని టీపీసీసీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేల కొనుగోలు ద్వారా రాష్ట్రంలో కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని.. ముఖ్యమంత్రి, స్పీకర్ కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తి ఇలా వ్యవహరిస్తారని తాము భావించలేదని, వీరు చేస్తున్న మోసం కారణంగా కాంగ్రెస్ పార్టీ కంటే తెలంగాణ ప్రజలకే ఎక్కువ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎల్పీని టీఆర్ఎస్‌లో విలీనం చేస్తున్నట్టు ప్రకటించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేత భట్టి విక్రమార్క శనివారం ఇందిరా పార్కు వద్ద 36 గంటల ప్రజాస్వామ్య పరిరక్షణ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు హాజరైన సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ప్రతిపక్షం లేకుండా చేస్తే ఏ సమస్యలపైనా ప్రశ్నించేవారు ఉండరనే ఈ దుర్మార్గానికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్యేల కొనుగోలుపైనే కేసీఆర్ దృష్టి సారించారని విమర్శించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తాము కోరినప్పటికీ, సీఎల్పీ నేత హోదాలో భట్టి లేఖ ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. తాము స్పీకర్‌కు ఫోన్ చేస్తే కనీసం స్పందించలేదని, కానీ అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలకు మాత్రం రహస్య ప్రదేశంలో సమయం ఇచ్చారని విమర్శలు గుప్పించారు. దళితుడు ప్రతిపక్ష నేతగా ఉండడం కేసీఆర్‌కు ఇష్టమో లేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోనే ఉంటామని, కాంగ్రెస్ పార్టీని అణచివేయాలనుకునేవారి ఆటలు సాగనివ్వబోమని ఉత్తమ్ హెచ్చరించారు.

> సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన 36 గంటల దీక్షను ఆమరణ దీక్షగా మార్చారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దీక్షా వేదిక నుంచి ప్రకటించారు. తమకు న్యాయం జరిగే వరకు ఈ దీక్ష కొనసాగుతుందని ఆయన స్పష్టంచేశారు. ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ప్రతి ఒక్కరూ ఈ దీక్షకు హాజరై సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు.
> **ఆమరణ దీక్షగా మార్పు**

కేసీఆర్ మొదలుపెట్టారు.. మేం ముగిస్తాం: భట్టి

తాను చేపట్టిన ఈ దీక్ష కాంగ్రెస్ పార్టీది మాత్రమే కాదని, ప్రజాస్వామ్యానిదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పట్టపగలే ఖూనీ అవుతున్న సమయంలో కేసీఆర్ రాజకీయ టెర్రరిజాన్ని అడ్డుకునేందుకే తాను ఈ దీక్షకు కూర్చున్నట్టు వెల్లడించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు లేఖ ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రిఫరీగా ఉండాల్సిన స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించారని, తమను కలిసేందుకు అంగీకరించని ఆయన.. ఫిరాయింపు ఎమ్మెల్యేలను మాత్రం ఎలా కలుస్తారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ గురించి శాసనసభలో అడిగినందుకే సీఎల్పీనే లేకుండా చేయాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. అయినప్పటికీ తమ పోరాటం ఆపేది లేదని, కేసీఆర్ అవినీతి లెక్కలను తేలుస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ అవినీతిపై లోక్‌పాల్‌కు ఫిర్యాదు చేస్తామని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఆయన వ్యవహరిస్తున్న అప్రజాస్వామిక తీరుపై రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కేసీఆర్ అట మొదలుపెడితే తాము దానికి ముగింపు ఇస్తామని, ఆయన అవినీతి మూలాలను బయటపెట్టి తీరతామని భట్టి స్పష్టంచేశారు. రాష్ట్రంలో రాజ్యాంగం సంక్షోభంలో పడిందని, ఈ సమయంలో గవర్నర్ మౌనంగా ఉండడం మంచిది కాదన్నారు. కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామని, కేసీఆర్‌పై ఈ పోరాటం అంతం కాదని, ఆరంభం మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు.

నీచ రాజకీయాలకు పరాకాష్ట: జైపాల్

నీచ రాజకీయాలకు కేసీఆర్ పరాకాష్టగా మారారని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎల్పీని టీఆర్ఎస్‌లో విలీనం చేయడం ప్రజాస్వామ్యంలోనే చీకటి రోజని వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పరిమితమైన హక్కులు మాత్రమే ఉన్నాయని, కాంగ్రెస్‌ను చీల్చడానికి ఆయన ఎవరని ప్రశ్నించారు. దీనిపై హైకోర్టులో గెలిచి తమ తడాఖా చూపుతామని వ్యాఖ్యానించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్.సి.కుంతియా మాట్లాడుతూ.. సీఎల్పీని అక్రమంగా విలీనం చేశారని మండిపడ్డారు. స్పీకర్ పరిధిలో ఈ అంశంపై ఫిర్యాదు పెండింగ్‌లో ఉండగా ఎలా విలీనం చేస్తారని, పీసీసీ అధ్యక్షుడి అనుమతి లేకుండా ఆ 12 మంది నిర్వహించిన సమావేశం ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. దళితుడైన భట్టి ప్రతిపక్ష నేతగా ఉండడం కేసీఆర్‌కు నచ్చలేదని విమర్శించారు. మాజీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పరిపాలన చేయమని అధికారమిస్తే కేసీఆర్ అప్రజాస్వామికంగా తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ అప్రజాస్వామిక విధానాలను చూస్తూ ఊరుకోబోమని, ఆయన తీరుపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

పార్టీల వ్యవస్థ కుప్పకూలుతుంది: కోదండరాం

భట్టి విక్రమార్క చేపట్టిన దీక్షకు తెలంగాణ జనసమితి, టీడీపీ, సీపీఐ సంఘీభావం ప్రకటించాయి. టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, టీటీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి దీక్షకు హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇలాంటి పరిణామాలు కొనసాగితే పార్టీల వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నేతలు ఏ వేదికలో గెలిచారో ఆ వేదికలో ఉంటేనే స్థానిక ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునేందుకు కాలపరిమితి లేకపోవడంతోనే జాప్యం చేస్తున్నారని, స్పీకర్ ప్రతిపక్ష సభ్యులకు సమయం ఇవ్వకపోతే సభలో ప్రజల పక్షాన ఎవరు పోరాడాలని కోదండరాం ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యానికే నష్టమని, దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అధ్వాన పాలన సాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్న కేసీఆర్‌ను ప్రజలే పాతర వేస్తారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చెప్పిన గుణాత్మక మార్పు అంటే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడమా అని టీటీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ దీక్షలో కాంగ్రెస్ నేతలు జానారెడ్డి , షబ్బీర్ అలీ, సీతక్క, వీహెచ్, జీవన్‌రెడ్డి, కుసుమకుమార్, పొన్నాల లక్ష్మయ్య, కోదండరెడ్డి, జగ్గారెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

శనివారం ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో భట్టి విక్రమార్క. చిత్రంలో కాంగ్రెస్ నేతలు శ్రీధర్‌బాబు, జానారెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం తదితరులు

ఎందుకిలా జరుగుతోంది?

- తాజా పరిణామాలతో కాంగ్రెస్ నేతల్లో అంతర్మథనం
- హైకమాండ్‌తో సమన్వయ లోపం
- హైదరాబాద్‌కే పరిమితమవుతున్న ఏఐసీసీ ఇన్‌చార్జి
- రాష్ట్ర పరిస్థితులను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలం
- టీఆర్ఎస్‌లో సీఎల్పీ విలీనమైనా స్పందించని ఢిల్లీ పెద్దలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఆ పార్టీ అధిష్టానం పట్టించుకుంటోందా? గత 4-5 నెలలుగా ఒక్కొక్కరుగా చేజారుతున్న ఎమ్మెల్యేల్లో కనీసం ఎవరినైనా పిలిపించి మాట్లాడిందా? వారికి తామున్నామని భరోసా కల్పించే ప్రయత్నం చేసిందా? 12 మంది ఎమ్మెల్యేలు వేరే పార్టీలోకి వెళ్లి ఏకంగా పార్టీ శాసన సభాపక్షాన్నే విలీనం చేసినా రాష్ట్ర నాయకత్వానికి ధీమా వచ్చేలా ఏమైనా చర్యలు తీసుకుంటోందా? అంటే లేదనే అంటున్నాయి గాంధీ భవన్ వర్గాలు. కారణమేదైనా తెలంగాణ కాంగ్రెస్‌ను హైకమాండ్ పట్టించుకోవడం లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. హైకమాండ్ వ్యవహార శైలినిబట్టి చూస్తే రాజకీయంగా ఎన్నో ఆశలతో కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినా రెండుసార్లు ఘోర పరాభవాన్ని రుచి చూపించిన రాష్ట్రం విషయంలో చేతులెత్తేసిందా అనే అనుమానం పార్టీ నేతల్లో కలుగుతోంది.

నేతల్లో భరోసా కల్పించపోవడం వల్లే...

పార్టీపై భరోసా లేకుండా పోతోందని టీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు చెబుతుంటే మరి భరోసా లేనప్పుడు పార్టీ టికెట్ ఎలా తీసుకున్నారని ప్రశ్నించడమే తప్ప పార్టీలో వారికి అవసరమైన భరోసాను కల్పించడంలో కూడా టీపీసీసీ నాయకత్వం విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్థానిక నేతల పరిస్థితి ఇలా ఉంటే ఢిల్లీ పెద్దలు కూడా ఎమ్మెల్యేలతో మాట్లాడేందుకు ప్రయత్నించకపోవడంతో పార్టీ నుంచి వెళ్లాలనుకునే వారిని అడ్డుకునే వారే లేకుండా పోయారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలతో సమావేశమై అందరిలో భరోసా కల్పిస్తారని చెప్పినా అది జరగలేదు.

హైకమాండ్ దృష్టికి వెళ్తున్నాయా..?

పార్టీ రాష్ట్రశాఖలో జరుగుతున్న పరిణామాలు హైకమాండ్ దృష్టికి వెళ్లడం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి. ముఖ్యంగా పార్టీ మారాలనుకున్న ఎమ్మెల్యేల విషయాన్ని ఆదిలోనే హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైకమాండ్‌తో రాష్ట్ర పార్టీని సమన్వయం చేయడంలో అధిష్టానంపక్షాన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న ఆర్.సి.కుంతియా విఫలమయ్యారనే విమర్శలు కూడా వస్తున్నాయి. పూర్తిగా హైదరాబాద్‌కే పరిమితమైన ఆయన ఎప్పటికప్పుడు హైకమాండ్‌తో టచ్‌లోకి వెళ్లకుండా వ్యవహారాలను నాన్చుతున్నారని అంటున్నారు. ప్రతి విషయంలోనూ ఇదే ధోరణితో ఆయన మొదటి నుంచీ వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర పార్టీ విషయంలో హైకమాండ్‌ను ప్రభావితం చేసే స్థాయిలో సమన్వయం చేయడం లేదనే విమర్శలు కుంతియాపై వస్తున్నాయి. ఎమ్మెల్యేల ఫి



ఆకాశమంత ఎత్తులోనా..

నీలినింగిలో కలిసిపోయి.. ఈ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతుంటే ఉంటుందీ.. ఆహా ఆ మజానే వేరు. లండన్‌లో ఉన్న 55 అంతస్తుల భవనంపై భాగంలో 700 అడుగుల ఎత్తులో ఉండబోతోందీ కొలను. కంపాస్ పూల్స్ అనే కంపెనీ ఈ పూల్‌ను నిర్మించబోతోంది. చుట్టూ చాలా గట్టి పదార్థమైన అక్రైలిక్ అనే గాజును బిగిస్తారు. చాలా పారదర్శకంగా ఉండటంతో చాలా స్పష్టంగా బయటకు కనిపిస్తుంటుంది. బయట నుంచి ఏ కోణంలో చూసినా లోపల ఈత కొట్టే వారు స్పష్టంగా కనిపిస్తారు. ఇలాంటి స్విమ్మింగ్‌పూల్ ప్రపంచంలోనే తొలిసారిగా రూపొందించనున్నారు. మొత్తం 6 లక్షల లీటర్లు నీరు పట్టేంత విశాలంగా నిర్మించనున్నారు. ఇంకో ప్రత్యేకత ఏంటంటే పూల్ అడుగు భాగం కూడా పారదర్శకంగా ఉంటుంది. ఈ అద్భుతాన్ని చూడాలంటే కొంత కాలం ఆగాల్సిందే. వచ్చే ఏడాది దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

యాపిల్ కంపెనీ రూపొందించిన యాపిల్-2 కంప్యూటర్లను 1977 జూన్ 10న తొలి అమ్మకాలు ప్రారంభించింది.

చేపప్రసాదం కోసం భారీగా జనం

- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తలసాని
- ఆస్తమా బాధితులతో కిక్కిరిసిన ఎగ్జిబిషన్ గ్రౌండ్
- ఆదివారం సాయంత్రం వరకు పంపిణీ
- వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన జనం
- ఉత్తరాది నుంచే అనూహ్య స్పందన

చేపప్రసాదం పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్. పక్కన బత్తిన హరనాథ్‌గౌడ్

సాక్షి, హైదరాబాద్: ఆస్తమా బాధితులకోసం బత్తిన సోదరులు అందజేసే చేపప్రసాదం పంపిణీ శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగే చేపప్రసాదంకోసం జనం భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ఆస్తమా వ్యాధిగ్రస్తులతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కిటకిటలాడింది. శుక్రవారం రాత్రి నుంచే ఆస్తమా బాధితులు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఉదయం నుంచే చేపప్రసాదం పంపిణీ జరుగుతుండగా ఈసారి మృగశిర కార్తె సాయంత్రం ప్రవేశించిన దృష్ట్యా చేపప్రసాదం పంపిణీ కూడా సాయంత్రం ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బత్తిన హరనాథ్‌గౌడ్, ఆయన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు మంత్రి తలసాని ఆస్తమా వ్యాధి బాధితులకు చేపప్రసాదం అందజేసి పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత 173 ఏళ్లుగా, మూడు తరాలుగా బత్తిన సోదరులు చేప ప్రసాదం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచంలోనే చేప ప్రసాదం అనేది తెలంగాణలో పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. చేపప్రసాదం కోసం వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేపట్టిందన్నారు. ఆదివారం కూడా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపప్రసాదం పంపిణీ కొనసాగనున్న దృష్ట్యా ప్రజలు ఓపిగ్గా వేచి ఉండాలన్నారు. ఆస్తమా బాధితులు ప్రతి ఒక్కరికీ చేపప్రసాదం లభించే విధంగా మందు తయారు చేసినట్లు బత్తిన హరనాథ్‌గౌడ్ తెలిపారు. అందరూ చేప ప్రసాదం తీసుకొనే వెళ్లాలన్నారు. ఆదివారం తరువాత మరో రెండు రోజులపాటు తమ ఇంటి వద్ద ప్రసాదం అందజేయనున్నట్లు తెలిపారు. తాము సూచించిన నియమాలకు అనుగుణంగా చేప ప్రసాదం సేవిస్తే ఆస్తమా నయమవుతుందన్నారు. గత సంవత్సరం సుమారు 70 వేల మందికి పంపిణీ చేయగా ఈ ఏడాది ఆ సంఖ్య లక్షకు చేరుకోవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఉత్తరాది నుంచే ఎక్కువ సంఖ్యలో....

జనవిజ్ఞాన వేదిక వంటి సంస్థలు, హేతువాదులు, వైద్యనిపుణులు చేపప్రసాదం అశాస్త్రీయమని ప్రచారం చేస్తున్నప్పటికీ జనంలో ఆదరణ మాత్రం తగ్గడం లేదు. చేపప్రసాదం రూపంలో అందజేసే మందు కోసం వచ్చే బాధితుల సంఖ్య ఏటా పెరుగుతోంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాల నుంచే జనం ఎక్కువ సంఖ్యలో తరలి వస్తున్నారు. ఢిల్లీ, మహారాష్ట్ర, రాజస్తాన్, పంజాబ్, జమ్ము కశ్మీర్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తదితర రాష్ట్రాల నుంచి ఎక్కువ సంఖ్యలో బాధితులు వచ్చారు. మూలికా వైద్యంపైన నమ్మకం, అల్లోపతి మందుల వల్ల వచ్చే దుష్ఫలితాల కారణంగా చేపప్రసాదంకోసం వచ్చినట్లు పలువురు బాధితులు చెప్పారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మందు వాడడం వల్ల మంచి ఫలితాలు వస్తాయనే నమ్మకంతోనే వచ్చినట్లు దిల్లీ, పంజాబ్, హరియాణా తదితర రాష్ట్రాలకు చెందిన బాధితులు వెల్లడించారు. మరోవైపు చేపప్రసాదంపై పలు హిందీ దినపత్రికలు, చానళ్లలో వెలువడిన ప్రకటనలు కూడా ఉత్తరాది రాష్ట్రాల ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. అలాగే చేపప్రసాదం పంపిణీ కోసం ప్రభుత్వం నుంచి లభిస్తోన్న ప్రోత్సాహం, ప్రత్యేక సదుపాయాలు కూడా ప్రజల్లో విశ్వసనీయతను బాగా పెంచాయి. స్వచ్ఛంద సంస్థలు విస్తృత ఏర్పాట్లు చేశాయి. చేపప్రసాదం కోసం వచ్చిన వారికి భోజనం, అల్పాహారం అందజేశారు.

తప్పని పడిగాపులు...

ఇలా ఉండగా ఆస్తమా సమస్య తీవ్రంగా ఉన్నవాళ్లు మాత్రం క్యూలైన్‌లలో ఎక్కువ సేపు నిలబడేందుకు ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కూపన్‌ల కోసం క్యూలైన్‌లలో బారులు తీరారు. సాయంత్రం 6 గంటలకు పంపిణీ ప్రారంభమైంది. దీంతో గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ముఖ్యంగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బాధ ఎక్కువగా ఉన్నవారికి ఉపశమనం కలిగించే సదుపాయాలు, వీల్‌చైర్‌లు వంటివి ఎక్కువగా లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్పలేదు.

స్నేహితులు చెప్పారు..

స్థానిక ఆస్పత్రుల్లో మందులు, పలు రకాల మూలికలు తీసుకున్నప్పటికీ ఆస్తమా తగ్గలేదు. ఆస్తమా రోగులకు హైదరాబాద్ నగరంలో ప్రతి యేటా ఉచితంగా చేప ప్రసాదం అందిస్తారనే విషయాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకొని ఇక్కడకు వచ్చాను.

– దిలీప్, ఉత్తరప్రదేశ్

మొదటిసారిగా వచ్చాను

గత రెండు సంవత్సరాలుగా ఉబ్బసం వ్యాధితో బాధపడుతూ స్థానికంగా ఎన్నో ఆస్పత్రులు తిరిగాను. ఉబ్బసం తగ్గేందుకు హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ చేస్తారన్న విషయం తెలుసుకొని రెండు రోజుల ముందే ఇక్కడికి వచ్చాను. అధికారుల ఏర్పాట్లు బాగున్నాయి.

– భవానీ శంకర్, రాజస్తాన్

ఆస్తమా రోగులు పత్యం పాటించాలి.. బత్తిన సోదరుల సూచన

చేప ప్రసాదం తీసుకున్న ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు కొన్ని సూచనలు చేశారు. ప్రసాదం తీసుకున్న వారందరూ కచ్చితంగా పత్యం పాటించాలని కోరారు. మందు స్వీకరించిన తర్వాత గంటన్నరపాటు ఏమీ తినరాదని సూచించారు. ఇవ్వబడిన మందును ఆరు మాత్రలుగా చేసి నీడలో 7 రోజులపాటు ఎండ బెట్టాలని పేర్కొన్నారు. వీటిని మూడు పర్యాయాలుగా అనగా 23 జూన్, జూలై 8, జూలై 23వ తేదీల్లో ఉదయం పరగడుపున ఒక మాత్ర, నిద్ర బోయే ముందు ఒకటి చొప్పున గోరు వెచ్చటి నీటితో వేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి రోగి 45 రోజుల పాటు కింద తెలుపబడిన వస్తువులను పత్యముగా ఉపయోగించాలని కోరారు. పాత బియ్యం, గోధుమలు, చక్కెర, మేక మాంసం, చామకూర, పాలకూర, పులిచింత కూర, పొట్లకాయ, చామగడ్డ, మామిడి వగరు, కోయికూర, అల్లము, ఎల్లిగడ్డ, పసుపు, కందిపప్పు, కరడి ఆయిల్, మిరియాలు, మినపప్పు, మిరపపొడి, ఉప్పు, ఆవు నెయ్యి, మోసంబీలు (బత్తాయిపండ్లు), అన్‌జీర్ పండ్లు, ఆవుపాలతో చేసిన టీ, తెల్ల జొన్నలు, ఇడ్లీ (చట్నీ లేకుండా), బ్రెడ్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. మిగతా వస్తువులు ఎట్టి పరిస్థితిలో తీసుకోరాదని కోరారు.

మజ్లిస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలి

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రెండో అతి పెద్ద పార్టీగా మజ్లిస్ అవతరించిన కారణంగా ప్రధాన ప్రతిపక్ష హోదా కల్పించాలని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ కంటే మజ్లిస్ (ఎంఐఎం) సభ్యుల సంఖ్య అధికంగా ఉన్నందున ప్రతిపక్ష హోదా ఇవ్వాలని శాసనసభ స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయమైన దారుస్సలాంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదాకు మొత్తం స్థానాల్లో పదిశాతం సంఖ్యాబలం అవసరంలేదని, ఢిల్లీలో మొత్తం 70 సీట్లు ఉండగా కేవలం మూడు సీట్లు గల బీజేపీకి ప్రతిపక్ష హోదా కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. స్పీకర్ కూడా తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సభ్యులు చేజారుతున్నారని కాంగ్రెస్ పార్టీ బాధ పడుతోందని, తాండూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా మజ్లిస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకొని చైర్మన్ పదవి దక్కకుండా చేసింది మరచిపోయారా అని ఆయన విమర్శించారు. గత పర్యాయం ఏపీలో అప్పటి అధికార టీడీపీ వైఎస్సార్‌సీపీకి చెందిన 19 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలను పార్టీలో చేర్చుకున్నప్పుడు కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు.

జగన్ మంత్రి వర్గం అభినందనీయం

ఏపీ సీఎం జగన్ తన మంత్రి వర్గంలో అన్ని వర్గాలు, కులాలకు సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని అసదుద్దీన్ ప్రశంసించారు. గతంలో చంద్రబాబు ఒకే కులంపై ఫోకస్ పెట్టి ప్రాధాన్యత ఇచ్చాడని విమర్శించారు. ఐదు ఉప ముఖ్యమంత్రి పదవులతోపాటు మంత్రి వర్గంలో సైతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అవకాశం ఇవ్వడం మంచి పరిణామమన్నారు. దీంతో ప్రజలందరికి ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం ఏర్పడుతుందన్నారు. ఏపీ సీఎం తీసుకుంటున్న నిర్ణయాలను తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. జగన్ పాలన అంటే ఏమిటో ప్రజలకు స్పష్టమవుతున్నదని, సీఎంగా ఇంకా మంచి పేరు తెచ్చుకోవడం ఖాయమని అసదుద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

బదిలీల కోసం ఎదురుచూపులు

- రెవెన్యూ శాఖలో ఉద్యోగుల నిరీక్షణ
- కోడ్‌తో మూడేళ్లు నిండినవారికి స్థానచలనం కలిగించిన ప్రభుత్వం
- సాధారణ బదిలీలపైనా నిషేధం ఎత్తివేయాలంటున్న ఉద్యోగ సంఘాలు

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల క్రతువు ముగియడంతో రెవెన్యూ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. గత సెప్టెంబర్‌లో ఎన్నికలకు నగారా మోగడమే తరువాయి.. సొంత జిల్లాలో పనిచేస్తున్న, ఒకే జిల్లాలో మూడేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నవారికి ప్రభుత్వం స్థానచలనం కలిగించింది. ఎన్నికల్లో ప్రత్యక్షంగా ప్రమేయం ఉన్న అధికారులను బదిలీ చేయాలని ఈసీ స్పష్టం చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 285 మంది తహసీల్దార్లు, 75 మంది ఆర్డీవోలను ఇతర జిల్లాల్లో నియమించింది. గతేడాది చివరలో శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటికీ, వెంటనే గ్రామ సర్పంచ్, లోక్‌సభ, తాజాగా పరిషత్ ఎన్నికలు రావడంతో బదిలీలు చేయడానికి ఎన్నికల కోడ్ అడ్డు వచ్చింది. కాగా, శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎంపికతో ఎన్నికల కోడ్‌కు తెరపడింది. దీంతో 9 నెలలుగా వేరే జిల్లాల్లో పనిచేస్తున్న అధికారుల్లో ఆశలు చిగురించాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి పాత జిల్లాలకు వస్తామనే ఉద్దేశంతో తహసీల్దార్లు/ఆర్డీవోలు కుటుంబాలను బదిలీ ప్రాంతాలకు షిఫ్ట్ చేయలేదు.

విద్యాసంస్థలు పునఃప్రారంభం కానుండడంతో..

ఇన్నాళ్లు కుటుంబసభ్యులకు దూరంగా ఉన్నా.. ఎన్నికల అనంతరం తిరిగి పూర్వపు జిల్లాకు వస్తామనే ధీమా తహసీల్దార్లలో కనిపించేది. అయితే, ఒక ట్రెండు రోజుల్లో విద్యాసంస్థలు పునఃప్రారంభం కానుండడం.. బదిలీలపై ప్రభుత్వం ఎటూ తేల్చకపోవడం అధికారులను కలవరానికి గురిచేస్తోంది. తిరిగి పాత జిల్లాలకు పంపుతారా? ప్రస్తుతం ఉన్న చోటే కొనసాగిస్తారా? అనే దానిపై స్పష్టత ఇవ్వకపోవడంతో కుటుంబాలను షిఫ్ట్ చేసే అంశంపై మీమాంసలో పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 2017లో సాధారణ బదిలీలపై నిషేధం సడలించినా.. అప్పట్లో భూ రికార్డుల ప్రక్షాళన సాగడంతో రెవెన్యూ యంత్రాంగాన్ని బదిలీల నుంచి మినహాయించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ విభాగాలు మినహా ఇతర శాఖల ఉద్యోగులకు స్థానచలనం కలిగించింది. దీంతో గత కొన్నేళ్లుగా బదిలీలకు నోచుకోని రెవెన్యూ ఉద్యోగులు.. సాధారణ బదిలీలపై కూడా ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతున్నారు. ఎన్నికల సందర్భంగా దూర ప్రాంతాలకు బదిలీ చేసిన తహసీల్దార్లు/ఆర్డీఓలను తక్షణమే పాత జిల్లాలకు పంపాలని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, సాధారణ బదిలీలపైనా నిషేధం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు తిరిగి ప్రారంభిస్తున్నందున.. ప్రభుత్వం తక్షణమే దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.

90 వేల లోపే ఇంజనీరింగ్ సీట్లు!

- లెక్కలు వేస్తున్న యూనివర్సిటీలు
- ఏఐసీటీఈ అనుమతి 1,08,175 సీట్లకే

సాక్షి, హైదరాబాద్

రాష్ట్రంలో ఈసారి ఇంజనీరింగ్ సీట్లు మరింతగా తగ్గిపోనున్నాయి. గతేడాది అనుబంధ గుర్తింపు ఇచ్చిన సీట్ల కంటే ఈసారి 5 వేలకు పైగా సీట్లు తగ్గిపోయే పరిస్థితి నెలకొంది. గతేడాది రాష్ట్రంలోని 228 ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,14,247 సీట్ల భర్తీకి ఏఐసీటీఈ గుర్తింపు ఇచ్చింది. అయితే రాష్ట్రంలోని యూనివర్సిటీలు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఫ్యాకల్టీ, వసతులను బట్టి 198 కాలేజీల్లో 95,235 సీట్లకే అనుబంధ గుర్తింపును ఇచ్చాయి. ఇక ఈ విద్యా సంవత్సరంలో ఏఐసీటీఈ రాష్ట్రంలో 214 ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,08,175 సీట్లకు గుర్తింపు ఇవ్వగా.. యూనివర్సిటీలు దాదాపు 180 కాలేజీల్లో 90 వేల లోపు సీట్లలో భర్తీకే అనుబంధ గుర్తింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కొన్ని కాలేజీల్లో ప్రవేశాలు లేక కొన్ని కోర్సులను రద్దు చేసుకోగా, కొన్ని కాలేజీలు పూర్తిగా మూసివేతకు దరఖాస్తు చేసుకున్నాయి. మరోవైపు కొన్ని కాలేజీల్లో లోపాల కారణంగా యూనివర్సిటీలు సీట్లను తగ్గిస్తున్నట్లు తెలిసింది. దీంతో గతేడాది కంటే ఈసారి 5 వేలకు పైగా సీట్లు తగ్గిపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే యూనివర్సిటీలు ప్రారంభించిన కాలేజీ వారీగా అనుబంధ గుర్తింపు జారీ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. దీంతో యూనివర్సిటీల పరిధిలో మొత్తంగా ఎన్ని కాలేజీల్లో ఎన్ని సీట్లలో ప్రవేశాలకు అనుబంధ గుర్తింపు ఇచ్చామన్న లెక్కలు సిద్ధం చేస్తున్నాయి. మరోవైపు ఏఐసీటీఈ గుర్తింపు ఇచ్చిన కాలేజీలు, సీట్ల వివరాలను సాంకేతిక విద్యాశాఖ గురువారం ప్రకటించింది. అయితే అందులో ఎన్ని కాలేజీలు, ఎన్ని సీట్లలో ప్రవేశాలకు యూనివర్సిటీలు అనుబంధ గుర్తింపు ఇస్తాయనేది తేలాల్సి ఉంది.

వెబ్‌సైట్‌లో గతేడాది ర్యాంకుల వివరాలు..

గతేడాది ఇంజనీరింగ్ కాలేజీల్లో ఏ ర్యాంకుల వారికి ఏయే కాలేజీల్లో సీట్లు వచ్చాయన్న వివరాలను తమ వెబ్‌సైట్‌లో(http://www.sbtet.telangana.gov. in) అందుబాటులో ఉంచినట్లు ప్రవేశాల క్యాంపు అధికారి బి.శ్రీనివాస్ తెలిపారు. 2018 సంవత్సరానికి సంబంధించి ఎంసెట్‌తోపాటు ఐసెట్ ప్రవేశాల ర్యాంకుల వివరాలను కాలేజీల వారీగా అందులో పొందుపరిచినట్లు వెల్లడించారు.

ఏఐసీటీఈ ఇచ్చిన అనుమతుల వివరాలు..

కేటగిరీ	కాలేజీలు	సీట్లు
ఇంజనీరింగ్	214	1,08,175
బీఫార్మసీ	127	10,942
ఎంబీఏ	322	41,169
ఎంసీఏ	49	3,391
ఫార్మ్-డీ	60	1,770

మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వండి

రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పాలకవర్గాల గడువు ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించే అంశంపై ప్రభుత్వం వైఖరి తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. వచ్చే నెల రెండో తేదీతో వాటి పాలక వర్గాల గడువు ముగుస్తుందని రాజ్యాంగంలోని 243(3) అధికరణ ప్రకారం ఐదేళ్ల పాలకవర్గం ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంటూ దాఖలైన వ్యాజ్యాన్ని శుక్రవారం హైకోర్టు విచారించింది. ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి చర్యలు చేపట్టలేదని పేర్కొంటూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె.శ్రీనివాస్ గౌడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారించింది. ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. నవీన్ రావు ఆదేశించారు. జూలై 2 వ తేదీ నాటికి 53 మున్సిపాలిటీలు, మూడు నగర పాలక సంస్థల పాలకవర్గాల గడువు పూర్తి అవుతుందని, ఈలోగా ఎన్నికలు నిర్వహించాలన్న చట్టాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వ వైఖరి లేదని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మేష్ జైశ్వాల్ వాదించారు. జనాభా నిష్పత్తి ప్రకారం మున్సిపల్ వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి కీలక చర్యలు ప్రభుత్వం తీసుకోకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. మున్సిపల్ చట్టంలో సంస్కరణల పేరుతో సవరణల్ని తీసుకువస్తామనే నెపంతో ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేయాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోందన్నారు. వెంటనే వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇదే తరహా వ్యాజ్యాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) దాఖలు చేసిందని, అది కూడా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట విచారణలో ఉందని ఎస్ఈసీ తరపు న్యాయవాది విద్యాసాగర్ న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. దాంతో రెండు రిట్ పిటిషన్లను కలిపి విచారణకు నివేదించాలని హైకోర్టు రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలంటే ప్రభుత్వం వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఏడాది మార్చి 14, మే 4 తేదీల్లో లేఖలు రాసినా ఫలితం లేకపోవడంతో ఎస్ఈసీ కూడా గతంలో హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును గత నెల 31న విచారించిన హైకోర్టు ధర్మాసనం.. మున్సిపల్ శాఖ వైఖరి తెలియజేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.

'నిఫా'పై కేంద్రం అప్రమత్తం

- కేరళలో వెలుగు చూడటంతో రాష్ట్రానికి పలు సూచనలు
- రాష్ట్రంలో గతేడాది ఒక అనుమానిత కేసు నమోదుతో ఆందోళన
- తలనొప్పి, అధిక జ్వరం, వాంతులు, కష్టంగా శ్వాస తీసుకోవడం లక్షణాలు
- రోగులను, పశువులను తాకిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి
- పాడుబడిన బావుల్లోకి వెళ్లకుండా చూడాలని ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: ప్రమాదకరమైన నిఫా వైరస్‌పై కేంద్ర ప్రభుత్వం తెలంగాణను అప్రమత్తం చేసింది. ఇటీవల కేరళలో నిఫా వైరస్ సోకడం, పలు అనుమానిత కేసులు నమోదు కావడంతో జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సమీప రాష్ట్రం కావడం, అనేక మంది కేరళకు వేసవి సెలవులకు వెళ్లిరావడంతో నిఫా వైరస్ విస్తరణకు అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ విషయంపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసింది. నిఫా వైరస్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? దాని విస్తరణను ఎలా అడ్డుకోవాలి? లక్షణాలేంటి? తదితర అంశాలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చింది. ఆరు పేజీల సలహాలు, సూచనల సారాంశాన్ని ఆ శాఖ వర్గాలు ప్రజల అవగాహన నిమిత్తం వెల్లడించాయి. అలాగే జిల్లాల్లో వైద్యాధికారులకు కూడా అంతర్గత ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. మరోవైపు ఎక్కడైనా అనుమానిత కేసులుంటే వెంటనే సంబంధిత ప్రాంతాన్ని, ప్రజలను అప్రమత్తం చేయాలని కేంద్రం రాష్ట్రానికి సూచించింది. అవసరమైతే విమానాశ్రయంలో స్క్రీనింగ్ ఏర్పాటు చేసి కేరళ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి వచ్చే వారిని కూడా పరీక్షించాలన్న అభిప్రాయాన్ని సీనియర్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

గబ్బిలాలు, పందులు, కుక్కల నుంచి..

కర్ణాటకలో నిఫా వైరస్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళలో 23 ఏళ్ల వ్యక్తికి సోకింది. మరో 300 నిఫా అనుమానిత కేసులు ఆ రాష్ట్రంలో నమోదయ్యాయి. వారిని అక్కడ ప్రత్యేకమైన వైద్యుల పరిశీలనలో ఉంచారు. దక్షిణ భారతదేశంలో ఈ రెండు కీలకమైన రాష్ట్రాల్లో నిఫా వైరస్ అనుమానిత కేసులు వెలుగు చూడటంతో ఆయా ప్రాంతాలకు పర్యాటకులుగా వెళ్లొచ్చిన వారిలో ఏమైనా లక్షణాలు ఉంటాయా అనే అనుమానాలను రాష్ట్ర వైద్యాధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. నిఫా వైరస్ గబ్బిలాలు, పందులు, కుక్కలు, గుర్రాలు తదితరమైన వాటికి ముందుగా సోకుతుంది. వాటిద్వారా మనుషులకు విస్తరిస్తుందని కేంద్రం వివరించింది. మనుషులకు సోకిన తర్వాత పరిస్థితి మరింత విషమించే అవకాశముంది. నిఫా వైరస్ సోకిన గబ్బిలాలు, పందులు, మనుషుల నుంచి ఇతరులకు విస్తరిస్తుంది. వాటితో అత్యంత దగ్గరగా ఉంటే సులువుగా సోకుతుంది. అలాగే గబ్బిలాలు, ఇతరత్రా పక్షులు తిన్న పళ్లను చాలా మంది తింటుంటారు. అది అత్యంత ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొన్ని రకాల పక్షులు కల్లును కూడా తాగుతాయి. ఈ రకంగా నిఫా వైరస్ సోకే ప్రమాదముంది. నిఫా వైరస్‌తో లేక అనుమానిత లక్షణాలతో చనిపోయిన వ్యక్తుల భౌతిక కాయానికి కూడా అత్యంత జాగ్రత్తల నడుమ దహన ప్రక్రియ జరపాలి. కుటుంబసభ్యులు ఎలాంటి భావోద్వేగాలకు లోనుకాకుండా చూసుకోవాలి. భౌతిక కాయాన్ని తాకకూడదు. లేకుంటే వారికి కూడా నిఫా వైరస్ సోకే ప్రమాదం ఉంటుంది. అనారోగ్యంతో ఉన్న పందుల కణాలు మనుషులకు తాకితే కూడా నిఫా సోకే ప్రమాదం ఉంది. నిఫా వైరస్ సోకిన వారికి వైద్యం అందించడంలో ఆరోగ్య కార్యకర్తలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోకుంటే వారికి కూడా సోకే ప్రమాదముంది.

బ్రెయిన్ ఫీవర్ ప్రధాన లక్షణం..

నిఫా వైరస్ సోకిన వారికి బ్రెయిన్ ఫీవర్ వస్తుంది. దీంతోపాటు మరికొన్ని లక్షణాలను కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. వీటిలో అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు, దగ్గు, శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం, మనిషి ప్రవర్తనలో విచిత్రమైన మార్పులు సంభవించడం వంటివి ఉన్నాయి.

కొన్ని ముఖ్యమైన సంఘటనలు..

- 2001లో పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురిలో నిఫా వైరస్ భారీ ఎత్తున ప్రజలకు సోకింది. మూడు సార్లు మహమ్మారిలా సోకింది. అలాగే అదే రాష్ట్రం నదియాలో 2007లో నిఫా వైరస్ సోకింది.
- 2018లో కేరళలోని కోజికోడ్, మలప్పురంలలో నిఫా వైరస్ వెలుగుచూసింది.
- 2018లో తెలంగాణలోనూ ఒక అను

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం
ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు
జ్యేష్ఠ మాసం, తిథి శు.సప్తమి రా.2.25 వరకు, తదుపరి అష్టమి
నక్షత్రం మఖ సా.5.59 వరకు
తదుపరి పుబ్బ, వర్జ్యం రా. 1.24 నుంచి 2.54 వరకు, దుర్ముహూర్తం సా.4.41 నుంచి 5.33 వరకు, అమృతఘడియలు... ప.3.44 నుంచి 4.45 వరకు.

సూర్యోదయం : 5.28
సూర్యాస్తమయం : 6.26
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సోనియా గాంధీ (యూపీఏ)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

డ్రాయింగ్ రూమ్‌లో నేను, నా బుక్స్ ఉన్నాం. నవ్వుకున్నాను. వచ్చి వెళ్లిన వాళ్లలో ఒకరు అడిగిన మాట గుర్తొచ్చి మళ్లీ వచ్చిన నవ్వు అది!

"మీకెలా కుదురుతుంది సోనియాజీ ఇన్ని బుక్స్ చదవడానికి" అని ఆయన ప్రశ్న. "అవన్నీ భారత పార్లమెంటు సంప్రదాయాలను తెలియజెప్పే పుస్తకాలు. ఎన్నిసార్లు చదివినా మళ్లీ మళ్లీ చదివించే ఆకర్షణ శక్తి ఏదో ఆ పుస్తకాల్లో ఉంది" అన్నాను.

"గ్రేట్ సోనియాజీ.. పార్లమెంట్ సెషన్స్‌లో మీరెప్పుడూ పార్లమెంటు సంప్రదాయాలను గౌరవిస్తూ కనిపించేవారు. ఒక ఎంపీకి ఇదెలా సాధ్యమా అని మిమ్మల్ని చూసి ఆశ్చర్యపడుతుండేవాడిని. మీరు కనుక అనుమతిస్తే, మీ బుక్ ర్యాక్ లోంచి ఎంపిక చేసిన ఒక పుస్తకాన్ని పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందే ఎంపీలందరి చేతా చదివించాలన్న ఆలోచన నాలో కలుగుతోంది" అన్నారు ఆయన!

నవ్వాను. "మీరు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అని గుర్తుంది. కానీ మీరు పేరును మాత్రం ఎంత ప్రయత్నించీ గుర్తుచేసుకోలేక పోతున్నాను. బహుశా మీ పేరు కూడా 'పి' తోనే స్టార్ అవుతుంది కదా!" అన్నాను.

ఆయనా నవ్వారు. "చక్కగా గుర్తు పెట్టుకున్నారు సోనియాజీ. 'పి'తోనే మొదలౌతుంది నా పేరు! ప్రహ్లాద్ జోషి" అన్నారు. ఆయనతో పాటు వచ్చిన మరో ఇద్దరు పేర్లను కూడా ఆయనే చెప్పేశారు.

"కానీ జోషీజీ.. పార్లమెంటులో మొత్తం మీవాళ్లే ఉన్నప్పుడు.. భారత పార్లమెంటు సంప్రదాయాల గురించి వివరించే పుస్తకం ఒకటి మీకు అవసరం అవుతుందని నేను అనుకోవడం లేదు" అన్నాను. ఆ మాటకు జోషీ నొచ్చుకున్నట్లుగా కనిపించాడు.

"పార్లమెంటులో మా జనాభానే ఎక్కువ కాబట్టి పార్లమెంటు సంప్రదాయాలను పాటించే అవసరం మాకేమిటని మీరు భావిస్తున్నట్లుగా ఉంది సోనియాజీ. కానీ మీరు పాటిస్తున్న పార్లమెంటు విలువల్నే మేమూ పాటించాలని అనుకుంటున్నాం కనుక.. అందుకోసం మీ ర్యాక్‌లోని పుస్తకాలలో ఒక పుస్తకాన్నయినా మేము చదవాలనుకోవడంలో తప్పేముంది?" అన్నారు జోషి.

ఆయనింకా నొచ్చుకునే మూడ్‌లోనే ఉన్నారు!

"జోషీజీ... 'పార్లమెంటులో అంతా మీరే ఉన్నప్పుడు' అని నేను అనడంలోని నా ఉద్దేశాన్ని మీరు వేరేలా అర్థం చేసుకున్నట్లుంది. చూడండి. నన్నొక్కర్ని కలిసేందుకు మీరు ముగ్గురు వచ్చారు. ఎంత చక్కటి పార్లమెంటరీ సంప్రదాయం! లోక్‌సభలో మేం గుప్పెడు మంది ఎంపీలం లేకపోయినా, 'సోనియాజీ.. సభ సజావుగా సాగేందుకు మీ సహకారం అవసరం' అంటూ వచ్చారు. అదెంత గొప్ప పార్లమెంటరీ సంప్రదాయం! అందుకే అంటున్నాను. మీవాళ్లెవరికీ పుస్తకాలు అవసరం లేదని. ఎందుకంటే జోషీజీ.. మీరంతా ఎవరికి వాళ్లు ఒక్కో పార్లమెంటరీ సంప్రదాయాల పుస్తకం" అన్నాను.

జోషీ ముఖం వెలిగిపోయింది.

"జూన్ పదిహేడు నుంచి సోనియాజీ.. మన సమావేశాలు" అని చెప్పి ముగ్గురూ వెళ్లిపోయారు.

వెళ్లిపోయాక, కళ్లు మూసుకుని ఆలోచిస్తోంటే ఇప్పుడనిపిస్తోంది. ఏదైనా ఎంపిక చేయబడిన ఒక పుస్తకం వాళ్లకు ఎంతైనా అవసరం ఉందని! కనీసం మాట మాత్రంగానైనా ఒక్కరూ అడగలేదు.. 'రాహుల్ బాబు ఎక్కడ? ఇంట్లో కనిపించడం లేదు' అని.

లేచి, ర్యాక్ వైపు వెళుతుంటే వయనాడ్ నుంచి రాహుల్ ఫోన్.

"మమ్మీ.. వీళ్లంతా నేను కావాలి.. నేను కావాలి అంటున్నారు. ఇక్కడే ఉండిపోయేదా?" అని అడుగుతున్నాడు!!

వడివడి అడుగులు!

కె. రామచంద్రమూర్తి

రహస్య మంతనాలు లేవు. సుదీర్ఘమైన సమాలోచనలు లేవు. వీడియో కాన్ఫరెన్స్‌లు లేవు. ఊహాగానాలు లేవు. శషభిషలు లేవు. ఒత్తిళ్ళు లేవు. ముందుకూ, వెనక్కూ లాగడాలు లేవు. చివరి క్షణంలో నిర్ణయాలు మార్చడాలూ, పేర్లు చేర్చడాలూ, తొలగించడాలూ లేవు. సస్పెన్స్ అసలే లేదు. ఎన్నికలలో అభ్యర్థులను ఖరారు చేయడం, మంత్రివర్గంలో సభ్యులను నిర్ణయించడం, వారికి శాఖలు కేటాయించడం ఇంత తేలికా? అని ఆశ్చర్యబోయే విధంగా పనులు కంప్యూటర్‌లో ప్రోగ్రామింగ్ చేసినట్టు సాఫీగా, చకచకా జరిగిపోవడం పరిశీలకులకు విస్తుగొలుపుతున్నది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన క్షణం నుంచి అనేక కీలకమైన నిర్ణయాలు అలవోకగా తీసుకుంటున్న తీరు ఇది వరకు ఎన్నడూ కనలేదు. వినలేదు. స్వభావ రీత్యా జగన్ ఆలోచనా విధానం సరళంగా, సూటిగా ఉండటం వల్ల అనాయాసంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని భావించాలి. నవ్యాంధ్ర ప్రభుత్వ పగ్గాలు చేతపట్టినప్పటి నుంచి ముఖ్యమైన స్థానాలలో అధికారులను నియమించడం, వారికి తగిన బాధ్యతలు అప్పగించడం మొదలుకొని మంత్రులను నియమించి వారికి సముచితమైన శాఖలు అప్పగించడం వరకూ జరిగిన పరిణామాలను పరిశీలిస్తే పూసల్లో దారంలాగా ఒక విధానం గోచరిస్తుంది. జగన్ నిర్ణయాలపైన ప్రభావం చూపే మూడు అంశాలు గమనించవచ్చు. ఒకటి– ప్రజాస్వామ్య స్ఫూర్తి. రెండు– సామాజిక న్యాయ సూత్రం. మూడు– విధేయత.

భాగస్వామ్యస్ఫూర్తి

ప్రజాస్వామ్యం సార్థకం కావాలంటే ప్రజలందరికీ తగిన ప్రాతినిధ్యం, భాగస్వామ్యం ఉన్నదనే అనుభూతి కలగాలి. అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ గెటిస్‌బర్గ్ ప్రసంగంలో ప్రజాస్వామ్యాన్ని 'ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల యొక్క పరిపాలనా వ్యవస్థ (గవర్నమెంట్ ఆఫ్ ద పీపుల్, బై ద పీపుల్, ఫర్ ద పీపుల్)'గా అభివర్ణించడంలోని ఆంతర్యం ఇదే. ఈ అంతరార్థాన్ని జగన్ గ్రహించడమే కాకుండా సాధ్యమైనంత మేరకు అమలు పరచాలనే పట్టుదలతో ఉన్నట్టు కనిపిస్తున్నారు. ఐదుగురు ఉప ముఖ్యమంత్రులు ఉంటారని శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించినప్పుడు జాతీయ స్థాయి ఇంగ్లీషు చానళ్ళు విశేషవార్తగా ప్రసారం చేశాయి. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ మంత్రిమండలిలో వల్లభ్‌భాయ్ పటేల్ ఉపప్రధానిగా ఉండేవారు. చివరి ఉపప్రధాని లాల్‌కృష్ణ అడ్వాణీ. మన్మోహన్‌సింగ్‌కూ, నరేంద్ర మోదీకీ ఉపప్రధానులు లేరు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసి 1956లో ఆంధ్రప్రదేశ్‌ని ఏర్పాటు చేసినప్పుడు పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రాంతానికి చెందిన నాయకుడు ముఖ్యమంత్రి పదవిలో ఉంటే తెలంగాణకు చెందిన నాయకుడు ఉపముఖ్యమంత్రిగా ఉండాలని నియమం పెట్టుకున్నారు. ఎందుకు? తెలంగాణ ప్రజలకు కూడా తమ ప్రతినిధి ఉన్నత, నిర్ణాయక స్థాయిలో ఉన్నారనే ఒక భాగస్వామ్య భావన కలుగుతుంది. ఈ సూక్ష్మం అర్థం చేసుకోకుండా ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి ఉపముఖ్యమంత్రిని ఆరో వేలుతో పోల్చి అపహాస్యం చేశారు. ఉప ముఖ్యమంత్రిని నియమిస్తే ముఖ్యమంత్రిగా తన అధికారానికి భంగం వాటిల్లుతుందని అపార్థం చేసుకొని ఆదిలోనే హంసపాదు అన్నట్టు తెలంగాణ ప్రజల మనస్సులో అనుమాన బీజాలు తొలినాళ్ళలోనే నాటారు. బిహార్‌లో జేడీ(యు) అధినేత నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రి. బీజేపీ నాయకుడు సుశీల్ కుమార్ మోదీ ఉపముఖ్యమంత్రి. నవ్యాంధ్ర తొలి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రులుగా బీసీ నాయకుడు కేఈ కృష్ణమూర్తి, కాపు నేత నిమ్మకాయల చినరాజప్ప ఉన్నారు. వీరిలో ఒకరు రాయలసీమలోని కర్నూలుకు చెందినవారైతే మరొకరు కోస్తాంధ్రలోని తూర్పుగోదావరి జిల్లా నాయకులు. తెలంగాణ తొలి ప్రభుత్వంలో దళిత ఉపముఖ్యమంత్రిగా మొదట రాజయ్య, అనంతరం శ్రీహరి ఉండేవారు. ముస్లింల ప్రతినిధిగా మహమ్మద్ మహమూద్ అలీ పని చేశారు రెండో ప్రభుత్వంలో శ్రీహరి లేరు. అలీ ఉన్నారు కానీ ఉపముఖ్యమంత్రి హోదా లేదు. ఒక్కో సామాజికవర్గానికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వడం ద్వారా సదరు సామాజిక వర్గానికి ప్రభుత్వంలో పాల్గొంటున్నామనే భరోసా ఇచ్చినట్టు అవుతుందనీ, ఇతర సామాజికవర్గాలతో సమానంగా ఆ సామాజికవర్గాలను కూడా పరిగణించి గౌరవించినట్టు అవుతుందనీ జగన్ భావించి ఉంటారు. అందుకే దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా బీసీలకూ (పిల్లి సుభాష్ చంద్రబోస్), దళితులకూ (కళత్తూరు నారాయణస్వామి), ఆదివాసీలకూ (పాముల పుష్పశ్రీవాణి), ముస్లింలకూ (అంజద్ బాషా), కాపులకూ (ఆళ్ళ నాని) ఉపముఖ్యమంత్రి పద

వులు కేటాయించాలన్న అసాధారణమైన నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా ఒక మహిళకు హోంశాఖ కేటాయించడంలో తండ్రి వైఎస్‌ను ఆదర్శంగా తీసుకున్నారు. సబితా ఇంద్రారెడ్డికి వైఎస్ హోంశాఖ అప్పగించినప్పుడు అందరూ ఆశ్చర్యపోయినారు. ఆ తర్వాత ప్రజలను చకితులను చేసిన నాయకుడు నరేంద్రమోదీ. నిర్మలాసీతారామన్‌కు రక్షణ శాఖ, తాజాగా ఆర్థిక శాఖ కేటాయించి ముఖ్యమైన శాఖలపైన పురుషాధిక్యాన్ని అంతం చేశారు. మేకతోటి సుచరితకు హోంశాఖ ఇవ్వడం ఒక ప్రయోగం. సుచరిత సబిత లాగా అగ్రవర్ణానికి చెందిన ఆడపడుచు కాదు. దళిత మహిళ. అణగారిన వర్గాల ప్రతినిధులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించి ఆయా సామాజికవర్గాలలో సమర్థులైన నాయకులు ఎదిగి రావడానికి అవకాశం కల్పించడం దార్శనికుల లక్షణం. అత్యధిక స్థానాలు గెలుచుకున్న రెడ్లతో సమానంగా కాపులకు కూడా నాలుగు స్థానాలు కల్పించడం విశేషం. బీసీలలో చేర్చవలసిందిగా కొంత కాలంగా ఉద్యమం చేస్తున్న కాపు నాయకులను అస్తిత్వ సమస్య వెంటాడుతూ వస్తున్నది. ఉపముఖ్యమంత్రి పదవి కొనసాగించడం వల్ల వారిలో భద్రతాభావం పెరుగవచ్చు. పాతికమంది మంత్రులలో ఎనిమిది మంది వెనుకబడిన కులాల వారూ, అయిదుగురు దళితులూ ఉండటం (దామాషా లెక్కన చూస్తే) తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే ప్రథమం. శాఖల కేటాయింపులో కూడా అగ్రవర్ణాలవారి కంటే వెనుకబడిన కులాలకు చెందినవారికీ, దళితులకూ, ఆదివాసీ మహిళకూ ప్రాధాన్యం ఇవ్వడం విశేషం. మంత్రివర్గంలో సామాజిక సమీకరణాలను బడుగువర్గాలకు సానుకూలంగా ఇంత పకడ్బందీగా ఎవ్వరూ సాధించలేక పోయారు. దీన్నంతటినీ చారిత్రక సందర్భంగా పరిగణించాలి.

విధేయులకే అందలం

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని ధిక్కరించి పార్టీ నుంచి నిష్క్రమించి కొత్త కుంపటి పెట్టుకున్న పరీక్షా సమయంలో తనకు తోడుగా నిలిచి, తనతోపాటు నడిచిన నాయకుల పట్ల విశ్వాసం ఉంచి వారికి మంత్రి పదవులు ఇవ్వడం మరో విశేషం. తనను నమ్మినవారికి ఉపకారం చేయడం ఫక్తు వైఎస్ తరహా రాజకీయం. అందుకే వైఎస్ పట్ల రాజకీయవాదులకే కాకుండా రాజకీయాలతో సంబంధంలేని అనేకమందికీ వల్లమాలిన అభిమానం. సోనియాతో విభేదించి జగన్ కొత్త పార్టీ పెట్టుకున్నప్పుడు మంత్రి పదవులను బేఖాతరు చేసి కాంగ్రెస్ నుంచి వైదొలగిన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్. బాలినేని ఎంఎల్‌ఏగా గెలిచి మంత్రిపదవి అందుకున్నారు. బోస్ వైఎస్ఆర్‌సీపీ టిక్కెట్టుపైన 2012, 2014, 2019లో పోటీ చేసి ఓడిపోయారు. 2014 పరాజయం తర్వాత ఎంఎల్‌సీగా ఎన్నికైనారు. మోపిదేవి వెంకటరమణారావు మంత్రి పదవి కోల్పోయి జైలులో కొంతకాలం ఉన్నారు. వైఎస్ కుటుంబానికి పరమ విధేయుడు. రేపల్లె నియోజకవర్గంలో ఓడిపోయినప్పటికీ మత్స్యకారుల ప్రతినిధిగా మంత్రివర్గంలో చోటు దక్కింది. మంత్రిగా, వక్తగా ధర్మాన ప్రసాదరావు ప్రసిద్ధుడు. వైఎస్ మంత్రివర్గంలో ముఖ్యుడు. జగన్‌తో పాటు ప్రసాదరావు కాంగ్రెస్‌ని వీడి రాలేదు. కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో కొనసాగారు. ఆయన సోదరుడు ధర్మాన కృష్ణదాస్ మాత్రం కాంగ్రెస్ నుంచి వైదొలిగి వైఎస్ఆర్‌సీపీలో చేరిపోయారు. ఈ సారి ఎన్నికలలో సోదరులు ఇద్దరూ గెలుపొందారు. కానీ మంత్రిపదవి ప్రసాదరావును కాకుండా కృష్ణదాస్‌ను వరించింది. సుచరిత కూడా జగన్ బాటలో నడిచి ఉపఎన్నిక ఎదుర్కొన్నారు. నెల్లూరు లోక్‌సభ స్థానాన్ని వదులుకొని కాంగ్రెస్‌కి బైబై చెప్పి వైఎస్ఆర్‌సీపీలో చేరిన మేకపాటి రాజమోహనరెడ్డి ఉపఎన్నికలోనూ, 2014లోనూ గెలిచారు. ఈ సారి ఎన్నికలలో పోటీ చేయలేదు. ఆయన కుమారుడు గౌతమ్‌రెడ్డిని జగన్ పరిశ్రమల మంత్రి చేశారు. ఇరిగేషన్ వంటి అత్యంత ప్రధానమైన శాఖ పొందిన అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు సిటీలో నారాయణను ఓడించిన ధీరుడు. అనిల్ కుమార్, పుష్పశ్రీవాణి, ఆదిమూలం సురేష్, కొడాలినానీ, అంజద్‌బాషా, గుమ్మ నూరు జయరాం, కళత్తూరు నారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వంటి శాసన సభ్యులు 2014లో కూడా గెలిచి టీడీపీ ప్రలోభాలకు లొంగకుండా జగన్‌తో పాటు నడిచిన విధేయులు. అందుకే మంత్రి పదవులు దక్కాయి. చిత్తూరు జిల్లాలో మొత్తం 13 స్థానాలు గెలిపించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మంత్రి పదవీ, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డికి లోక్‌సభలో వైఎస్ఆర్‌సీపీ నాయకత్వం అప్పగించారు. తనతోపాటు జైలు జీవితం, ఇతర కష్టాలూ, నష్టాలూ సమానంగా పంచుకున్న విజయసాయిరెడ్డికి పార్లమెంటరీపార్టీ నేతగా సముచిత స్థానం కల్పించారు. స్పీకర్‌గా ఎన్నిక కాబోతున్న తమ్మినేని సీతారాం బీసీ. ఆయన శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నుంచి ఐదు విడతలుగా శాసన సభకు ఎన్నికైనారు. గతంలో మంత్రిగా పనిచేశారు. మొదటి నుంచి వైఎస్ఆర్‌సీపీని అంటిపెట్టుకొని ఉన్న నాయకుడు.

నిజాయితీపరులైన అధికారుల ఎంపిక

మంత్రుల ప్రమాణం కంటే ముందు అనేకమంది ఉన్నతాధికారులను బదిలీ చేశారు. ఈ నియామకాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ సలహాదారు అజయ్‌కల్లం సూచనల మేరకు జరిగాయి. నిజాయితీపరులుగా, సమర్థులుగా, సేవాతత్పరులుగా పేరు తెచ్చుకున్న అధికారులనే కీలకమైన పదవులలో నియమించారు. ఎన్నికల ప్రచారంలో, ప్రణాళికలో వాగ్దానం చేసినట్టు ఆశావర్కర్ల జీతం మూడు వేల నుంచి పదివేలకు పెంచే ఉత్తర్వుపైన శనివారంనాడు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న వెంటనే తొలి సంతకం చేశారు. ఉద్యోగులకు ఆందోళన కలిగిస్తున్న సీపీఎస్‌ను రద్దు చేయడానికి ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారు. తాత్కాలిక సహాయం (ఇంటీరియం రిలీఫ్) ఇచ్చేందుకు కూడా ఒప్పుకున్నారు. ఇంతవరకూ యువ ముఖ్యమంత్రి పని నల్లేరు మీద బండిలాగానే వేగంగా సాగింది. ఒకే విడతలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడం, ఒకే ఊపులో మంత్రి వర్గాన్ని పూర్తిగా నిర్మించడం, మంత్రులు ప్రమాణం చేసిన వెంటనే వారికి శాఖలు కేటాయించడం, మంత్రులు ప్రమాణం చేయడానికి ఒక రోజు ముందుగానే లెజిస్లేచర్‌పార్టీ సమావేశం నిర్వహించి తన మనసులోని మాట భావోద్వేగంగా చెప్పడం వంటి అనేక కొత్త పోకడలు కనిపించాయి. రెండున్నర సంవత్సరాల తర్వాత తొంభై శాతం మంది మంత్రులు వైదొలిగి వారి స్థానంలో కొత్తవారు వస్తారనేది మరో ప్రయోగం. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం విషయమై అధ్యయనం చేయడానికి ఆంజనేయరెడ్డి నాయకత్వంలో ఒక కమిటీని నియమించాలన్న నిర్ణయం ఆహ్వానించదగినదే. ఆయనకు లోగడ ఏపీఎస్ఆర్‌టీసీ ఎండీగా పని చేసిన అనుభవం ఉన్నది. ఇరిగేషన్ ప్రాజెక్టులలో అవినీతికి ఆస్కారం ఉన్నదనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం. టెండర్లను పిలవడంలో, ఖరారు చేయడంలో పారదర్శకత పాటించబోతున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అవసరమైన సందర్భాలలో రివర్స్ టెండరింగ్ ప్రక్రియను అమలు చేస్తామనీ, అవినీతికి ఆస్కారం లేకుండా సకల చర్యలూ తీసుకుంటామనీ చెప్పారు. అవినీతిలో కూరుకొని ఉన్న రాష్ట్ర పరిపాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళన చేయాలన్న సంకల్పం ఉదాత్తమైనదే. దానిని సాకారం చేయాలంటే నాయకత్వానికి దృఢదీక్ష ఉండటంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం సహకారం అవసరం. నైతిక విలువలకు పెద్దపీట వేసే ఉన్నతాధికారులూ, ముఖ్యమంత్రి ప్రకటించిన చర్యలతో సంతుష్టులైనట్టు కనిపిస్తున్న ప్రభుత్వోద్యోగులూ, రాజకీయ నాయకులూ ఏకోన్ముఖదీక్షతో కృషి చేసినప్పుడే నవశకోదయం సాధ్యం. ఇక నుంచీ ప్రతి అడుగూ ఆచితూచి వేయాలి. సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేయాలి. నిధులు కేటాయించగలగాలి. సంపద సృష్టించే వ్యవస్థను ఆవిష్కరించాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రయత్నానికి శ్రీకారం చుట్టాలి. వైఎస్‌కు లేని సౌలభ్యం జగన్‌కు ఉన్నది. వైఎస్‌కు కాంగ్రెస్ అధిష్ఠానదేవత నెత్తిపైన ఉండేది. జగన్‌ను ప్రశ్నించేవారు లేరు. అందుకే జాగ్రత్తగా అడుగులేయాలి.

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

విలువలు

"మోహన్‌దాస్ పాయ్‌గారూ.. మీకు ఉన్న, మీరు ఆచరిస్తున్న విలువలేంటో నేను తెలుసుకోవచ్చా? భారత రాజ్యాంగం పట్ల, దానికి ఉన్న ప్రజాస్వామిక, లౌకికవాద విలువల పట్ల మీకు గౌరవం ఉందా? పౌరులంతా సమానమేనని మీరు విశ్వసిస్తున్నారా? లేక మీరు ఇతరులకంటే ఎక్కువని భావిస్తున్నారా? కర్ణాటకలో అక్షయ పాత్ర పథకం విషయంలో అనైతికంగా దాడి చేశామని, అబద్ధాలు చెప్పామని అనడం అవాస్తవం"

– ఎన్.రామ్, సీనియర్ జర్నలిస్ట్

ప్లాస్టిక్

"ప్లాస్టిక్ బాటిల్స్ లేనప్పుడు మనమంతా నీళ్లు ఎలా తాగేవాళ్లం? ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లేనప్పుడు మన నేల, మన సముద్రాలు, మన శరీరాలు కలుషితం కాలేదా? ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ మార్కెటింగ్ రంగంలో అన్ని రకాలుగా ఉపయోగపడుతున్నాయి. ప్లాస్టిక్ బాటిల్స్ లేక పోవడాన్ని ఇప్పుడు ఊహించుకోలేం"

– శేఖర్ కపూర్, దర్శకుడు

కాలుష్యం

"నేడు ప్రపంచ సముద్ర దినోత్సవం. కాలుష్యం వల్ల సముద్రాలకు నేడు పెనుముప్పు పొంచి ఉంది. పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులను వాడటం, కాలుష్యకారకమైన ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించుకోవడం ద్వారా సముద్రాలను స్వచ్ఛంగా ఉంచుతామని నేడు మనమంతా ప్రమాణం చేద్దాం"

– మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ సీఎం

ఆల్ ద బెస్ట్

"మన క్రికెట్ బృందానికి అంతా మంచి జరగాలని కోరుకుంటున్నా. ఆస్ట్రేలియాతో మనం ప్రపంచకప్‌లో 12వసారి ఢీకొంటున్నాం. రెండు బృందాలు సమఉజ్జీగానే కనిపిస్తున్నయి. అయితే, మన స్పిన్నర్‌లు మంచి ఆటతీరు ప్రదర్శిస్తుండటం మనకు అనుకూల అంశం. నేడు మనం ఓ మంచి మ్యాచ్‌ను చూడబోతున్నాం"

– రాజీవ్ శుక్లా, ఐపీఎల్ మాజీ చైర్మన్

కోలుకోవాలి

"మిస్టర్ మోదీ, మీ మొదటి ఐదేళ్ల పాలనలో చాలా వినాశనకరమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారైనా సరైన ఆర్థికవేత్తల సలహాలు స్వీకరించి భారతదేశం ఆర్థికంగా కోలుకునే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నా. ఆసక్తికరమైన నినాదాలు, మీడియాను మేనేజ్ చేస్తే ఫలితం ఉండదు. మాకు ఉద్యోగాలు కావాలి, శాంతి కావాలి, న్యాయం కావాలి"

– దినేష్ గుండూరావు, కాంగ్రెస్ నేత

సైబీరియా చిగురిస్తుంది

చలి పులి చంపుకు తినే సైబీరియా ఎడారి మునుముందు పాడిపంటలతో, జనావాసాలతో కళకళ లాడే అవకాశమున్నదని ఒక పరిశోధన తేల్చింది. ఆసియా వైపు విస్తరించి ఉన్న రష్యా భూభాగంలోని ఈ ఎడారి ప్రాంతం 40,000 ఏళ్లక్రితం సరస్సులతో, నదులతో ఉండేదని చెబుతారు. అయితే వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా క్రమేపీ అది నివాసయోగ్యంకాని ప్రాంతంగా మారింది. అక్కడ వివిధ కాలాల్లో ఉంటున్న ఉష్ణోగ్రతలను, తేమను, హిమపాతం వంటివాటిని పరిగణనలోకి తీసుకుని విశ్లేషించి భవిష్యత్తు ఎలా ఉండబోతున్నదన్న అంచనాలు వేశారు. పలు రకాల సిమ్యులేషన్‌లను రూపొందించి ఆసియాలో విస్తరించి ఉన్న సైబీరియా సారవంతమైన భూమిగా మారబోతున్నదని వారు తేల్చారు. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల అక్కడ పంటలు పండటం సాధ్యమవుతుందని పరిశోధకులు అంచనా వేశారు. అయితే ప్రభుత్వాలు ఇందుకు తగినట్టుగా సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాలను రూపొందించుకోవాల్సి ఉంటుందని వారు వివరించారు. మౌలిక సదుపాయాలు బాగా విస్తరించిన ప్రాంతాల్లో, వ్యవసాయానికి అవసరమైన వనరుల్ని కల్పించిన ప్రాంతాల్లో మొదటగా జనాభా విస్తరిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఇందుకు విస్తారంగా పెట్టుబడులు అవసరమవుతాయని వివరించారు. ఆసియాలోని రష్యా భూభాగంలో అతి శీతల వాతావరణ పరిస్థితులుండటంతో ప్రస్తుతం అది ఆవాసయోగ్యంగా ఉండటం లేదు.

ఉగ్రరూపం దాలుస్తున్న వాయు కాలుష్యం

సందర్భం

డా. డి. నరసింహారెడ్డి

మన చుట్టూ కాలుష్యం పెరిగిపోతున్నది. ఒకప్పుడు, కేవలం పారిశ్రామిక ప్రాంతాలకే పరిమితం అయిన కాలుష్యం, అంతటా పాకిపోయింది. కాలుష్యం కేవలం ఒక వనరుకే పరిమితం కాకుండా, పంచ భూతాలు అన్నిటినీ కూడా కలుషితం అయినాయి. కాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నాల కంటే, మానవాళి ఒక సాంకేతిక విరుగుడుతో తమ జీవన విధానంలో మార్పులు లేకుండా పయనం సాగిస్తున్నది. ధ్వని, నీరు, భూమి, ఆకాశంతో పాటు వాయు కాలుష్యం పెరుగుతున్నది. భూమి ఉష్ణోగ్రత పెరగడానికి గల కారణాలలో వాయు కాలుష్యం పాత్ర గణనీయమైనది. అయినా, దాని పట్ల శ్రద్ధ లేకపోవడం స్పష్టం.

హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంట్లో జలుబు, దగ్గు, పడిశం రావడానికి గాలిలో ఉన్న దుమ్ము, ధూళితో పాటు వాహనాల నుంచి నత్రజని, కర్బన వాయువులు కారణం కాగా, ఈ మధ్య కాలంలో కేన్సర్ కూడా సాధారణం కావడానికి ప్రాణవాయువుతో పాటు మనం పీలుస్తున్న ఇతర కేన్సర్ కారక వాయువులు కూడా ఒక బలమైన కారణం. మునిసిపల్ చెత్తను ఎందరో అనేక రకాలుగా తగలబెడుతుంటారు. వీటిలో ఉండే ప్లాస్టిక్‌ను కాల్చేయడం వల్ల భయంకరమైన డైఆక్సిన్లు, ఫ్యురాన్లు ఉత్పన్నమై ప్రాణవాయువులో కలిసిపోయి ప్రాణాంతకంగా మారుతున్న పరిస్థితి ఉంది. పట్టణ పేదలు, మునిసిపల్ కార్మికులు, అవగాహన లేని పౌరులు, అధికారులు తదితరులు చెత్తను తగలపెట్టడంలో తమ వంతు పాత్రను పోషిస్తున్నారు. చివరకు, ప్రభుత్వం, మునిసిపల్ అధికారులు సైతం రోజూ వచ్చే టన్నుల కొద్దీ చెత్తను నిర్వహించలేక, తగలపెట్టడమే పరిష్కారంగా భావించి జవహర్ నగర్‌లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో వచ్చే విద్యుత్ కంటే, ఖర్చు అయ్యే విద్యుత్ ఎక్కువగా ఉంటుంది. ఆ ప్లాంట్ నుంచి రక రకాల విష వాయువులు వెలువడి ప్రజారోగ్యం మీద దీర్ఘకాల ప్రభావం పడుతుంది. చెత్త తయారు కాకుండా విధానాలు, ప్రక్రియల మీద దృష్టి పెట్టకుండా, 'సులువైన, ప్రమాదకరమైన పరిష్కారాలు చేపట్టడం శ్రేయస్కరం కాదు.

హైదరాబాదులో జరుగుతున్న ఈ తంతు తెలంగాణలో ఇతర పట్టణాలు, నగరాలు, పల్లెలకు కూడా పాకిం

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ ఆదివారం
9-6-2019

ఆ మూడూ ముఖ్యం
– సినిమా పేజీలో



గిరి గీసుకోలేదు

నేను స్టార్‌ని కాను

ఫోటో: శివ మల్లాల

ఇద్దరు పిల్లలకు తల్లి.
ఎవ్వరూ నమ్మరు. నిజమో? కాదో?
అయినా నమ్మించింది.
తరచూ ఇండస్ట్రీ గ్లామర్‌ను తెచ్చుకుని
దానికి నటన నేర్పిస్తుంది.
కానీ ఈ అమ్మాయిని చూడండి
నటనకు గ్లామర్ నేర్పించింది.
నటికి నటనే ఐశ్వర్యం అనిపించింది.

నటనకు గ్లామర్

వివిధ పాత్రల్లో ఇద్దరు పిల్లలకు తల్లిగా కూడా నటించి అందర్నీ మెప్పించిన ఐశ్వర్యా రాజేశ్‌తో 'సాక్షి' ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ.

రీల్ టు రియల్

'ఆస్కార్' ఎంత పని చేసింది!

జీవితమే ఒక సినిమా అంటుంటారు. ఒక్కోసారి జీవితం కూడా సినిమాలా సాగుతుంటుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్నేహ, సుమన్ అనే యువతుల జీవితాలు ఒక్క సినిమాతో మారిపోయాయి. మూడు నెలల క్రితం సెలబ్రిటీ స్టేటస్ అనుభవించిన ఈ ఇద్దరిని ఇప్పుడు పట్టించుకునేవారే కరువయ్యారు. సినీమాయాజాలం ఇదే కామోసు!

ఫ్లై (Fly) అనే స్వచ్ఛంద సంస్థ 2017లో కాథిఖేరా గ్రామంలో శానిటరీ ప్యాడ్ తయారీ యూనిట్ పెట్టింది. వీటి గురించి ఏమాత్రం అవగాహన లేని గ్రామస్తులు శానిటరీ ప్యాడ్స్ తయారీని వింతగా చూశారు. 28 ఏళ్ల సుమన్, 22 ఏళ్ల స్నేహ ధైర్యంగా ముందడుగు వేశారు. ఎవరేమన్నా పట్టించుకోకుండా ప్యాడ్స్ తయారీకి వెళ్లేవారు. ఈ ధైర్యమే వారికి సినిమా అవకాశం తెచ్చిపెట్టింది. శానిటరీ ప్యాడ్ తయారీ యూనిట్ ఏర్పాటు, తదనంతర పరిణామాలపై 26 నిమిషాల నిడివితో డాక్యుమెంటరీని ఇరానియన్–అమెరికన్ దర్శకురాలు రేఖ జెహతా బచ్చి తెరకెక్కించారు. ఇందులో సుమన్, స్నేహ నటించారు. ఈ డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డు దక్కడంతో వీరిద్దరూ అమెరికా వెళ్లి అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని

ఈ ఏడాది మార్చిలో సొంతూరికి తిరిగొచ్చిన స్నేహ, సుమన్‌లకు ఘన స్వాగతం లభించింది. వారిని స్వాగతించేందుకు ఊరు మొత్తం కదిలొచ్చింది. మరుసటి రోజుకు మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా గడిపారు. తమ ఊరి పేరును ప్రపంచమంతా మార్మోగిపోయేలా చేశారంటూ వీరిని ఘజియాబాద్ జిల్లా హాపూర్ తాలుకాలోని కాథిఖేరా గ్రామస్తులు పొగడ్తలతో ముంచెత్తారు. కాథిఖేరా గ్రామం పేరు కూడా ప్రసార సాధనాల్లో ప్రముఖంగా కనబడింది.

ఆ తర్వాత వీరిద్దరి జీవితం తలకిందులైంది. ఆర్థిక సమస్యలు చట్టుముట్టడం, ఉన్న ఉపాధి కోల్పోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. 'మేము మంచి సినిమాలో నటించాం. కానీ ఈరోజు మేము ఎక్కడ ఉన్నామో చూసుకుంటే బాధ కలుగుతుంది. ఆస్కార్‌తో తలరాత మారుతుందని అనుకున్నాం కానీ అప్పుల్లో కూరుకుపోతామని ఊహించలేదు. ఎవరో ఒకరు మమ్మల్ని ఆదుకోవాల'ని

సుమన్ దీనంగా వేడుకుంటోంది.

ఏదో ఒకరోజు ఢిల్లీ పోలీసు దళంలో చేరాలని చేరాలని కలలు కన్న స్నేహ డబ్బుల్లేక కోచింగ్ క్లాసులు మానుకుంది. 'నెలకు రూ. 2500 ఇచ్చే ఫ్లై సంస్థ నాకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. ఇక నుంచి పనులకు రావొద్దని సంస్థ ప్రతినిధి చెప్పారు. నాకు రావాల్సిన జీతం డబ్బుల గురించి అడిగితే ముందే లక్ష రూపాయలు ఇచ్చామని, ఇక ఇవ్వాల్సిన అవసరం లేదన్నార'ని వాపోయింది. ఆస్కార్ అవార్డు దక్కించుకున్నందుకు సుమన్, స్నేహలకు ఉత్తరప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్.. చెరో లక్ష రూపాయలు రివార్డుగా ఇచ్చారు. గవర్నర్ రామ్‌నాయక్ 50 వేల చొప్పున బహూకరించారు. అయితే ఈ సొమ్ము తమకే చెందుతుందని వాదిస్తూ ఫ్లై సంస్థ తమను ఇబ్బంది పెడుతోందని సుమన్ తెలిపారు.

సుమన్, స్నేహ ఆరోపణల్లో వాస్తవం లేదని, చేతులారా వారి జీవితాన్ని వారే దిగజార్చుకున్నారని ఫ్లై సంస్థ వాదిస్తోంది. అమెరికా నుంచి వచ్చిన తర్వాత వీరిద్దరూ పనిని నిర్లక్ష్యం చేశారు. రెండు నెలలుపైగా పనిలోకి రాలేదు. ఆరుగురు మనుషులతో నడిచే చిన్న యూనిట్‌లో ఇద్దరు పని మానేస్తే ఎంత కష్టమవుతుంది. పనిలోకి చాలాసార్లు చెప్పినా వారు వినిపించుకోలేదని సదరు సంస్థ వివరించింది. మరోవైపు రుతుక్రమంపై అవగాహన పెరగడం, శానిటరీ ప్యాడ్ లభ్యత స్థానికంగా పెరగడంతో వీరు తయారు చేసే వాటిని డిమాండ్ కూడా తగ్గింది. సుమన్, స్నేహల పరిస్థితి ఇప్పుడు రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. వీరిద్దరూ ఎలా గట్టెక్కుతారో చూడాలి!

– పోడూరి నాగ శ్రీనివాసరావు
సాక్షి వెబ్ డెస్క్

- **తమిళంలో ఆల్రెడీ మీరు స్టార్ హీరోయిన్. కానీ తెలుగులో కొత్త హీరోయిన్‌గా మొదలుపెడుతున్నారు. ఎలా అనిపిస్తోంది.**

పెద్ద డిఫరెన్స్ ఏమీ అనిపించలేదు. ఎందుకంటే బేసిగ్గా నా మాతృభాష తెలుగు. కానీ, నేను పుట్టి, పెరిగింది, స్కూల్, కాలేజ్ అంతా చెన్నైలో. నాన్నగారు(రాజేష్) ఇండస్ట్రీలో ఉన్నారు. తెలుగు తెలియడం వల్ల ఈ ఇండస్ట్రీ కొత్త అనే భావన కలగలేదు.

- **చెన్నైలో పుట్టి, పెరిగారు కదా. కొందరు మరచిపోతారు లేదా స్పష్టంగా మాట్లాడలేరు..**

ఇంట్లో అందరం తెలుగులోనే మాట్లాడుకుంటాం. బయట తమిళ్‌లో మాట్లాడతాను. అది కూడా చాలా ఫ్లూయెంట్‌గా. చెన్నైలో పుట్టి, పెరగడం వల్ల తెలుగుతో పోలిస్తే తమిళ్ చాలా బాగా మాట్లాడతా.

- **తమిళంలో చేసిన 'కణా'ను తెలుగులో 'కౌసల్య కృష్ణమూర్తి' చేస్తున్నారు. ఆ ఎక్స్‌పీరియన్స్?**

తెలుగులో భీమనేని శ్రీనివాస్‌గారు డైరెక్ట్ చేశారు. ఆయన రీమేక్ కింగ్. మనందరికీ తెలుసు. పెద్దగా మార్పులు చేయలేదు. తెలుగు హీరోయిన్లంటే ఫేస్‌లో కొంచెం అందంగా కనిపించాలనే ఫీలింగ్ ఉంది. అలా కాకుండా న్యాచురల్‌గా చేశాను. సినిమా చూస్తున్నప్పుడు హీరోయిన్‌ని చూసినట్టు ఉండదు.. కౌసల్య పాత్రని మాత్రమే చూస్తారు.

- **తెలుగు తెలుసన్నారు. డబ్బింగ్ చెప్పుకున్నారా?**

నేనే డబ్బింగ్ చెప్పాను. చాలా తమిళ్ సినిమాలకు డబ్బింగ్ చెప్పిన నేను ఫస్ట్ టైమ్ తెలుగు సినిమాకి చెబుతుంటే కొంచెం డిఫరెంట్‌గా అనిపించింది. కానీ, చాలా బాగుంది. తెలుగులో నేను ఇప్పుడు మూడు సినిమాలు చేస్తున్నా. విజయ్ దేవరకొండ సినిమాలో నా పాత్ర తెలంగాణ స్లాంగ్‌లో మాట్లాడాలి. అది డబ్బింగ్ చెప్పడం నాకు ఇంకా చాలెంజింగ్‌గా ఉంటుందనుకుంటా.

- **క్రికెట్టంటే మెన్‌గేమ్ అన్నట్టుంటుంది. మరి ఫీమేల్ క్రికెటర్‌గా నటించడం చాలెంజింగ్‌గా ఉందా?**

కచ్చితంగా. అందుకే నేను ఈ ప్రాజెక్టు ఒప్పుకున్నా. క్రికెట్ చూస్తాను. కానీ ఎప్పుడూ బ్యాట్, బాల్ పట్టుకుంది లేదు. ఈ సినిమా కోసం కార్క్ బాల్‌తోనే ప్రాక్టీస్ చేశా. ఆ బాల్ చాలా హార్డ్‌గా ఉంటుంది. టెక్నిక్‌తో ఆడాలి. అది తెలియక దెబ్బలు తగిలించుకున్నా కూడా. ప్రాక్టిస్‌లో బౌలింగ్‌పై చాలా శ్రద్ధ పెట్టా. 'కణ' చిత్రానికి కంప్లీట్‌గా ఆరు నెలలు ప్రొఫెషనల్‌తో ట్రైనింగ్ తీసుకున్నా. సిన్సియర్‌గా చేశా.

- **ఫీమేల్ సెంట్రిక్ మూవీని క్యారీ చేయగలను అనే కాన్ఫిడెన్స్ వచ్చిందా?**

ఫీమేల్ సెంట్రిక్ ఫిల్మ్ అందరికీ దొరకదు. దొరికినా మనకు స్ట్రాంగ్ ఫౌండేషన్ అవసరం. ఒక హీరోలాగా.. హీరోయిన్ స్క్రీన్‌పై కనిపించగానే కింద ఉన్నవాళ్లంతా అరుస్తున్నారంటే అదే స్టార్ వ్యాల్యూ. ఒకమ్మాయి తెరపై కనిపిస్తే ఎంత స్పందన వస్తుంటే అంత స్టార్ వ్యాల్యూ ఉన్నట్టు. ఒక హీరోయిన్‌కి ఓపెనింగ్స్ ఉండాలంటే తను పెద్ద స్టార్ అయ్యుండాలి. నేను ఇండస్ట్రీకొచ్చిన ఆరేళ్లలో చాలా సినిమాలు చేశా. ఈ అమ్మాయి మంచి పాత్రలు చేస్తుందన్నది నా ప్రత్యేకత.. ఈ అమ్మాయి మీద పెట్టుబడి పెడితే తిరిగి వస్తుందనిపించుకున్నప్పుడే మనం ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేయాలి. 'కణా' తో ఐశ్వర్యా రాజేష్ అంటే మంచిగా చేస్తుంది, డబ్బులు కూడా వస్తాయని పేరొచ్చింది. దాని తర్వాత నేను

'కౌసల్యా కృష్ణమూర్తి' చిత్రంలో...

చెత్త సినిమాలు చేస్తే కరెక్ట్ కాదు. నేను కూడా స్మార్ట్‌గా మూవ్ చేయాలి.

- **హీరోయిన్స్ సినిమాను సింగిల్‌గా లాగేస్తున్నప్పుటికీ, హీరో, హీరోయిన్ల మధ్య రెమ్యూనరేషన్ తేడా చాలా ఉంది కదా... మీరెలా ఫీలవుతున్నారు?**

ఇది చాలా ఏళ్లుగా జరుగుతోంది. తెలుగు, తమిళ సినిమా ఏదైనా అంతే. కానీ, హిందీ సినిమా అలా కాదు. దీపికా పదుకోన్, ప్రియాంకా చోప్రా, ఆలియా భట్‌కి హెవీగానే ఇస్తున్నారు. వారు 15, 20 కోట్లు వసూలు చేస్తున్నారు ఇంచుమించు హీరోలతో సమానంగా. ఎందుకంటే వాళ్లు చాలా ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేస్తున్నారు, మంచి ఓపెనింగ్స్ ఉంటున్నాయి, బిజినెస్ ఉంది. అలా కూడా మన ట్రెండ్ మారితే బావుంటుంది. ఇప్పుడు నయనతారకి 5 కోట్లు ఇస్తున్నారంటే రెమ్యూనరేషన్ పెంచినట్టే కదా. హిందీలో ప్రియాంకా చోప్రా, ఆలియా భట్, సోనమ్ కపూర్.. ఇలా అందరూ ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేస్తున్నారు. వాళ్లకీ బిజినెస్ ఉంది. వ్యాపారాన్ని బట్టే కదా రెమ్యునరేషన్ ఇస్తారు.

- **క్యాలిక్యులేటెడ్‌గా మాట్లాడుతున్నారు.. భవిష్యత్తులో నిర్మాత అయ్యే ఆలోచనలున్నాయా?**

అలాంటి ఆలోచన ఏమీ లేదు. నిర్మాత అవ్వాలంటే మనకి ఆర్థిక స్థోమత ఉండాలి. నిర్మాత జాబ్

'సామి-2'లో విక్రమ్‌తో ఐశ్వర్య

అంత ఈజీ కాదు. దాన్ని హ్యాండిల్ చేయడం కష్టం.

- **మీ సినిమాలను గమనిస్తే గ్లామర్ సైడ్ వెళ్లకుండా ట్రెడిషనల్ రోల్సే ఎక్కువ చేశారు.**

అదేం లేదు. నాకు ఏది సరిపోతుందో ఆ పాత్రలు చేస్తా. నాకు కూడా ప్రయోగాలు చేయాలని ఉంది, భవిష్యత్తులో చేస్తా. గ్లామర్ పాత్రలంటే చాలా వేరియేషన్స్ ఉన్నాయి. గ్లామర్‌కీ వల్గర్‌కి ఓ చిన్న లైన్ ఉంది. చూసినప్పుడు అందంగా కనిపిస్తే గ్లామర్ అంటారు.. చూసిన వెంటనే 'అబ్బ.. ఏందిరా ఇది' అంటే అది వల్గర్ అన్నమాట. ఎలాంటి గ్లామర్ నాకు సూట్ అవుతుందన్నది ఫస్ట్ నాకు తెలియాలి... దాన్నే గ్లామరస్ అంటారు. నా క్యారెక్టర్స్ వరకూ అన్నీ తల్లిగా, చెల్లిగా, స్కూల్ అమ్మాయిగా చేశా. 'కౌసల్య కృష్ణమూర్తి' సినిమాలో 16 ఏళ్ల అమ్మాయిగా చేశాను.

- **హీరోలతో పోలిస్తే హీరోయిన్స్ లైఫ్ స్పాన్ తక్కువ. కెరీర్ పీక్‌లో ఉండగానే వీలైనన్ని ఎక్కువ సినిమాలు చేయాలనుకుంటారు...**

మా అమ్మ కూడా అలాగే అంటారు. పెద్దవారి ఆలోచన విధానం అంతే. అలా అనుకోకపోతేనే తప్పు. అంటే వారి అనుభవం అలాంటిది.

- **మరి మీకేమైనా భయంగా అనిపించిందా?**

అలా ఏం లేదు. నాకెప్పుడూ అనిపించలేదు. ఎందుకంటే నా పనిని నమ్ముతాను.. నాపైన నమ్మకం ఉంది. అయితే చాలామంది కామెంట్స్ చేస్తుంటారు.. నువ్వేంటి హీరోయిన్... నీ బొంద? అని...(నవ్వు)

- **డైరెక్ట్‌గా మిమ్మల్ని అనేవారా? అప్పుడు మీకెలా అనిపించింది?**

ఇన్‌డైరెక్ట్‌గా అనేవారు. నేను వెళ్లి కలిసినప్పుడు ఫ్రెండ్ రోల్, సిస్టర్ రోల్ ఇస్తాం అనేవారు.. అంటే వాళ్లది తప్పు అని చెప్పలేం. నాకు 18,19 ఏళ్ల టైమ్‌లోనే వెళ్లా. అప్పుడు బట్టలు కూడా సరిగ్గా వేసుకోవడం రాదు.. సరైన మేకప్ వేసుకోవడం రాదు. తలకి నూనెపెట్టుకుని వెళితే డైరెక్టర్లు అలాగే అంటారు కదా? హీరోయిన్లంటే గ్రూమింగ్స్ అని వేరుగా ఉంటాయి. బాంబే నుంచి అమ్మాయిలు వస్తే వాళ్ల పెరిగిన విధానం వేరుగా ఉంటాయి.. మనది వేరు. వాళ్లు కొంచెం ఫాస్ట్ అన్నమాట. షార్ట్స్, టీ షర్ట్స్‌తోనే ఉంటారు వాళ్లు. చాలా బ్రాడ్, సిటీ లైఫ్, మెట్రో లైఫ్. మనకు తెలీదప్పుడు.

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
39 YEARS Safeguarding Trust
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.com

- **మరి ఆ బాధను ఎవరి వద్ద చెప్పుకున్నారు?**

ఎవరి వద్దా చెప్పలేదు.. నాకు నేను చెప్పుకున్నాను. ప్రతిరోజూ నిద్రపోయేముందు నేను హీరోయిన్ అవ్వాలి అని వందసార్లు చెప్పుకునేదాన్ని.

- **'మీటూ' అని వింటున్నారు కదా? అలాంటి ఎక్స్‌పీరియన్స్ ఏమైనా...?**

మీటూ... నేను ఎలాంటి అమ్మాయినంటే నావద్దకొచ్చి ఎవరైనా మాట్లాడితే చెప్పుతో కొట్టే రేంజ్ నాది. బేసిక్‌గా నేను చాలా బోల్డ్‌గా ఉంటాను. నన్ను ఇంట్లో అలా పెంచారేమో?

- **అలా అందరూ ఉండాలంటే బాగా తెలివితేటలు ఉండాలి కదా?**

ఇప్పుడొచ్చే అమ్మాయిలకు చెప్పనవసరం లేదు. చాలా తెలివిగా ఉన్నారు. ఇలాంటి విషయాల గురించి నాకు తెలిసిన తర్వాత కడిగే చేపలో స్లిప్ అయ్యే చేపలాగా ఉంటానన్నమాట(నవ్వుతూ). ఎవరైనా పార్టీ ఉందంటూ ఆహ్వానిస్తే హైదరాబాద్ వెళుతున్నా, బాంబే వెళుతున్నా అంటూ తప్పించుకోవడమే. నెక్స్ట్ టైమ్ పిలిస్తే అయ్యో నేను ఊర్లో లేనే! అంటుంటాను. అలా ఉండాలంతే!

- **మీకు ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్ ఉంది కదా? మీ తాతగారు, నాన్నగారిని చూస్తూనే పెరిగారు కదా? అప్పుడు షూటింగ్‌లకు వెళ్లేవారా?**

లేదండి.. నాకు పదేళ్లున్నప్పుడే నాన్నగారు చనిపోయారు. నేను పుట్టినప్పటికే నాన్నగారు సినిమాల్లోంచి ఔట్ అయినట్టున్నారు. ఆల్‌మోస్ట్ నాకు నాలుగైదేళ్లు ఉన్నప్పుడే.. చాలా బ్యాడ్ సర్కిల్ ఆయనది. చాలా ఉన్నాయి ఆ కథలు ఇప్పుడెందుకులే. తాతగారి గురించి అస్సలు తెలియదు. శ్రీలక్ష్మిగారంటే హైదరాబాద్‌లో ఉండేవారు. శ్రీలక్ష్మిగారి తమ్ముడి కూతుర్ని నేను.

- **మణిరత్నంగారితో(నవాబ్) సినిమా చేయడం ఎలా అనిపించింది? తక్కువ టైమ్‌లోనే ఆ అవకాశం వచ్చిందనుకుంటా?**

రియల్లీ... చాలా వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. అయితే, తక్కువ టైమ్ ఏమీ కాదు ఆరేళ్లు అయ్యింది కదా(నవ్వుతూ). నేనంటే చాలా ఇష్టం ఆయనకి. ఆయన బ్యానర్‌లో నెక్స్ట్ సినిమా చేస్తున్నా. ఇందులో కథ మణిసార్‌ది. దర్శకత్వం వేరే అబ్బాయి చేస్తున్నాడు.

- **మీ చేతిలో ఎప్పుడూ సినిమాలు ఉన్నాయి కదా?**

'కాకా ముట్టై' చిత్రం చేసిన తర్వాత ఏడాదిన్నర సినిమాలు లేవు. 'కాకా ముట్టై' సినిమాలో ఇద్దరు పిల్లలకు తల్లిగా కూడా చేశా. అప్పుడు నాకు 21ఏళ్లు. ఆ సినిమా నాకు ప్రపంచవ్యాప్తంగా పేరు తీసుకొచ్చింది. దానివల్లే నాకు హిందీ, మలయాళం సినిమాల్లో అవకాశాలొచ్చాయి.. ఒక నటిగా నేను ఎస్టాబ్లిష్ అయ్యానంటే 'కాకా ముట్టై'తోనే. ఇప్పుడు కూడా నన్ను ఎవరైనా చూస్తే 'కాకా ముట్టై'లో అమ్మగా నటించింది నువ్వే కదా? అంటారు.

- **తల్లి పాత్ర చేయడం బ్యాడ్ అయిందనిపించిందా?**

అలాంటిదేం లేదు.. పేరు బాగా వచ్చింది. దాని తర్వాత దుల్కర్ సల్మాన్‌తో సినిమా వచ్చింది. 'అందమైన జీవితం' అని తెలుగులో డబ్బింగ్ చేశారు. చాలా మంది యూ ట్యూబ్‌లో చూశారు. దుల్కర్ సల్మాన్, నివిన్ పాలి, అర్జున్ రాంపాల్, ధనుష్‌తో చేశా. 'సగవ్' అనే సినిమాలో 65–70 ఏళ్ల వృద్ధురాలి గెటప్ వేశా. ఫ్లాష్ బ్యాక్‌లో చిన్న పిల్లగానూ చేశా. ఆ సినిమా సరిగ్గా ఆడలేదు.

> సినిమాని మనం ప్రేమిస్తే మనల్ని మనం ప్రేమించుకున్నట్టు. మనం సినిమాపై అశ్రద్ధ వహిస్తే అది మనల్ని ఈడ్చి కొట్టేస్తుంది అంతే. సినిమా ఇండస్ట్రీలో చాలామంది ఎందుకు ఉండట్లేదు? లేదా ఎందుకు ఉంటున్నారు? అంటే ఇదే మంచి ఉదాహరణ. మనం సినిమాని ఎంత జాగ్రత్తగా ప్రేమిస్తామో అది మనకు సినిమాలు ఇస్తూ ఉంటుంది. అలా జరుగుతుంది.. నాకు అలాగే జరిగింది.

- **తెలుగులో ఏ హీరో అంటే ఇష్టం?**

జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్ అంటే ఇష్టం.. ఇక్కడున్న వారందరూ ఇష్టమే. కానీ, ఎందుకో జూ.ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టం. ఆయన అన్ని సినిమాలు చూస్తాం. మా ఇంట్లో నా సొంత అన్న ఉన్నాడులే. వాడికి జూ.ఎన్టీఆర్ అంటే ఇష్టం. ఆయన యాక్టింగ్, పెర్ఫార్మెన్స్ సూపర్బ్. డ్యాన్స్ ఎంతో గ్రేస్‌తో చేస్తారాయన. అందుకే ఆయనంటే నాకిష్టం. ఆయనతో ఓ సినిమా చేస్తే హ్యాపీ.

- **'కౌసల్య కృష్ణమూర్తి' సినిమాలో మేకప్ లేదనుకుంటా?**

లేదు. కాకపోతే గ్రౌండ్‌లో ఎండలో నిల్చోబెట్టారు కాబట్టి నల్లగా అయిపోయా. మేకప్ వేసినా, వేయకున్నా ఒకటే.

'నవాబ్' చిత్రీకరణ సమయంలో మణిరత్నంతో...

- **టీత్ మీరు లక్కీ అనుకుని ఉంచారా? లేకపోతే ఏంటి?**

లక్కీ అనేం లేదు. అది తీస్తే మొత్తం సెట్ చేయడానికి ఆర్నెళ్లు పడుతుందన్నారు. బాగానే ఉంది. తీసుకోవడానికి టైమ్ లేదు. అందుకని అలాగే వదిలేశా.

- **మీ డ్రీమ్‌రోల్స్ ఏంటి?**

నా డ్రీమ్‌రోల్స్ అంటూ ఏమీ లేదు. ఏ పాత్ర వచ్చినా కూడా ఇదే నా డ్రీమ్ రోల్, చాలా బాగా చేయాలనుకుంటాను. (నవ్వు)

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ ఆదివారం
9-6-2019

అవును... గిరి బాబు దేనికీ గిరి గీసుకోలేదు. ఆయన పేరు గిరి బాబు అయినా... ఫలానా పాత్రలే చేయాలని ఎప్పుడూ గిరి గీసుకుని కూర్చోలేదు. గిరిలోనే ఉండిపోలేదు. ఏ పాత్ర చేసినా న్యాయం చేశాడు. ఇన్నేళ్లు వచ్చినా... ఇంకా మనమడిని హీరోగా పెట్టి సినిమా తీస్తా అంటున్నాడు సంతోషంగా ఉన్నాను... అందరినీ సంతోషంగా ఉంచుతాను... అంటున్న ఈ అజాత శత్రువుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు.

ఫొటో: శివ మల్లాల
● గిరిబాబు

గిరి గీసుకోలేదు



● 76 ఏళ్ల జీవితంలో నటుడిగా దాదాపు అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్నారు. మీ తొలి అవకాశాన్ని గుర్తు చేసుకుంటారా?

మేం నాటకాలు వేస్తున్న సమయంలో 'ఫలానా సినిమాకి కొత్తవాళ్లు కావాలి' అనే ప్రకటన చూసి, నా ఫోటోలు పంపించాను. అదృష్టం తలుపు తట్టిన రోజు అదే అని ఇప్పటికీ అనుకుంటాను. ఇండస్ట్రీలో నాకు గాడ్ ఫాదర్‌లేరు, ఎవరితోనూ పరిచయాలు లేవు. కాస్తో కూస్తో అందంగా ఉంటాను. కొంచెం నటన మీద అవగాహన ఉంది. ఆ నమ్మకంతో ఫొటోలు పంపించాను. కబురు పంపితే ఏదో మొండి ధైర్యంతో మద్రాసు వెళ్లాను. వాళ్లు స్క్రీన్ టెస్ట్ చేసి 'మా సినిమాలో నువ్వే హీరో' అన్నారు.

● హీరోగా చేయాలనే ఇండస్ట్రీలోకి వచ్చారా?

నేనే కాదు, ఇండస్ట్రీలోకి రావాలనుకునే వారందరూ హీరోగానే చేయాలనుకుంటారు. నేను నాటకాలన్నీ హీరోగానే చేశాను. మద్రాసులో స్క్రీన్ టెస్ట్ చేసి, నువ్వే హీరో అన్నారు. అయితే నా మొదటి సినిమా 'ధైర్యే సాహసే లక్ష్మీ' పూర్తి కాలేదు. ఆ తర్వాత 'తప్పటడుగులు' కమిట్ అయ్యాను. అదీ ఆగిపోయింది. మూడో సినిమా 'స్వర్గానికి నిచ్చెనలు' ఆరు రీళ్లు తీశాక ఆపేశారు. ఫైనల్లీ 1973లో 'జగమే మాయ' సినిమా ద్వారా హీరోగా ఫస్ట్ టైమ్ స్క్రీన్ మీద కనిపించాను.

● మూడు సినిమాలు ఆగిపోతే ఎలా తట్టుకున్నారు?

తిరిగి ఇంటికి వెళ్లలేను. ఎందుకంటే అప్పటికే ఆ మూడు సినిమాల గురించి పేపర్‌లో ప్రకటన వచ్చింది. మా ఊళ్లో (రావినూతల) అందరికీ తెలిసిపోయింది. ఏమీ సాధించకుండా వెనక్కి తిరిగి వెళితే అవమానం. దాంతో మద్రాసులోనే ఆగిపోయాను. అప్పటికి నాకు పెళ్లయింది. ముగ్గురు పిల్లలు. అమ్మానాన్న, భార్యాపిల్లలను ఊళ్లో వదిలి పెట్టి నేనొక్కడినే వెళ్లాను. చిన్న చిన్న పిల్లల్ని వదిలి ఉండటం అంటే చాలా బాధ అనిపించేది. అలాగని ఖాళీగా కూర్చోలేదు. నాటకాలు వేసేవాడిని. ఏంటిది? అంటూ చాలా వర్రీ అయ్యాను. అయితే 1973లో బ్రేక్ వచ్చిన తర్వాత వెనక్కి తిరిగి చూసే పని లేకుండా అయిపోయింది.

● మూడు సినిమాలు ఆగినా ధైర్యం కూడదీసుకున్నారు. ప్రస్తుతం యువతకు అంత ఓపిక, ధైర్యం ఉండటం లేదు...

'ఇది నా (వి)చిత్ర కథ' అనే పుస్తకం'లో దీని గురించి మొత్తం రాశాను. ప్రయత్నించకుండా మానేయడం తప్పు. నిరాశతో జీవితాన్నే ముగించేయడం తప్పు. మనకెదురైన చేదు అనుభవాలు, గడ్డు పరిస్థితులను దాటాలి. సినిమాల్లో నిలదొక్కుకున్నాక ఎలా ఉండాలి?.. ఇలా ఆ పుస్తకంలో చాలా విషయాలు ప్రస్తావించాను. విజయానికి కావల్సిందే ఓపిక. నేను ఓపిక పట్టకుండా వెనక్కి వెళ్లిపోయి ఉంటే 600 సినిమాలు చేసి ఉండేవాడిని కాదు. నా ఫస్ట్ సినిమా 'జగమే మాయ' షూటింగ్ పూర్తికాక ముందే 7 సినిమాలు వచ్చాయి.

● 7 సినిమాల్లోనూ హీరోగానే చేశారా?

కాదు. ఒక రెండింట్లో హీరోగా చేశాను. మరో దాంట్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ఇంకో సినిమాలో విలన్‌గా చేశాను.

● హీరో అవాలని వచ్చారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేశారు. మరి.. లైఫ్‌లో విజయం సాధించాననే అనుకుంటున్నారా?

డెఫినెట్‌గా సక్సెస్ అయ్యాను. హీరోగా చేశాను. కామెడీ, సీరియస్, జానపదాలు, విలన్‌గా అన్నీ చేశాను. ఇప్పటికీ తాత, తండ్రి వేషాలు వేస్తున్నాను. అన్ని రకాల జానర్లు, అన్ని రకాల పాత్రలు చేశాను. నేను నిర్మాతగా, దర్శకుడిగా చేసిన సినిమాలు కూడా సక్సెస్ అయ్యాయి. నటుడిగా నవరసాలు పోషించే అవకాశం వచ్చింది. హీరోగా చేసుంటే కొన్ని పాత్రలకే పరిమితం అయ్యుండేవాడినేమో. అన్ని రకాల పాత్రలు చేయగలగడం వల్ల పరిపూర్ణమైన నటుడు అనే సంతృప్తి ఉంది.

● 600 సినిమాలు.. 46 ఏళ్లుగా నటిస్తున్నారు. రెస్ట్ తీసుకోవాలని అనిపించడం లేదా?

మా వృత్తే అది. ఇక వేరే పని తెలియదు. సినిమాల్లో యాక్ట్ చేయడం, సినిమాలు తీయడమే పని. నేను రైతు బిడ్డని. వ్యవసాయం మీద మోజు ఉన్నా సరే ఈ వయసులో చేయలేను. ఇప్పుడు మళ్లీ స్వగ్రామంలో వ్యవసాయం అంటే సాధ్యమయ్యే పని కూడా కాదు. వేరే వ్యాపారం చేయలేం. ఓపిక ఉన్నంత కాలం సినిమాలే. 46 ఏళ్లుగా సినిమాలకు అంకితమైపోయాను. రోజూ సెట్లో కూర్చుని అందరితో సరదాగా మాట్లాడటం, నటించడం చాలా సంతృప్తిగా ఉంటుంది. సడన్‌గా వేషాలు లేవంటే ఇంట్లో కూర్చుని టీవీలు చూసుకోవడం, పేపర్లు చదువుకోవడమే. సినిమాల్లో ఇంత కాలం నటించిన తర్వాత కచ్చితంగా కీర్తి కండూతి ఉంటుంది. ఒకవేళ సినిమాలు మానేస్తే ప్రజలు మరచిపోతారేమో అని భయం. ఎక్కడికెళ్లినా గుర్తుపట్టి ఆప్యాయమైన పలకరింపులు, ఫొటోలు అడగడాలు, చేసిన సినిమాల గురించి మాట్లాడడాలు... వీటికి అలవాటు పడిపోయి ఒక్కసారిగా ఇవన్నీ లేకపోతే? ఒక్క ఏడాది సినిమాలు చేయకపోయినా మరచిపోతారు. ఆ భయంతో ఇంకా సినిమాలు చేస్తున్నాను.(నవ్వు)

● చాలా ఫ్రాంక్‌గా చెప్పారు. అయితే ఈ వయసులో అంత టెన్షన్ అవసరమంటారా?

నాకు తెలిసి ఏ కళాకారుడూ మరుగున పడాలనుకోడు. అలవాటు పడిన తర్వాత అది లేకపోతే బతకలేరు. అది వాస్తవం. అందుకే టెన్షన్ తప్పదు.

● ఈ పాత్ర బాగా చేయలేదు అనుకున్న సందర్భాలు ఏమైనా? ఒకదశలో విలన్‌గా ఒకేరకమైన పాత్రలు చేశారు. మూసలో పడిపోయామనుకోలేదా?

బాగా చేయలేదని అనిపించలేదు. గిరిబాబు ఏ పాత్ర చేసినా న్యాయం చేస్తాడు, అన్యాయం చేయడనే పేరుంది. నేను పనికొచ్చే ఆర్టిస్ట్‌ని. చెడగొట్టే నటుడిని కాదు. ఇక మూస గురించి చెప్పాలంటే.. ఆ ఆలోచనే రాలేదు. మనం సినిమాల్లో యాక్ట్ చేయాలి, డబ్బులు కావాలి, పేరు కావాలి. మనం చేయనంటే ఇంకొకరు చేస్తారు. గ్యాప్ ఇస్తే ఇంకొకరు దూరతారు. అప్పుడు మనకు విశ్రాంతి తప్పదు (నవ్వుతూ).

వైఎస్ జగన్

● గతంలో ఎన్నికలప్పుడు చురుగ్గా పాల్గొన్నారు. మీకు రాజకీయాలంటే ఆసక్తి ఉందేమో?

అప్పట్లో ప్రజాసేవ కోసం ఎన్టీఆర్‌గారు తెలుగుదేశం పార్టీ స్థాపించారు. మేం అందులో చేరి ప్రచారం చేశాం. ఆయన బంపర్ మెజారిటీతో గెలిచారు. తర్వాత కొన్ని కారణాల వల్ల మేం పార్టీ నుంచి బయటకు వచ్చేశాం. 2004లో అంతటి గొప్ప సంస్కర్త, ప్రజలకు మంచి చేస్తాడని నమ్మకం కలిగించిన నేత వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు. ఆయన్ని కలిశాను. 2009లో ఆయన కోసం ప్రచారం చేశాను. బంపర్ మెజార్టీతో గెలిచారు. ఆయన గతించిన తర్వాత ఆయన తనయుడు జగన్ పార్టీ స్థాపించాడు. ఆ పార్టీకి ప్రచారం చేశాను. దురదృష్టవశాత్తూ చంద్రబాబు ప్రభుత్వం వచ్చింది. ఆ ఐదేళ్లు ప్రజలను ఇబ్బందులు పెట్టాడు. జగన్ పాదయాత్ర చేసి, జనాల కష్టాలను తెలుసుకున్నాడు. రెండేళ్ల క్రితమే డిసైడ్ అయిపోయింది జగన్ సీఎం అవుతాడని. చెప్పినవన్నీ అద్భుతంగా నెరవేరుస్తాడు. ఎన్నికల ముందే టీడీపీకి 20 సీట్లకి మించి రావని చెప్పా. జగన్ పరిపాలన దేవుడి పరిపాలనలా ఉంటుంది. సీఎం అయి పది రోజులు కూడా కాకముందే హృదయాల్ని దోచుకుంటున్నాడు. అభివృద్ధి సాధిస్తాడు. కేంద్రంతోనూ సామరస్యంగా ఉండి, నిధులు తెస్తాడు. తెలంగాణతోనూ మంచి సంబంధాలున్నాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గొడవలు లేకుండా నడిపిస్తారు.

● మీ జీవిత భాగస్వామి శ్రీదేవిగారు మూడేళ్ల క్రితం వరకూ తోడూ నీడలా ఉన్నారు. ఆవిడ దూరమయ్యాక మీ జీవితంలో వచ్చిన మార్పు?

(చెమర్చిన కళ్లతో).. ఆ బాధ మాటలతో వర్ణించేది కాదు. సతీవియోగం అనేది, అందులో ఈ వయసులో ఈ ఎడబాటు గురించి చెప్పలేం. ఇది ఒకటీ రెండు రోజుల్లో తీరే బాధ కాదు. చెప్పుకుంటే తగ్గేది కాదు. నేను పోయేవరకూ ఆ బాధ వెంటాడుతూనే ఉంది.

● భర్త లేకపోయినా భార్య ఉండగలదని, భార్య లేని భర్త జీవితం దుర్భరమని అంటారు. నిజమేనా?

నిజమే. అయితే, భర్త పోయినా భార్య బాధపడదని కాదు. కాకపోతే తను ఉండగలదు. కానీ మగవాడి పరిస్థితి అలా కాదు. అతను భార్య మీద పూర్తిగా ఆధారపడిపోతాడు. మరి భార్య పోయాక ఎవరి మీద ఆధారపడాలి?


● కుమారులు రఘుబాబు, బోసుబాబులతో...

కూతురి దగ్గర ఉండలేడు. కూతురు పరాయి అయిపోతుంది. కొడుకు దగ్గర అంటే కోడలు పిల్ల బాగా చూస్తే ఫర్వాలేదు. ఎవరో ఒకరి దగ్గర ఉండాలి. ఎందుకంటే ఒంటరిగా బతకలేడు. మామూలు టార్చర్ కాదది.

● మీ భార్య పోయాక మీ నాన్నగారు కూడా చనిపోయారు. మామగారిని ఆవిడ బాగా చూసుకున్నారట. ఆ తర్వాత?

నాన్న చనిపోయి ఆర్నెల్లు అవుతోంది. నా భార్య మా నాన్నను బాగా చూసుకుంది. ఆవిడ తర్వాత మా రెండో అబ్బాయి బోస్ వాళ్ల భార్య అంతే బాగా చూసుకుంది. అది నాకు సంతోషం.

● మీ నాన్నగారినే బాగా చూసుకున్నారంటే మిమ్మల్ని కూడా మీ కోడళ్లు బాగానే చూసుకుంటారని ఊహించవచ్చు?

నిజమే. రఘుబాబు, బోస్‌బాబుకి మంచి సంబంధాలు చూసి చేశాను. కోడళ్లిద్దరూ చాలా మంచివాళ్లు. మా అమ్మాయి మాధవిది కూడా మంచి సంబంధమే. అల్లుడు మంచివాడు. మా ఇంటి పక్కనే వాళ్ల ఇల్లు. కుటుంబం పెద్దదయ్యాక ఇల్లు చాలడంలేదని రఘుబాబు మాదాపూర్‌లో కాపురం పెట్టాడు. ఇప్పుడు ఈ ఇంట్లో నేను, బోస్ బాబు ఫ్యామిలీ ఉంటున్నాం.

● అప్పట్లో బోస్‌బాబుగారిని హీరోగా పెట్టి సినిమా చేశారు. ఆ తర్వాత ఎందుకు కంటిన్యూ కాలేదు?

'ఇంద్రజిత్' అనే సినిమాతో బోస్‌ని హీరోని చేశాను. నేను డైరెక్టర్‌ని. ఆ సినిమా బాగుందనిపించుకుంది. అయితే ఇండస్ట్రీలో కొందరు కావాలనే అన్ పాపులర్ చేశారు. హిట్ అయినా కాలేదని నెగటివ్ ప్రచారం చేశారు. అన్‌పాపులర్ చేయకపోయి ఉంటే వేరేలా ఉండేదేమో. కాంపిటీషన్ అనేది ఉంటుంది కదా. ఇలా చేయడం కామన్. ఏదైతేనేం బోస్ సినిమా కెరీర్ సాగలేదు. ప్రస్తుతం టీవీ సీరియల్స్ చేస్తున్నాడు. హ్యాపీగా ఉన్నాం.

● ఇప్పుడు మీ దినచర్య ఎలా ఉంది?

మార్నింగ్ 6.30కి లేస్తాను. బ్రష్ చేసి కాఫీ తాగుతూ పేపర్లన్నీ తిరగేస్తాను. తర్వాత స్నానం, టిఫిన్. పని ఉంటే బయటకు వెళ్తా. ఒంటిగంటకు భోజనం. తర్వాత కునుకు. సాయంత్రం వాకింగ్. 7 నుంచి 10 గంటల వరకూ టీవీ చూస్తాను. స్కూల్ డేస్‌లో నేను స్పోర్ట్స్ పర్సన్‌ని. క్రికెట్, కబడ్డీ అంటే ఇష్టం. ఆ మ్యాచ్‌లు చూస్తా. 15-20 రోజులు ఖాళీ ఉంటే ఊరెళ్లిపోతా. పాత స్నేహితులంతా కలసి ఎంజాయ్ చేస్తాం. మా ఇల్లు అలానే ఉంది. దానిపక్కనే ఇంకో బిల్డింగ్ కట్టాం. పండగకి వెళ్తే 20 రోజులు ఉండాల్సిందే. ఇంతకు ముందు మే 1 నుంచి జూన్ 15 వరకూ ఫ్యామిలీ అంతా అక్కడే ఉండేవాళ్లం. అదే మా కొడైకెనాల్.

● డబ్బు విషయంలో ఎలా ఉంటారు?

పెద్ద చేయే. నా కొడుకుది, కూతురిది, ఆఖరికి మా కోడళ్లది కూడా పెద్దచెయ్యే. ఏ ఫంక్షన్ అయినా విపరీతంగా ఖర్చు పెడతాం. మితిమీరి ఎప్పుడూ చేయలేదు. మా అమ్మాయికి ఒక కొడుకు, కూతురు. మనవడి పెళ్లయింది. అమెరికాలో ఉంటాడు. మనవరాలి పెళ్లి కూడా చేసేశాం. రఘుకి అమ్మాయి. బోస్‌కి అబ్బాయి. ఇంజనీరింగ్ చేశాడు. బోస్ కొడుకు నాగరత్న బాబు హీరోగా నా దర్శకత్వంలో వచ్చే ఏడాది ఓ సినిమా ప్లాన్ చేశాం.

● ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టు సినిమా తీయగలను అనుకుంటున్నారా?

సినిమా అంటే... మంచి కథ ఉండాలి. యాక్షన్ ఉండాలి. అలాగే సెంటిమెంట్ కూడా ఉండాలి. ఈ రెండూ సరిగ్గా కలిస్తే ఎప్పుడూ హిట్టే. డెఫినెట్‌గా హిట్ చేస్తాను.

● స్పోర్ట్స్ ఇష్టమన్నారు. వరల్డ్ కప్ ఫాలో అవుతున్నారా?

మొన్న గెలిచాం కదా... ఫైనల్ వరకూ వెళ్లాలని కోరుకుందాం.

● మీకు తీరని కోరికలు ఏమైనా?

అలాంటివేం లేవు. అన్నీ సక్రమంగా జరిగాయి. ఫ్యామిలీ అంతా హ్యాపీగా ఉన్నాం.

● బర్త్‌డే ఎలా సెలబ్రేట్ చేసుకుంటారు?

ప్రతి సంవత్సరం ఊర్లోనే. ఊర్లో 500 మంది వరకూ భోజనం ఏర్పాటు చేస్తాను. అందరికీ అక్కడే సినిమాలు వేసి చూపిస్తుంటాను. ఆ సందడే వేరు. ఈసారి షూటింగ్ ఉంది. 'డిస్కో రాజా'లో యాక్ట్ చేస్తున్నాను. అందుకని ఊరెళ్లలేదు. తర్వాత వీలు చూసుకుని వెళతాను.

– డి.జి.భవాని

● తాప్సీ

నేను స్టార్‌ని కాను

బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్నారు హీరోయిన్ తాప్సీ. వీలైనప్పుడు సౌత్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. ఇంతలా అవకాశాలు తాప్సీ వెంట పడుతున్నా తానేమీ స్టార్‌ని కాదంటున్నారామె. ఈ విషయం గురించి తాప్సీ చెబుతూ– ''ఇండస్ట్రీలో సూపర్ స్టార్ ఒకరే ఉంటారు.. మిగిలిన వారంతా స్టార్స్. బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్, షారుక్‌ఖాన్ సినిమాలు ఎలా ఉన్నా ఓపెనింగ్ కలెక్షన్స్ మాత్రం ఓ రేంజ్‌లో ఉంటాయి. కానీ నా సినిమాలకు ఆ రేంజ్ కలెక్షన్స్‌ను నేను ఊహించుకోలేను. నేను ఎలాంటి సినిమా చేశా? మిగతా స్టార్స్ ఎవరు? ఏ జానర్? అని ఆలోచించకుండా కేవలం సినిమాలో తాప్సీ ఉందని ఆడియన్స్ టికెట్స్ కొంటారో అప్పుడే నన్ను నేను ఓ స్టార్‌గా ఫీల్ అవుతాను. అప్పటివరకు నేను యాక్టర్‌ని మాత్రమే. స్టార్‌ని కాను. కథలో నా పాత్రకు ప్రాధాన్యం ఉండే నిడివి ఎక్కువా? తక్కువా? అని ఆలోచించను'' అని చెప్పారు తాప్సీ. 'మిషన్‌మంగళ్, సాండ్‌కి ఆంఖ్, గేమ్ ఓవర్' చిత్రాల షూటింగ్స్‌ను కంప్లీట్ చేసిన తాప్సీ కొత్త సినిమాల కోసం కథలు వినే పనిలో పడ్డారు.

డబుల్ ధమాకా

● చంటి అడ్డాల

ప్రభాస్‌తో 'అడవి రాముడు', జూ. ఎన్టీఆర్‌తో 'అల్లరిరాముడు' వంటి చిత్రాలు నిర్మించిన ప్రముఖ నిర్మాత చంటి అడ్డాల త్వరలో రెండు కొత్త సినిమాల నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కళా దర్శకుడిగా కెరీర్ ఆరంభించిన ఆయన నిర్మాతగా మారారు. పలువురు ప్రముఖ హీరోలతో అభిరుచి కలిగిన చిత్రాలు నిర్మించిన ఆయన పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా చంటి అడ్డాల మాట్లాడుతూ– ''సినీరంగంలో 38 సంవత్సరాల అనుభవం ఉంది. ఇప్పటివరకు పది సినిమాలను నిర్మించాను. ప్రేక్షకుల అభిరుచి, ట్రెండ్‌కు తగ్గట్టుగా చిత్రాలను నిర్మించిన నేను అదేపంథాలో మరో రెండు సినిమాలు నిర్మిస్తున్నాను. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ శిష్యుడు హరిహరన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ తీయబోతున్నాం. 'బొమ్మరిల్లు' భాస్కర్ శిష్యుడు సుబ్బును దర్శకుడిగా పరిచయం చేస్తూ యూత్‌ఫుల్ కథాంశంతో మరో సినిమా నిర్మించనున్నా. పూర్తి వివరాలను త్వరలో చెబుతా'' అన్నారు.

ఏడు రోజులు.. ఏడు కోట్లు

● కరాటే రాజు, విశ్వక్‌సేన్, ప్రశాంతి, ఉత్తేజ్

విశ్వక్‌సేన్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ఫలక్‌నుమా దాస్'. వాంగ్మయి క్రియేషన్స్ పతాకంపై కరాటేరాజు సమర్పణలో విశ్వక్‌సేన్ సినిమాస్, టెర్రమర పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా మే 31న విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో కరాటేరాజు మాట్లాడుతూ– ''దాదాపు రెండు సంవత్సరాలుగా స్క్రిప్ట్‌వర్క్ చేసి, ఎంతో కష్టపడి విశ్వక్ సేన్ 'ఫలక్‌నుమా దాస్' చేశాడు.. ఆ కష్టం ఇప్పుడు మంచి ప్రతిఫలాన్ని ఇచ్చింది. మా సినిమా 7 రోజుల్లో 7 కోట్ల 50 లక్షలు వసూలు చేసిందని చెప్పడానికి సంతోషంగా ఉంది. సెకండ్ ఆఫ్ ల్యాగ్ ఎక్కువైందని అనడంతో రీ ఎడిటింగ్ చేశాం. భారీ క్యాస్టింగ్‌తో 'ఫలక్‌నుమా దాస్ 2'తో ప్రేక్షకుల ముందుకు వస్తాం'' అన్నారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ– ''ఈ 'ఫలక్‌నుమా దాస్'తో ధమ్కీ ఇచ్చా.. నా తర్వాతి సినిమాతో షాక్ ఇస్తా'' అన్నారు. ''శివ, చందమామ' సినిమాల్లో నా పాత్రలకు ఎంత పేరొచ్చిందో, వాటి తర్వాత 'ఫలక్‌నుమా దాస్'లో చేసిన పాత్రకూ అంతే పేరొచ్చింది'' అన్నారు నటుడు ఉత్తేజ్. సహనిర్మాత: మాణిక్యరావు, హీరోయిన్ ప్రశాంతి, నటులు జీవన్, యశ్వంత్, సంజయ్, టోనీ, కౌశిక్, కార్తిక్, వివేక్ పాల్గొన్నారు.

శ్రీ శారదాపీఠం... ఉత్తరపథం

విజయవాడ కృష్ణాతీరాన బాలస్వామికి బాధ్యతలు

ఆదిశంకరుల మార్గాన్ని అనుసరిస్తూ అద్వైతసిద్ధాంత ప్రచారకులుగా మన నేల మీద నడయాడిన మహాపాధ్యాయులు ఎందరో ఉన్నారు. వారిలో అగ్రేసరునిగా చెప్పదగ్గవారు జగద్గురు శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ మహాస్వామి. వారు శంకరాద్వైతానికి ప్రతీక. ఆ కోవలో చేరేవారే విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి. సచ్చిదానందేంద్రస్వామి నిరూపించిన నిర్గుణ బ్రహ్మవాదాన్ని పుణికి పుచ్చుకుని స్వరూపానందేంద్ర ధర్మపరిరక్షకులుగా నేటి భారతాన దర్శనమిస్తున్నారు. సనాతన ధర్మ పరిరక్షణమే సమాజానికి ఆవశ్యకమని చాటి చెబుతున్నారు. ధర్మపోరాటాలు చేపడుతున్నారు. అలాంటి స్వరూపానందేంద్రులవారు 1990 దశకంలో విశాఖపట్నంలోని పెందుర్తి సమీపాన చినముషిడివాడ గ్రామంలో వేదోక్తంగా నెలకొల్పిన శారదా పీఠం దినదిన ప్రవర్ధమానమవుతూ ఎందరికో మార్గనిర్దేశం చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన శ్రీ విశాఖ శ్రీశారదాపీఠ వైభవం రాబోయే తరాల్లోనూ వెల్లివిరియాలన్న లక్ష్యంతో స్వరూపానందేంద్ర స్వామి పీఠం భావి బాధ్యతలను ఇరవై ఆరేళ్ల బ్రహ్మచారి కిరణ్ కుమారశర్మకు అప్పగించాలని నిర్ణయించుకున్నారు. కుమారశర్మకు శిష్యతురీయాశ్రమ దీక్షను స్వయంగా తానే ప్రదానం చేయదలిచారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో వేదవేద్యుల సన్నిధిలో ఆహితాగ్ని సాక్షిగా కిరణ్‌కుమారశర్మ సన్యాసాశ్రమ స్వీకరణ ఉత్సవం ఘనంగా జరిగేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక వ్యాసం...

భారతీయ ధర్మపీఠాలు నిత్యం ప్రవహించే జీవనదులు. జనబాహుళ్యంలో చేతన నింపగల దివ్య ధామాలు. ప్రజాళిని మంచి మార్గాన నడిపించే భక్తి సదనాలు. ఆదిశంకరాచార్యుని మొదలు ఇప్పటి మహాస్వాముల వరకూ ఎందరెందరో స్వధర్మ సంరక్షణకు పాటుపడుతున్నారు. శ్రుతి, స్మృతి పురాణాలను మరింతగా సమన్వయం చేస్తున్నారు. ప్రకరణ గ్రంథాల సాయంతో జీవితసత్యాలను వెల్లడి చేస్తున్నారు. పరబ్రహ్మతత్వాన్ని ఎరుకపరుస్తున్నారు. ఇలాంటి మహనీయుల పరంపర ఆగిపోకూడదు. వీరు నిర్వహించే పీఠాలు నిత్యమై శాశ్వతమై ధర్మప్రచారాన్ని నిర్వహిస్తూనే ఉండాలి. ఈ యోచనతోనే భారతీయ ధర్మకేంద్రాల అధిపతులు తమ ఉత్తరాధికారిగా ఒకానొక శిష్యుణ్ణి ఎంపిక చేసుకుంటారు. భావి మహాస్వామిగా ఆ బాలసన్యాసిని ప్రకటిస్తారు. శంకరభగవత్పాదులు ప్రారంభించిన పూరీ, శృంగేరీ, ద్వారక, జ్యోతిర్మఠాలు సహా వివిధ సంప్రదాయ పీఠాలెన్నో పరంపరానుగతంగా ఈ సరళిలోనే ముందుకు సాగుతున్నాయి. అజరామరమై విరాజిల్లుతున్నాయి. ఈ ధర్మపీఠాలకు నియుక్తులైన ఉత్తరాధికారులు భవిష్యత్తులో జగద్గురు స్థానాన్ని చేపట్టవలసి ఉంటుంది. జాతికి నీతిని నేర్పవలసి ఉంటుంది. సనాతన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడవలసి ఉంటుంది.

శంకర పదం.. స్వరూప పథం..

తురీయాశ్రమ ధర్మాన్ని భారతీయ ఉపనిషద్‌సారం విడమరిచి చెప్పింది. మానవజన్మకు సంబంధించిన జాగృత, స్వప్న, సుషుప్తావస్థలను దాటి నాలుగవదశకు చేరిన చతుర్థశ్రేణి అశ్రమమే తురీయాశ్రమ సన్యాసం. సర్వసంగాలను తెంచుకుని బ్రహ్మజ్ఞానాన్ని అనుసరిస్తూ సన్యాసి తన జీవితాన్ని గడపవలసి ఉంటుంది. ఇలాంటి సన్యాసాశ్రమం స్వీకరించడానికి ధర్మనిష్ఠతో పాటు, స్వీయ ఆత్మను తెలుసుకోవడం పునాది అవుతుంది. శారదా పీఠం ఉత్తరాధికారిగా నియమితులవుతున్న కిరణ్‌కుమార శర్మ ఈ విషయంలో పూజనీయులు. వేదవిద్యను ఆకళింపు చేసుకున్న వేత్తలు.

కనక దుర్గమ్మ సాక్షిగా..

కనకదుర్గమ్మ పాదాలచెంత ఈ ఉత్తరాధికార నియామకాన్ని ఒక మహాత్కార్యంగా జరిపించాలని స్వరూపానందేంద్ర తలపోశారు. విజయవాడ కృష్ణా నది ఒడ్డున ఉన్న గణపతి సచ్చిదానంద ఆశ్రమం జయదుర్గా తీర్థాన్ని ఇందుకు వేదికగా శ్రీ చరణులు ఖరారు చేశారు. జూన్ 15, 16, 17 తేదీల్లో వేదవేద్యుల సన్నిధిలో ఆహితాగ్ని సాక్షిగా కిరణ్ కుమారశర్మ సన్యాసాశ్రమ స్వీకరణ ఉత్సవం ఘనంగా జరిగేందుకు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ సందర్భంగా వేదవిహితమైన అగ్నికార్యాలు ఏర్పాటవుతున్నాయి. సన్యాసాంగ చతుష్పృత్య ప్రాయశ్చిత్తం, దశవిధ స్నానాలు, షోడశ మహాదానాలు నిర్వహిస్తారు. శాస్త్ర వాక్యార్థ సభలు సాకారమవుతాయి. వైశ్వానర స్థాలీపాకం, విరజా హోమాలూ భక్తి శ్రద్ధలతో కొనసాగుతాయి. ప్రాచీన, నవీన గురువందనాలు సభక్తికంగా వీటికి జతపడతాయి. బాలస్వామికి యోగపట్టాను శ్రీ చరణులు అనుగ్రహిస్తారు. ఈ మహత్కార్యంలో భాగం పంచుకునేందుకు ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల నుంచే కాకుండా దేశవిదేశాల నుంచీ భక్తకోటి తరలిరానుంది. తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈ.ఎస్.ఎల్. నరసింహన్, ముఖ్యమంత్రులు కె. చంద్రశేఖరరావు, వై.ఎస్. జగన్మోహనరెడ్డి తదితర పెద్దల సమక్షంలో కార్యక్రమం జరుగుతుంది.

భక్తి ఉద్యమసారథి బాలస్వామి..

శ్రీశారదా పీఠం ఉత్తరాధికారిగా నియమితులయ్యే కిరణ్‌కుమారశర్మ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం. 1993 ఏప్రిల్ 4 విశాఖలో జన్మించారు. తల్లిదండ్రులు పోణంగి హనుమంతరావు, ప్రభావతమ్మ. వీరిది మధ్యతరగతి కుటుంబం. హనుమంతరావు ఇద్దరు పిల్లలలో పెద్దవాడు కిరణ్‌కుమారశర్మ మూడవ తరగతి చదువుతుండగా యాదృచ్ఛికంగా తల్లిదండ్రులతో కలిసి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామిని దర్శించే భాగ్యం కలిగింది. బాలకిరణుడు మహాస్వామి కంటికి అపరశంకరునిగా గోచరించారు. అద్భుత ముఖవర్చస్సుతో, బ్రహ్మజ్ఞాన సముపార్జనార్హతతో కళకళలాడుతూ పిల్లవాడు కనిపించడం స్వామివారిని విశేషంగా ఆకర్షించింది. వెనువెంటనే తల్లిదండ్రులతో మాట్లాడారు. లౌకిక విద్యకు స్వస్తి పలికించి పిల్లవాణ్ణి పీఠానికి చేర్చమని సూచించారు.

పీఠానికి వచ్చిన నాటినుంచీ కిరణ్‌కుమారశర్మ జీవితం పూర్తిగా మారిపోయింది. ఆంగ్ల విద్య మరిగిపోయింది. అంతఃచక్షువులకు సంబంధించిన వేదాధ్యయనం మొదలైంది. సంధ్యావందనంతో ప్రారంభమైన చదువు షోడశకర్మలు, పంచదశ కర్మలూ దాటింది. స్మార్తం హృదయగతమైంది. ద్వాదశి విశ్వనాథం, ఉప్పులూరి సంతోష్‌కుమార్ శర్మల గురుత్వంలో కుమారశర్మ రాటుదేలుతూ వచ్చారు. రాణి దక్షిణామూర్తిగారి వద్ద ఉపనిషత్తులు, కారికలు, అరుణం పూర్తి చేశారు. దక్షిణామూర్తి, గిరీశశర్మ అధ్యాపకత్వంలో కృష్ణయజుర్వేదాన్ని అస్థిగతం చేసుకున్నారు. వ్యావహారిక సంస్కృతగ్రామంగా ప్రపంచంలోనే ప్రసిద్ధమైన కన్నడసీమలోని మత్తూరు వాస్తవ్యులు అరుణావధాని, బోధనలో మెళకువలు తెలిసిన ఇరుకు విద్యాసాగరశర్మ వంటి గురువుల నుంచి సంస్కృతం నేర్చుకున్నారు. శ్రీ చరణుల వద్దనే కిరణ్‌కుమార శర్మ తర్క, సాంఖ్య, యోగ, వేదాంత, మీమాంసలతో పాటుగా వేదాంగాలను, ఉపనిషత్తులను అధ్యయనం చేశారు. మహాస్వామి ప్రధాన శిష్యునిగా మారిపోయారు. బాలస్వామిగా ప్రఖ్యాతమయ్యారు. రామేశ్వరం నుంచీ హిమాలయాలవరకూ స్వరూపానందేంద్రతో కలిసి విశేష పర్యటనలు జరిపారు. ఆ రకంగా మహాస్వామి అడుగులలో అడుగులు కదుపుతూ శిష్య తురీయాశ్రమ సన్యాస దీక్షా స్వీకరణకు సిద్ధమయ్యారు.

విశ్వజనీనమైన స్వధర్మాన్ని రానున్న కాలాన బాలస్వామి కుమారశర్మ మునుముందుకు నడిపిస్తారనేదే భక్తజనుల ఆశ. ఆకాంక్ష.

– డాక్టర్ చింతకింది శ్రీనివాసరావు
సీనియర్ పాత్రికేయులు

నిర్వహణ:
డి.వి.ఆర్. భాస్కర్

బాల స్వామి యోగ్యుడు

అదిశంకరుడు, సచ్చిదానందేంద్రుడు, అద్వైతానందేంద్రుడు వీరి పరంపరగా శారదా పీఠం నడుస్తూ వస్తోంది. దీనికి ఉత్తరాధికారిగా కిరణ్‌కుమారశర్మ వ్యవహరించబోతున్నారు. వీరి సన్యాసనామం వేరుగా ఉంటుంది. దానిని శిష్యతురీయాశ్రమదీక్ష స్వీకార సమయంలో వెల్లడి చేస్తాం. కిరణ్‌కుమార శర్మ యోగ్యులు. వేదవేదాంగాలు చదువుకున్నవారు. వారి నేతృత్వంలో శ్రీ శారదా పీఠం మరిన్ని సత్కార్యాలు చేయనుంది.

- స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి

పూర్వజన్మ సుకృతం

బంగారం లాంటి మా అబ్బాయిని స్వరూపానందేంద్ర స్వామివారే మేలిమి బంగారంలా తయారు చేశారు. ధర్మ పరిరక్షణకోసం వినియోగిస్తున్నారు. ఇంతకంటే ఏ తల్లిదండ్రులకయినా కావలసింది ఏముంటుంది. అందుకే విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారిగా బాబు నియమితులవుతున్నారని తెలిసి సంతోషించాం. కిరణ్‌కుమారశర్మ ఇంతవరకూ మా అబ్బాయి. ఇప్పుడు జగద్గురువు స్థానానికి చేరారు. ఇది మా పూర్వజన్మ సుకృతం.

- పోణంగి హనుమంతరావు, ప్రభావతమ్మ,
కిరణ్‌కుమారశర్మ తల్లిదండ్రులు

స్వామి అడుగుజాడల్లో...

విశాఖ శ్రీ శారదాపీఠం విలక్షణమైనది. బాధ్యతాయుతమైనది. ఆదిశంకరాచార్యులవారందించిన చైతన్యంతో నడుస్తోంది. శ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి అడుగుజాడల్లో నడిచి మరిన్ని ధర్మపోరాటాలు చేయాలనేది నా ఆకాంక్ష. వారి సూచనలు పాటిస్తూ ధర్మప్రచారం కోసం అహరహమూ శ్రమిస్తాను. సర్వశక్తులూ ఒడ్డుతాను.

- కిరణ్‌కుమారశర్మ,
శ్రీశారదా పీఠం ఉత్తరాధికారి

ఇస్లాం వెలుగు

ఈద్ స్ఫూర్తిని కొనసాగించాలి

'ఈద్' ముగిసి నాలుగు రోజులు గడిచి పోయ్యాయి. నెలరోజులపాటు ఆరాధనలు, సత్కార్యాలు, సదాచారాల్లో మునిగి తేలిన ముస్లిం సమాజం, తమకంతటి పరమానందాన్ని పంచిన పవిత్ర రమజాన్ మాసానికి ఘనంగా వీడ్కోలు పలికింది. అయితే ఈద్ ముగియడంతోనే శుభాల పర్వానికి తెరపడకూడదు. రమజాన్ నెల్లాళ్ళూ ముస్లిదులు ఏ విధంగా కళకళలాడాయో, అలాగే రమజాన్ తరువాత కూడా నమాజీలతో కళకళలాడేలా చూడాలి.

రమజాన్‌లో కనిపించిన సేవాభావం, దాతృస్వభావం, న్యాయబద్ధత, ధర్మశీలత, వాగ్దాన పాలన, ప్రేమ, సోదరభావం, సహనశీలత, పరోపకారం, క్షమ, జాలి, దయ, త్యాగ భావం రమజాన్ అనంతరమూ ఆచరణలో ఉండాలి. అసత్యం, అబద్ధం పలకకపోవడం, అశ్లీలానికి పాల్పడక పోవడం, చెడు వినకపోవడం, చూడకపోవడం, సహించకపోవడంతోపాటు, అన్నిరకాల దుర్గుణాలకు దూరంగా ఉండే సుగుణాలు నిరంతరం కొనసాగాలి. తొలకరి జల్లుతో బీడువారిన పుడమి పులకించినట్లు, రమజాన్ వసంతాగమనంతో నైతిక వర్తనంలో, ఆధ్యాత్మిక ప్రగతిలో గణనీయమైన వృద్ధివికాసాలు జరిగాయి. అనూహ్యమైన మానవీయ పరివర్తనకు బీజం పడింది. ఇప్పుడది నిలబడాలి, నిరంతరం కొనసాగాలి ఈ వృద్ధి వికాసాలు ఒక్క నెలకే పరిమితం కాకూడదు. మనిషిని మనీషిగా మార్చడానికే ఈ శిక్షణకు ఏర్పాటు చేసింది ఇస్లాం.

నిజానికి ఇస్లాం బోధనలు చాలా సరళం, సంపూర్ణం, సమగ్రం, స్పష్టం, స్వచ్ఛం, నిర్మలం. మానవులు వీటిని ఆచరిస్తే, అనుసరిస్తే నైతిక, ఆధ్యాత్మిక, సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలన్నిటినీ సమన్వయ పరచగలరు. వీటిమధ్య ఒక సమతుల్యతను సాధించగలరు. ఈ రంగాలన్నింటా దైవాభీష్టానికి అనుగుణంగా నడుచుకోవడం ద్వారా ప్రతి పనినీ ఆరాధనగా మలచుకోగలరు. మానవుల ప్రతి పనినీ ఆరాధనా స్థాయికి చేర్చిన ధర్మం ఇస్లాం.

అందుకే పవిత్ర రమజాన్ నెలలో వారి శిక్షణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది ధర్మం. ఇక దాన్ని సద్వినియోగం చేసుకోవడమైనా, దుర్వినియోగం చేసుకోవడమైనా మన చేతుల్లోనే ఉంది. అందుకని రమజాన్ స్ఫూర్తిని కొనసాగించాలి. అప్పుడే రోజాల ఉద్దేశ్యం నెరవేరుతుంది. పండుగ ఆనందానికి పరమార్థం చేకూరుతుంది. భావిజీవితాలు సుఖ సంతోషాలతో గడిచిపోతాయి. సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తుంది. దోపిడీ, పీడన, అణచివేత, అసమానతలు లేని చక్కని ప్రేమపూరితమైన సుందరసమాజం ఆవిష్కృతమవుతుంది.

– ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

ఆలయం ఆగమం

కోష్ఠ దేవతలు

మానవుడి దేహంలో శిరసు ఎంత ప్రాధాన్యమో గర్భగుడి అంత ముఖ్యమైనది. గర్భగుడికి దక్షిణ, పడమర, ఉత్తర దిక్కులలో దేవకోష్ఠములనే పేరుతో అలంకారయుతంగా గూడును ఏర్పాటు చేసి అందులో దేవతలను ప్రతిష్ఠిస్తారు. ఆ దేవతలను కోష్ఠ దేవతలంటారు. గర్భగృహం అంతర్భాగమే కాదు బహిర్భాగం కూడా దేవతా నిలయమే. శివాలయాల్లో కోష్ఠదేవతలుగా దక్షిణంలో దక్షిణామూర్తి, పశ్చిమాన లింగోద్భవమూర్తి లేక విష్ణువు, ఉత్తరంలో బ్రహ్మ ఉంటారు. విష్ణ్వాలయంలో దక్షిణభాగంలో దక్షిణామూర్తి లేదా నరసింహస్వామి, పశ్చిమంలో వైకుంఠమూర్తి, ఉత్తరాన వరాహమూర్తి ఉంటారు. అమ్మవారి ఆలయంలో బ్రాహ్మీ, మాహేశ్వరీ, వైష్ణవీ అనే దేవతలు ఉంటారు.

ఇలా ఏ ఆలయమైనా మూడు దిక్కులలోని ముగ్గురు దేవతలు సాత్త్విక, రాజస, తామస గుణాలకు అధిదేవతలు. భక్తుడు ఒక్కో ప్రదక్షిణ చేస్తూ ఒక్కో దేవుణ్ణి దర్శిస్తూ ఒక్కో గుణాన్ని ఉపశమింప జేసుకుంటూ... త్రిగుణాతీతుడైన, గర్భగుడిలో నెలకొని ఉన్న దైవాన్ని దర్శించుకోవడానికి సన్నద్ధం అవుతాడు. అంతేగాక ఒక్కోదేవుడూ ఒక్కోరకమైన తాపాన్ని అంటే ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆదిదైవికాలనే తాపత్రయాలను తీరుస్తారు. ఆ త్రిగుణాలను ఉపశమింపజేసి, తాపత్రయాలను దూరం చేసి అమృతమయమైన భగవద్దర్శనం కలిగేందుకు అనుగ్రహిస్తారు. కోష్ఠదేవతలు వేరైనా నిజానికి ఆ స్థానాలు త్రిమూర్తులకు చెందినవి. అందుకే ఆ సంబంధమైన దేవతా విగ్రహాలు అక్కడ కొలువుతీరి ఉంటాయి. ఆలయానికి వెళ్లే ప్రతిభక్తుడూ ఈ కోష్ఠదేవతలను దర్శించుకొని, వీలుంటే ఆరాధించుకొని వెళ్లడం ఆలయ సంప్రదాయాలలో ముఖ్యమైన విధి.

గర్భగుడికి ముందున్న అంతరాలయానికి కూడా కోష్ఠాలను ఏర్పరచి దేవతలను ప్రతిష్ఠించి పూజిస్తారు. దక్షిణభాగంలో నృత్యం చేస్తున్న వినాయకుడు, ఉత్తర భాగంలో విష్ణుదుర్గా ఉంటారు. ఈ ఐదుగురు దేవతలను కలిపి పంచకోష్ఠదేవతలంటారు. ఈ కోష్ఠదేవతలను దర్శించి భక్తులు ఇష్టార్థాలు పొందుతారు.

ఆలయం అనేక సంకేతాలకు కూడలి. ఆ సంకేతాలను శోధిస్తూ భగవదనుగ్రహాన్ని సాధిస్తే ఆలయమంత పుణ్యనిధి మరొకటి లేదు.

– కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య. ఆగమ, శిల్పశాస్త్ర పండితులు

సంగీత సాహిత్యం

నీదా ఈ కొండ!

తిరుమల మాడవీధుల్లో వెడుతుంటే సహస్ర దీపాలంకరణ చేసే ప్రదేశం దాటిన తరువాత ఎడమ పక్కన తిరుమలనంబి దేవాలయం ఉంటుంది. ఎవరీ తిరుమలనంబి? ఈయనకు దేవాలయం ఏమిటి? పూర్వం శ్రీరంగంలో యమునాచార్యులవారు శిష్యులందర్నీ కూర్చోబెట్టుకుని 'బ్రాహ్మీ ముహూర్తంలో వేంకటేశ్వర స్వామివారి అభిషేకానికి కావలసిన జలాలను తీసుకు రావడానికి వేంకటాచలం మీద ఎవరయినా ఉండగలరా?' అని అడిగితే తిరుమలనంబి దానికి సిద్ధపడ్డాడు. ఆయనను శ్రీశైలపూర్వులు అని కూడా అంటారు. ఆయన రోజూ పాపనాశనానికి వెళ్ళి నీళ్ళు కుండతో తలమీద పెట్టుకుని మోసుకుంటూ గోవింద నామ స్మరణ చేస్తూ అభిషేకానికి తీసుకువస్తుండేవారు. ఇలా చాలా సంవత్సరాలు గడిచాయి.

వేంకటేశ్వరస్వామి బాలకిరాతుడి వేషంలో వచ్చి 'తాతా, తాతా! దాహం వేస్తోంది. నీళ్ళు పొయ్యవా? అని అడుగుతాడు. 'ఇవి స్వామివారికి అభిషేకానికి తీసుకువెడుతున్నా...తప్పుకో'' అంటూ ముందుకు సాగిపోతుంటే... బాలకిరాతుడు వెనక నుంచి బాణం వేసి కుండకు చిల్లు కొట్టి నీళ్ళు తాగుతాడు. కుండ బరువు తగ్గడం గమనించిన తిరుమలనంబి వెనక్కి తిరిగి చూసేసరికి కుండనుంచి ధారగా పడుతున్న నీటిని ఆ బాలుడు ఒడిసిపట్టి తాగుతున్నాడు.

''ఎంత దుర్మార్గపు పని చేసావురా, తాగొద్దంటే అవి తాగావా?...''అని నిందించబోతుంటే... వెంటనే ఆ బాలుడు ''తాతా! బెంగపడొద్దు. నీళ్ళకు పాపనాశనందాకా వెళ్ళడమెందుకు? ఇక్కడే ఉంది, ధార నీకు చూపిస్తాను, రా...అంటూ ఆ కొండలలోకి బాణం వేసి కొట్టాడు. ఆకాశగంగ అలా వచ్చింది.

ఆలయంలో స్వామి అర్చకులమీద ఆవహించి '' అభిషేకానికి ఈవేళ నుంచి పాపనాశనం నీళ్ళు అక్కరలేదు. ఆకాశగంగ నీళ్ళతో చెయ్యండి.'' అని పురమాయించారు. ఇప్పుడు తిరుమలనంబి దేవాలయం ఎక్కడ ఉందో అక్కడ ఆయన పర్ణశాల ఉండేది. అక్కడ అనుష్ఠానం చేసుకుని స్వామివారి అభిషేకానికి పాపానాశనం నుంచి రోజూ తెల్లవారుఝామునే చాలా సంవత్సరాలపాటు నీళ్ళు మోసుకొచ్చారు. అలా ఆయన్ని ఆప్యాయంగా తాతా! అని పిలుస్తూ ఆయన్ని తరింపచేసావా, ఎంత సులభ సాధ్యుడవయ్యా తండ్రీ అని చెప్పడానికి....''అచ్చపు వేడుకతోడ ననంతాళ్వారు వారికి/ముచ్చిలి వెట్టికి మన్ను మోసినవాడు/మచ్చిక దొలక తిరుమలనంబి తోడుత నిచ్చనిచ్చమాటలాడి నోచినవాడు/'' అనీ అన్న మాచార్యులవారు కీర్తన చేసారు.

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

మరి ఈ అనంతాచార్యులవారెవరు? ఈయన కొండమీద స్వామివారికి పూలుగుచ్చి దండలు సిద్ధం చేసేవారు. ఈయన ఒక రోజున తనపనిలో నిమగ్నమై ఉండగా రమ్మనమని స్వామివారు కబురు పంపారట. దానికి ఆచార్యులవారు ''ఆయనకు వేరేపని ఏముంది కనుక, హాయిగా పీఠమెక్కి కూచుంటాడు. కబుర్లకోసం నాకు రావడం కుదరదు' అని చెప్పిపంపి సాయంత్రం ఆ దండలన్నింటినీ గౌరవంగా ఒక బుట్టలో పెట్టుకుని వెళ్ళాడు.

''నేను రమ్మంటే రానప్పుడు, నీ పూలదండలు నాకెందుకు, అక్కరలేదు పో!'' అని స్వామివారు కసురు కున్నారట. దానికి అనంతాచార్యులవారు 'నీవెవరు నన్ను పొమ్మనడానికి. నీదా ఈ కొండ? వరాహ స్వామిదగ్గర నీవు ఎలా పుచ్చుకుని వచ్చావో, అలా మా గురువుగారు వెళ్ళమంటే నేను వచ్చా. గురువుగారు దండలిమ్మన్నారు. వచ్చి ఇస్తుంటా. పుచ్చుకుంటే పుచ్చుకో. లేదంటే ఊరుకో. ఇక్కడ ఈ తలుపు కొయ్యకు తగిలించి పోతున్నా. నీ ఇష్టం. నేను మాత్రం నా పని వదిలి కబుర్లకు రాను'' అని చెప్పి వెళ్ళిపోతుంటే స్వామి వారే వెంటపడి ఆయనను బుజ్జగించి వెనక్కి తీసుకొచ్చారట. అంత పిచ్చి భక్తి చూపిన అనంతాళ్వారు వారికి వెట్టిచేసావా స్వామీ'' అని అన్నమయ్య అంటున్నారు.

సువార్త

దేవుని దయ ఉంటే... కొండ భూమి కూడా సాగు భూమే!



జీవితంలో సవాళ్లు, భయాలు లేని వారెవరు? కాకపోతే వాటికి లోబడి జీవించడం మానేసి బతుకు వెళ్లదీస్తున్నవారు చాలామందైతే, వాటిని అధిగమించి నిర్దిష్ట లక్ష్యాలను చేరుతూ సాఫల్యంతో జీవించే వాళ్ళు మాత్రం చాలా కొద్దిమంది. యూదా గోత్రపువాడైన కాలేబు ఆ రెండో కోవకు చెందినవాడు. 'నాకు కొండప్రాంతాన్ని ఇవ్వు, ఎంతో బలాఢ్యులైన అనాకీయులుండే ప్రాకారాల పట్టణాలక్కడ ఉన్నా, యెహోవా సాయంతో నేను అదంతా స్వాధీనం చేసుకుంటాను' అని కాలేబు వాగ్దాన దేశంలో స్వాస్త్యాలను పంచుతున్న యెహోషువాను అడిగాడు .అప్పుడాయనకు 85 ఏళ్ళు! సారవంతమైన నేల, సులభంగా స్వాధీనం చేసుకోవడానికి వీలుగా బలహీనులుండే పట్టణాలివ్వమని అడగడం సాధారణంగా 'తెలివైనవారు' చేసేపని. ఈ లోకం దష్టిలో 'తెలివి' అంటే దేన్నైనా సులభంగా, సునాయాసంగా వశం చేసుకోవడమే కదా? కానీ 85 ఏళ్ళ కాలేబు హృదయంలో అసాధారణమైన విశ్వాసానికే తప్ప అలాంటి చౌకబారు ఆలోచనలకు తావులేదు. ఇశ్రాయేలు దేశాన్ని వేగు చూడమని మోషే పంపిన 12 మందిలో కాలేబు, యెహోషువ అనే ఇద్దరు తప్ప మిగిలిన 10 మంది అక్కడి ప్రజలు, పట్టణాలను చూసి బెదిరిపోయి వెనక్కి తిరిగి ఐగుప్తుకెళ్లి బానిసలుగా బతకడమే మేలని వాపోయారు. కానీ దేవుడే మనతో ఉన్నాడు కాబట్టి ఆ దేశాన్ని చిటికెలో స్వాధీనం చేసుకోవచ్చునన్నారు కాలేబు, యెహోషువ.. ఇపుడు అదే కొండంత విశ్వాసం, చెట్టంత గుండెతో తనకు కొండ ప్రాంతాన్నివ్వాలంటున్నాడు. కాలేబు. పిరికితనం పుట్టుకతోనే వస్తుంది, ధైర్యం, తెగింపు మాత్రం దేవుని ఎరిగిన జ్ఞానంతో, దేవుడు నాతో ఉన్నాడన్న విశ్వాసంతో సమకూరుతుంది.

సవాళ్లు, సమస్యలు లేని సాఫీ జీవితాన్ని కోరుకోవడం మంచిదే. కాకపోతే పుట్టడానికి గిట్టడానికి తప్ప మరెందుకూ పనికిరాని పుట్టలోని చెదలకు మనకు అపుడు తేడా ఉండదు. సామాజిక బాధ్యతల నెరవేర్పు కోసం అత్యంత ఉదాత్తమైన ఆశయాలతో నిర్మించబడిన మనిషి 'నేను, నా కుటుంబం' అనే గిరి దాటకుండా బతకాలనుకుంటే, దేవుడు కాదనడు. కానీ మనిషి తనను తాను అలా నియంత్రించుకోవడం చూసి దేవుడు తప్పకుండా నొచ్చుకుంటాడు. మరయంత్రాన్ని, ఎలక్ట్రిసిటీని, టెలిఫోన్‌ను, రేడియోను, విమానాలను, కంప్యూటర్లను ఇలా ఎన్నింటినో కనుగొని మన సామాజిక జీవనాన్ని సులభతరం చేసిన వారంతా అనేక సవాళ్లనెదుర్కొని, అడుగడుగునా కష్టాలపాలై జీవించినవాళ్ళే. అయితే తమ కృషి, పట్టుదల ద్వారా తమ ప్రత్యేకతను చాటుకొని వాళ్ళు సమాజానికి దిశా నిర్దేశం చేశారు. ఆయుష్షును నిస్పృహతో అరవై, డెబ్బై అంటూ నంబర్లతో నిర్వచించే వాళ్లకు జీవితం విలువ, జీవితాన్ని నడిపే దేవుని విలువ తెలియదు. తన 85 ఏళ్ళ జీవితంలో 45 ఏళ్ళు కాలేబు ఐగుప్తులో ఫరో బానిసగా దుర్భరంగా బతికాడు, ఆ తర్వాత 40 ఏళ్ళు అరణ్యంలో ఒక లక్ష్యం అంటూ లేకుండా అందరితో కలిసి బతకాల్సి వచ్చింది. ఇపుడు వాగ్దాన దేశంలో. సమాధికి సిద్ధంగా ఉన్నామని అంతా భావించే 85 ఏళ్ళ వయసులో, కొండప్రాంతాన్ని తన కిస్తే కొట్లాడి దాన్ని స్వాధీనం చేసుకొంటానని ప్రకటిస్తున్నాడు. అదే చేశాడు కూడా. దేవుణ్ణి ప్రసన్నుని చెయ్యడమే కాదు, ఆయన్ను ఆశ్చర్యపరిచే విశ్వాసం ఇది. దేవుడు తమతో ఉన్నాడని నమ్మేవాళ్ళెపుడూ ఆయన ఆశీర్వాదాలకు నిలయంగానే ఉంటారు. వాళ్ళెక్కడ కాలు పెడితే అక్కడికి ఆశీర్వాదాలు కూడా వెళ్తాయి. 'వారు బాకాలోయలో వెళ్తూ దాన్ని జలమయం చేస్తారన్నది దేవుని వాగ్దానం (కీర్తన 84:6). కొందరు కాలు పెడితే పచ్చని స్థలాలు కూడా ఎడారులవుతాయి, మరికొందరు నడిస్తే అది ఎడారైనా నీటి పూటలతో నిండి సస్యశ్యామలమవుతుంది. విశ్వాసుల బాటను దేవుడే అలా మార్చుతాడు

– రెవ.డా.టి.ఎ.ప్రభుకిరణ్
prabhukirant@gmail.com

గురు సన్నిధి

విద్వన్మణి గణపతిముని



దేశం నలుమూలలనుంచీ వచ్చిన కవులూ, పండితులతో నవద్వీప పండితసభ కోలాహలంగా ఉంది. సభలో నెగ్గినవారి పాండిత్యానికి తగ్గట్టు బిరుదులను ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆ సభలో తన సత్తా నిరూపించుకోడానికి వచ్చాడో తెలుగు యువకుడు. అతడు సకల శాస్త్ర పారంగతుడు. ఆశుకవితా దురంధరుడు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆసేతు హిమాచలమంతా కీర్తించిన ఆ ప్రతిభామూర్తియే అయ్యలసోమయాజుల గణపతిముని.

వినాయకుడి అనుగ్రహంతో జన్మించినందున తల్లిదండ్రులు పెట్టినపేరు గణపతి. చిన్నతనంలోనే పురాణ-ఇతిహాసాలతోబాటు జ్యోతిష్యశాస్త్రాన్ని కూడా కరతలామలకం చేసుకున్నారు.

ఆనాటి పండిత లోకంలో గొప్ప పేరు ప్రఖ్యాతులు గాంచిన నవద్వీపసభలో గణపతిముని తన పాటవాలను నిరూపించుకుని'కావ్యకంఠ' బిరుదును పొందారు. తత్త్వచింతనలో శంకరుడిని, కావ్యమాధుర్యంలో కాళిదాసుని తలపించే కవిత్వం గణపతిమునిదని ఆనాటి పండితులు అభిప్రాయ పడ్డారు. వారి రచనల్లో ఉమాసహస్రం, ఇంద్రాణీ సప్తశతి, ఉమాశతకం, రమణగీత, దశమహావిద్యలు వంటి గ్రంథాలు ముఖ్యమైనవి.

నాయనగారు..!

తీవ్రమైన తపోకాంక్షతో అరుణాచలం చేరిన వీరిని చూసి అక్కడున్న బ్రాహ్మణస్వామి తమ దీర్ఘకాలిక మౌనాన్ని వీడి 'నాయనా' అని ప

ఆ మూడూ ముఖ్యం

రకుల్‌ప్రీత్ సింగ్

ఎలాంటి అమ్మాయి కావాలి? అని సాధారణంగా అబ్బాయిల్ని అడిగితే ఫలానా హీరోయిన్‌లా ఉండాలి అని సమాధానం చెబుతారు. మరి ఏకంగా హీరోయిన్‌కే ఎలాంటి వాడు కావాలి? అంటే 'గ్రీకువీరుడు...' పాట పాడతారు. కానీ అదంతా సినిమాల్లో, నార్మల్ లైఫ్‌లో మూడు లక్షణాలు ఉండాలనుకుంటున్నాను అంటున్నారు రకుల్ ప్రీత్ సింగ్. ఈ మూడు లక్షణాలు ఏంటంటే... నేను హీల్స్ వేసుకున్నా తనని తలెత్తుకు చూసేలా ఉండాలి. అంటే మంచి ఎత్తుండాలి. తనకు జీవితంలో ఓ ప్యాషన్ ఉండాలి. అది ఏ రంగంలో అయినా సరే. అందులో పెద్ద సక్సెస్‌ఫుల్ కానక్కర్లేదు. తన జీవితంలో ఒక విజన్‌తో ఉండాలి. ఇంక మూడోది.. నిజాయతీపరుడై ఉండాలి. సెన్సాఫ్ హ్యూమర్ కూడా బాగా ఉండాలి'' అని పేర్కొన్నారు రకుల్.


మమ్ముట్టి

యుద్ధానికి సై

మలయాళ నటుడు మమ్ముట్టి తన కొత్త చిత్రం కోసం యోధుడిలా మారిపోయారు. ఆయన హీరోగా పద్మకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'మమంగం'. పీరియాడికల్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వేణు కున్నప్పిల్లి నిర్మిస్తున్నారు. మలయాళ, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. 'యుద్ధానికి సిద్ధం' అన్నట్టు మమ్ముట్టి ఫోజుని గమనించవచ్చు. 'ఈ ఫస్ట్‌లుక్‌ని సాధారణంగా ఫొటోషూట్ జరిపినట్టు కాకుండా యాక్టర్స్ అందరూ ఆ సన్నివేశాన్ని నటిస్తుంటే ఈ ఫొటోలను తీసి ఫస్ట్‌లుక్‌గా రిలీజ్ చేశాం' అని చిత్రబృందం తెలిపింది. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదలకానుంది.

నాని

ఎంట్రీ అప్పుడే

నాని, సుధీర్‌బాబు హీరోలుగా నటిస్తున్న చిత్రం 'వి'. ఈ చిత్రానికి ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో అదితీరావు హైదరీ, నివేదా థామస్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సుధీర్‌బాబు వర్కౌట్స్ చేసి బరువు కూడా తగ్గారు. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ మొదలైంది. ఇందులో సుధీర్‌బాబు పోలీసాఫీసర్‌గా కనిపిస్తారని, నానిది విలన్ పాత్ర అని టాక్. జూలై రెండోవారంలో నాని ఈ సినిమా షూటింగ్ లొకేషన్‌లో జాయిన్ అవ్వనున్నట్లు తెలిసింది. శ్రీవెంకటేశ్వర కియేషన్స్ పతాకంపై అనిత సమర్పణలో శిరీష్, లక్ష్మణ్, హర్షిత్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మరి.. నాని ప్రస్తుతం ఏం చేస్తున్నారు అంటే 'గ్యాంగ్‌లీడర్' సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 30న విడుదల కానుంది.

అజిత్

నువ్వా.. నేనా?

తమిళ నటుడు అజిత్ బైక్, కార్ రేసింగ్స్ పట్ల భలే ఇంట్రెస్ట్‌గా ఉంటారు. కొన్నిసార్లు ఆయన రేసింగ్ పోటీలో పాల్గొన్నారు కూడా. ఈ రేసింగ్ మజాను ఆయన వెండితెరపైకి తేచ్చే ఆలోచనలో ఉన్నారని తెలిసింది. తన తర్వాతి సినిమాలోఅజిత్ కార్ రేసర్‌గా కనిపించబోతున్నారని టాక్. ఈ సినిమాకు బోనీకపూర్ నిర్మాతగా వ్యవహరించనున్నారు. హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తారట. ఈ సినిమా షూటింగ్‌ను ఆగస్టులో ప్రారంభించాలనుకుంటున్నారు. ముఖ్యంగా ఫారిన్ లొకేషన్స్‌లో మేజర్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. సౌతాఫ్రికా, మిడిల్ ఈస్ట్, బుడాపెస్ట్ లొకేషన్స్‌ను ఫైనలైజ్ చేసే ఆలోచనలో ఉన్నారట టీమ్. ఈ సినిమాను తమిళం, హిందీ భాషల్లో తెరకెక్కించనున్నారని కోలీవుడ్ టాక్. ఒకవేళ ఇదే నిజమైతే.. దాదాపు 18ఏళ్ల తర్వాత ఓ హిందీ సినిమాలో నటిస్తున్నారు అజిత్. 2001లో షారుక్ ఖాన్ నటించిన 'అశోక' సినిమాలో అజిత్ ఓ చితన్న పాత్ర చేశారు. మళ్లీ ఇన్నాళ్లకు రేస్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కనున్న సినిమాలో నటించడానికి రెడీ అవుతున్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే.. హెచ్. వినోద్ దర్శకత్వంలో బోనీకపూర్ నిర్మాణంలో అజిత్ నటించిన 'నెర్కొండ పరవై' చిత్రం ఈ ఏడాది ఆగస్టులో విడుదల కానుంది.

ఊరి ప్రజల కోసం...

బ్రహ్మయ్య, నరేంద్ర, సప్తగిరి, జీవిఎన్ రెడ్డి, అరుణ్ పవార్

హాస్యనటుడు సప్తగిరి హీరోగా నటించిన తాజా చిత్రం 'వజ్ర కవచధర గోవింద'. ఈ చిత్రంలో వైభవీ జోషీ కథానాయికగా నటించారు. అరుణ్ పవార్ దర్శకత్వంలో నరేంద్ర యెడల, జీవీఎన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ బ్రహ్మయ్య తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా సప్తగిరి మాట్లాడుతూ– ''సప్తగిరి ఎక్స్‌ప్రెస్, సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' సినిమాల్లో హీరోగా నటించాను. ఒకటి హిట్ సాధిస్తే, మరొకటి మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ చిత్రం నాకు పేరు, డబ్బు రెండూ తీసుకురావాలని కోరుకుంటున్నాను. చిన్న బడ్జెట్ సినిమా అయినా బయట మంచి స్పందన లభిస్తోంది. అప్పారావు, అవినాష్ ఇందులో చాలా మంచి పాత్రలు చేశారు. టీమ్ అందిరికీ థ్యాంక్స్. ప్రేక్షకులు మా సినిమాను ఆదరించాలి'' అన్నారు. ''సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది. సప్తగిరి బాగా నటించారు. ఎంత బడ్జెట్ అయినా ఫర్వాలేదని నిర్మాత నాకు భరోసా ఇచ్చారు'' అన్నారు అరుణ్‌పవార్. ''ఒక ఊరి ప్రజలను హీరో ఏ విధంగా కాపాడాడు? అన్నదే ఈ చిత్రం కథ. మా ప్రాణం పెట్టి ఈ సినిమా తీశాం. మమ్మల్ని ఇంతదూరం నడిపించిన సప్తగిరిగారికి థ్యాంక్స్'' అన్నారు నిర్మాతలు. ''32 ఏళ్లుగా డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సప్తగిరితో పాటు టీమ్ అందరికీ థ్యాంక్స్'' అన్నారు బ్రహ్మయ్య.

బుద్ధ ప్రసాద్, సంజయ్‌కిషోర్, చిరంజీవి, తనికెళ్ల, బ్రహ్మానందం, తమ్మారెడ్డి, రోజారమణి, రేలంగి, అలీ

తెలుగువాడిగా పుట్టడం అదృష్టం

- చిరంజీవి

''నేను అభిమానించే నటుల్లో ఎన్వీఆర్, సావిత్రి, కన్నాంబ ముఖ్యులు. వారి నటన సహజంగా ఉంటుంది. ఎన్వీఆర్ నటునిగా ఒక ఎన్‌సైక్లోపీడియా'' అని నటుడు చిరంజీవి అన్నారు. భారతీయ సినీ పరిశ్రమలో విలక్షణ నటునిగా చిరకాలం గుర్తుండిపోయె నటుడు ఎన్వీ రంగారావు. ఆయనపై రచయిత, జర్నలిస్ట్, 'సంగం' అకాడమీ వ్యవస్థాపకుడు సంజయ్‌కిషోర్ రచించిన 'మహానటుడు' పుస్తకాన్ని చిరంజీవి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ– ''మహానటుడు' పుస్తక రచయిత సంజయ్ కిషోర్‌ను అభినందించకుండా ఉండలేకపోతున్నాను. ఎందుకంటే పుస్తకం రచించడం ఆషామాషీ కాదు. ఎంతో నిబద్ధతతో చేయాల్సిన పని. ఎన్వీఆర్‌గారిపై నాకు అంత అభిమానం కలగటానికి కారణం మా నాన్నగారు. ఆయనకి నటనంటే ఎంతో ఇష్టం. అప్పట్లో ఆయన డ్రామాలు వేస్తూ ఉండేవారు. సినిమాల్లో నటించాలని కోరిక ఉన్నా అప్పటి ఆర్థిక స్తోమత దృష్ట్యా చేయలేకపోయారు. కానీ నాన్నగారు బాపట్లలో ఉద్యోగం చేస్తున్నప్పుడు అనుకోకుండా చిన్న పాత్రలు చేసే అవకాశం వచ్చింది. 'జగత్ కిలాడీ', 'జగత్‌జంత్రీలు' సినిమాల్లో ఎన్వీఆర్‌గారితో నటించే అవకాశం మా నాన్నకు వచ్చింది. అది ఆయన చేసుకున్న అదృష్టం. షూటింగ్ నుండి నాన్న ఇంటికి వచ్చిన తర్వాత.. సెట్లో ఎన్వీఆర్‌గారు ఎలా మాట్లాడతారు? ఎలా నటిస్తారు? అని చెప్పేవారు. ఆ విధంగా రంగారావుగారి మీద నాకున్న అభిమాన బీజాన్ని నాన్నగారే వేశారేమో. రామ్‌చరణ్ సినిమాల్లోకి రావాలి అనుకున్నప్పుడు ఎన్వీఆర్‌గారి గురించి చెప్పి, ఆయన సినిమాలు చూపించేవాడిని. మానాన్న గారి దగ్గరి నుండి నేను, నా నుంచి రామ్‌చరణ్ ఎన్వీఆర్‌గారి నుంచి స్ఫూర్తి పొందాం. అలాంటి మహానటుడు, గొప్పనటుడు తెలుగువాడిగా పుట్టడం మనం చేసుకున్న అదృష్టం. నేను నటుడు కావటానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తిని ఒక్కసారి కూడా నేను చూడలేకపోయానే, ఒక్క ఫొటోగ్రాఫ్ కూడా లేదే అనేది తీరని కోరికగా మిగిలింది. అలాంటిది ఆయనపై వచ్చిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించటంతో ఆ బాధ తీరింది'' అన్నారు. కాగా 'మహానటుడు' తొలి ప్రతిని హరనాథ్‌బాబు లక్షా వేయి నూటపదహారు రూపాయలకు కొనుగోలు చేశారు. నటులు రావికొండలరావు, రోజారమణి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, అలీతో పాటు, కిమ్స్ హాస్పిటల్స్ అధినేత బొల్లినేని కృష్ణయ్య, మండలి బుద్ధ ప్రసాద్, ఎస్పీ రంగనాథ్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

శింబు

చలో మలేషియా

దాదాపు ఇరవై రోజులకు సరిపడ సామాన్లు సర్దుకునే పనిలో ఉన్నారు హీరో శింబు. ఇంతకీ ఎక్కడికెళుతున్నారనేగా మీ సందేహం. ఆయన మలేషియాకు వెళ్లబోతున్నారు. శింబు హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో 'మనాడు' అనే పొలిటికల్ థ్రిల్లర్ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో కల్యాణీ ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటిస్తారు. ఈ సినిమాలోని పాత్ర కోసం శింబు బరువు తగ్గడమే కాకుండా, మార్షల్ ఆర్ట్స్‌లో ఫారిన్‌లో స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఈ సినిమా షూటింగ్ ఈ నెల 25న ప్రారంభం కానుందని కోలీవుడ్ సమాచారం. ఈ షెడ్యూల్ దాదాపు నెల రోజులు ఉంటుందట. మలేషియాలో హీరోహీరోయిన్లపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు కొన్ని యాక్షన్ సీన్స్‌ను కూడా ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.


శ్రద్ధా కపూర్

ఇట్స్ సాహో టైమ్

'స్ట్రీట్‌డ్యాన్సర్ త్రీడీ', 'చీఛోరే', 'భాగీ 3', 'సాహో' ఇలా వరుస సినిమాల షూటింగ్స్‌తో బిజీబిజీగా ఉంటున్నారు బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధాకపూర్. ఒక్కో సినిమా కోసం ఒక్కో లొకేషన్‌కి వెళ్తున్నారీ భామ. ప్రస్తుతం 'సాహో' సినిమా షూటింగ్‌లో పాల్గొనడం కోసం హైదరాబాద్ వచ్చారామె. ఈ చిత్రంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రద్ధాకపూర్ కథానాయికగా నటిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఓ స్టూడియోలో వేసిన సెట్‌లో హీరో హీరోయిన్లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని తెలిసింది. నైట్ షూట్ జరుగుతోంది. ఇలా ప్రస్తుతం శ్రద్ధాకు 'సాహో' టైమ్ వచ్చింది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 15న విడుదల చేస్తున్నారు. హైదరాబాద్‌లో శ్రద్ధా ల్యాండ్ అవడానికి ముందు 'స్ట్రీట్‌డ్యాన్సర్ త్రీడీ' చిత్రం కోసం దుబాయ్ వెళ్లొచ్చారు శ్రద్ధా. ఇందులో వరుణ్ ధావన్ హీరో. ఈ సంగతులన్నీ పక్కనపెడితే.... సౌత్ కొరియన్ మూవీ 'మిస్‌గ్రానీ' బాలీవుడ్ రీమేక్‌లో శ్రద్ధాకపూర్ హీరోయిన్‌గా నటించబోతున్నారని తాజా బాలీవుడ్ ఖబర్.

అబ్బాయిలకు పెళ్లి సేఫ్ కాదు

శశాంక్, శాంతి శ్రీహరి, మేఘామ్ష్

దివంగత నటుడు శ్రీహరి తనయుడు మేఘామ్ష్ హీరోగా పరిచయమవుతోన్న చిత్రం 'రాజ్‌ధూత్'. నక్షత్ర, ప్రియాంక వర్మ హీరోయిన్లు. అర్జున్–కార్తీక్ దర్శకత్వంలో లక్ష్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎమ్.ఎల్.వి సత్యనారాయణ(సత్తిబాబు) నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని నటి, దర్శక–నిర్మాత జీవితా రాజశేఖర్ విడుదల చేశారు. 'ఇందుకే అంటారు.. అమ్మాయిలకు ఢిల్లీ, అబ్బాయిలకు పెళ్లి సేఫ్ కాదని' అంటూ కథానాయికతో హీరో అంటాడు. 'సూపర్ భయ్యా.. ఎవరైనా ఆటోవాడికి చెప్పు.. యెనక రాసుకుంటాడు' అంటూ నటుడు సుదర్శన్ చెప్పే డైలాగ్ టీజర్‌లో ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా జీవితారాజశేఖర్ మాట్లాడుతూ– ''శ్రీహరి–శాంతి కుమారులు చిన్ననాటి నుంచి తెలుసు. తల్లి–తండ్రిలాగే మంచి వ్యక్తిత్వం గల వారు. నా ఇద్దరు అమ్మాయిలతో పాటే వీరిద్దరూ (శశాంక్, మేఘామ్ష్) బిడ్డల్లాంటి వారు. మేఘామ్ష్, శివాత్మిక క్లాస్ మేట్స్. సినిమా టీజర్, రషస్ చూశాను. శ్రీహరిగారి కన్నా పదిరెట్లు మేఘామ్ష్ మంచి పేరు తెస్తాడనే నమ్మకం ఉంది. శ్రీహరిగారు లేని లోటును మేఘామ్ష్ తీర్చేశాడు. మేఘామ్ష్–శివాత్మికలకు మంచి కథ కూడా సిద్ధమైంది'' అన్నారు. ''తెలుగు ప్రేక్షకులు బావని(శ్రీహరి) గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు. మా బిడ్డని కూడా అలాగే చూసుకుంటారని ఆశిస్తున్నా'' అన్నారు నటి శాంతి శ్రీహరి. ''మా అమానాన్నల వల్లే ఈ స్థాయిలో నిలబడగలిగాను. జూలైలో సినిమా విడుదలవుతుంది'' అని మేఘామ్ష్ అన్నారు. ''మేఘామ్ష్ రెండో సినిమా కూడా నా బ్యానర్లోనే ఉంటుంది'' అన్నారు ఎమ్.ఎల్.వి సత్యనారాయణ. ''రచయితలగా పలు సినిమాలకు పనిచేసాం. మేం దర్శకులుగా పరిచయమవుతోన్న చిత్రమిది'' అన్నారు దర్శకులు అర్జున్–కార్తీక్. ఈ సందర్భంగా 'ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్' అభివృద్ధికి ఎమ్.ఎల్.వి సత్యనారాయణ లక్ష రూపాయలు విరాళంగా అందించారు. సంతోషం అధినేత సురేష్ కొండేటి, నక్షత్ర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎమ్.ఎస్ కుమార్ పాల్గొన్నారు.

నవ్వించి, ఏడిపించే ఆత్రేయ

స్వరూప్, నవీన్ పొలిశెట్టి, నాగ్ అశ్విన్, రాహుల్, 'మధుర' శ్రీధర్

నవీన్ పొలిశెట్టి, శృతిశర్మ జంటగా స్వరూప్‌రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ'. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మించిన ఈ సినిమా ట్రైలర్‌ని 'మహానటి' ఫేమ్ దర్శకుడు నాగ్ అశ్విన్, దర్శక–నిర్మాత 'మధుర' శ్రీధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా 'మధుర' శ్రీధర్ మాట్లాడుతూ–''ఈ టైటిల్ ఆసక్తిగా ఉంది. నవీన్ మంచి నటుడు. ఈ చిత్రం విజయం సాధించి అందరికీ మంచి పేరు రావాలి'' అన్నారు. ''లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమా నుంచి నవీన్‌తో పరిచయం ఉంది. ట్రైలర్ చూస్తుంటే కామెడీ, థ్రిల్లర్ అంశాలు కనిపిస్తున్నాయి'' అన్నారు నాగ్ అశ్విన్. ''ఏజెంట్ అనే పదం పక్కన ఇంగ్లీష్ పేర్లతో ఉన్న టైటిల్స్ చాలా ఉన్నాయి. అందుకే ఏజెంట్ పక్కన స్వచ్ఛమైన తెలుగు పేరు ఉంటే ఎలా ఉంటుంది? అనే ఆలోచనతో ఈ టైటిల్ పెట్టాం. మొదట్లో నిర్మాత రాహుల్ గారు కన్విన్స్ అవలేదు. టైటిల్ డిజైన్ చేశాక ఓకే అన్నారు. ఆత్రేయ, ప్రేక్షకుల్ని నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, థ్రిల్ చేస్తాడు'' అని స్వరూప్ రాజ్ అన్నారు. ''నవీన్ లాంటి నటుణ్ణి, స్వరూప్ లాంటి డైరెక్టర్‌ని పరిచయం చేస్తుండటం హ్యాపీ. మా సినిమా అందర్నీ ఆలోచింప చేస్తుంది'' అన్నారు రాహుల్ యాదవ్ నక్కా. ''షార్ట్ ఫిలిమ్స్‌తో నటించిన నేను ఈ చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నా. ఈనెల 21న సినిమా విడుదలవుతోంది'' అన్నారు నవీన్ పొలిశెట్టి. సంగీత దర్శకుడు మార్క్ రాబిన్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్నీ కృపాటి.

హరీశ్ కల్యాణ్

దానాల ప్రభు

తమిళ యంగ్ హీరో హరీష్ కల్యాణ్ కొత్త చిత్రం కోసం దానాలు చేసే ప్రభువుగా మారిపోయారు. ఇంతకి ఏం దానం చేస్తారు? అన్నదానమా? భూములా? కాదు. డబ్బులా? కానే కాదు. వీర్యం దానం చేస్తాడట. బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ 'విక్కీ డోనర్' తమిళ రీమేక్‌లో హరీష్ కల్యాణ్ హీరోగా నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన నాని 'జెర్సీ'లో నాని కుమారుడిగా నటించింది ఇతగాడే. ఆ సినిమా క్లైమాక్స్‌లో తండ్రి గురించి ఎమోషన్ స్పీచ్ ఇచ్చి, అందర్నీ ఆకట్టుకున్నాడు హరీష్ కల్యాణ్. ఇక అతను చేయనున్న 'విక్కీ డోనర్' రీమేక్ విషయానికొస్తే.. 'యుద్ధం శరణం' ఫేమ్ కృష్ణ మరిముత్తు ఈ రీమేక్‌ను డైరెక్ట్ చేయనున్నారు. ఈ చిత్రానికి 'దారాళ ప్రభు' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని తెలిసింది. జూన్ నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది.

సాక్షి స్పోర్ట్స్
ఆదివారం
9-6-2019

రుతురాజ్, శుబ్‌మన్ గిల్ సెంచరీలు

ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్ (125 నాటౌట్; 14 ఫోర్లు, 4 సిక్స్‌లు), శుబ్‌మన్ గిల్ (109 రిటైర్డ్‌హర్ట్; 14 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీలతో చెలరేగడంతో... శ్రీలంక 'ఎ' జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత్ 'ఎ' 10 వికెట్ల తేడాతో నెగ్గింది. బెల్గామ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 243 పరుగులు చేసింది. షెహాన్ జయసూర్య (101; 8 ఫోర్లు, సిక్స్) వరుసగా రెండో మ్యాచ్‌లోనూ సెంచరీ చేశాడు. అనంతరం భారత్ 'ఎ' 33.3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 243 పరుగులు చేసి గెలిచింది. భారత 'ఎ' జట్టు స్కోరు 226 పరుగుల వద్ద ఉన్నపుడు కండరాలు పట్టేయడంతో శుబ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ప్రశాంత్ చోప్రా (1 నాటౌట్)తో కలిసి రుతురాజ్ మిగతా 17 పరుగులు చేసి భారత్ 'ఎ'ను విజయతీరాలకు చేర్చాడు.

అసలు సిసలు సమరం

ఈసారి ప్రపంచ కప్ గెలిచే జట్లేవంటే? వచ్చే సమాధానం 'ఇంగ్లండ్, భారత్, ఆస్ట్రేలియా'. కప్‌లో ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు జరగ్గా... టోర్నీని రక్తి కట్టించే ఆటతీరుకు పేరుగాంచిన ఈ మూడు ఫేవరెట్ జట్లు ఇంకా పరస్పరం తలపడాల్సి ఉంది. అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ రసవత్తర అంకానికి ఆదివారంతో తెరలేవనుంది. లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా భారత్-ఆస్ట్రేలియా నేడు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అఫ్గానిస్తాన్‌ను అలవోకగా ఓడించి, విండీస్‌కు ఎదురొడ్డి గెలిచిన కంగారూలు... దక్షిణాఫ్రికాపై విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమిండియాలలో ఎవరు పైచేయి సాధిస్తారో వేచి చూడాలి.

నేడు ఆస్ట్రేలియాతో టీమిండియా 'ఢీ' | **మధ్యాహ్నం గం.3 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం**

లండన్: పన్నెండో ప్రపంచ కప్‌లో ఫేవరెట్ జట్ల మధ్య 'తొలి' పోరుకు భారత్, ఆస్ట్రేలియా సిద్ధమయ్యాయి. అన్ని రంగాల్లో పటిష్టంగా ఉన్న ఈ రెండింటి మధ్య పోరు ఆసక్తికరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు టోర్నీలో మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తుంది. కీలకమైన సమరం కావడంతో ఇరు జట్లు గత మ్యాచ్‌లో ఆడిన తుది 11 మందితోనే బరిలో దిగనున్నట్లు తెలుస్తోంది. పరుగులకు లోటుండని ఓవల్ పిచ్‌పై చెలరేగేది రోహిత్, కోహ్లినా...? స్మిత్, వార్నరా...? చూడాలి.

అతడూ జోరందుకుంటే...

కప్ ప్రారంభానికి ముందు భారత్‌కు ఓపెనర్ల ఫామ్‌పై ఆందోళన నెలకొంది. దక్షిణాఫ్రికాపై ఏకంగా సెంచరీ బాది రోహిత్ శర్మ టచ్‌లోకి వచ్చాడు. మిగిలింది శిఖర్ ధావన్. ఐసీసీ ఈవెంట్లలో మెరుగ్గా రాణించే అతడు జోరందుకోవాల్సిన సమయం వచ్చింది. కెప్టెన్ కోహ్లి తన స్థాయి ఇన్నింగ్స్ ఆడితే ప్రత్యర్థి తేలిపోవడం ఖాయం. తర్వాతి బాధ్యత కేఎల్ రాహుల్, ధోని, కేదార్ జాదవ్‌ల ది. ఆఖర్లో చెలరేగేందుకు హార్దిక్ పాండ్యా ఉండనే ఉన్నాడు. రెండో పేసర్‌గా భువనేశ్వర్, షమీ మధ్య మ్యూజికల్ చైర్ నడుస్తోంది. ఆసీస్‌కు క్లైం వేయడంలో బుమ్రా-షమీ ద్వయమే మేలనే భావన ఉంది. కానీ, జట్టు భువీ వైపే మొగ్గుతోంది. తొలి మ్యాచ్‌లో అతడు రెండో స్పెల్‌లో అవసరమైన సమయంలో వికెట్లు తీశాడు. ఓవల్ పిచ్‌పై జాదవ్ స్పిన్‌తో పెద్దగా ప్రయోజనం ఉండదనుకుంటే విజయ్ శంకర్‌కు అవకాశం రావొచ్చు. సఫారీలపై నాలుగు వికెట్లు తీసిన యజువేంద్ర చహల్... తనకు మెరుగైన రికార్డు లేని కంగారూలను ఎలా కట్టడి చేస్తాడో చూడాలి. కుల్దీప్ యాదవ్‌ను ఎదుర్కొనడంలో ఆస్ట్రేలియా గతంలో తడబడింది. అతడిని ఆయుధంగా చేసుకుని ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బకొట్టే ఆలోచన చేయాలి.

ఆసీస్... ఆత్మవిశ్వాసంతో

సరిగ్గా ప్రతిష్టాత్మక కప్ ముందు గాడిలో పడ్డ ఆస్ట్రేలియాకు తమ శక్తిసామర్థ్యాలను మరింత పరీక్షించుకునే అవకాశం భారత్‌తో మ్యాచ్ ద్వారా లభించనుంది. ప్రధాన బ్యాట్స్‌మెన్ వార్నర్, స్మిత్ అర్ధసెంచరీలతో ఫామ్ చాటుకోగా... కెప్టెన్ ఆరోన్ ఫించ్, ఖాజా ఇంకా గాడిలో పడలేదు. మ్యాక్స్‌వెల్ కూడా రాణించాల్సి ఉంది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్ క్యారీ, కూల్టర్ నైల్ జట్టు బ్యాటింగ్ లోతేమిటో చాటారు. స్టొయినిస్ ఆల్ రౌండ్ పాటవం, పేసర్లు స్టార్క్, కమిన్స్ ఫామ్ ఆసీస్‌కు పెద్ద బలం. లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపాకు తోడుగా నాథన్ లయన్‌ను దింపాలనుకుంటే కూల్టర్ నైల్‌ను తప్పించాలి. గత మ్యాచ్ గెలుపులో కీలకంగా నిలిచిన అతడిని పక్కన పెడతారా? అన్నది ప్రశ్న. పేసర్లు రాణిస్తే భారత్‌ను నియంత్రించడం కష్టం కాదని కంగారూలు లెక్కలేస్తున్నారు.

షార్ట్ బంతులతో పడగొట్టాలి

షార్ట్ బంతులను ఆడటంలో ఆసీస్ బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడుతున్నారు. వార్నర్, ఫించ్, ఖాజాలు కరీబియన్ పేసర్ల ధాటికి నిలవలేకపోయారు. ఓ బంతి ఖాజా హెల్మెట్‌ను బలంగా తాకింది. ఈ బలహీనతను ఆసీస్ సహాయ కోచ్ పాంటింగ్ అంగీకరించాడు కూడా. టీమిండియా పేసర్లు దీనిని సొమ్ము చేసుకుంటే మ్యాచ్‌పై పట్టు సాధించవచ్చు.

తేల్చేది బుమ్రానే!

ఈ మ్యాచ్‌లో బుమ్రానే భారత్ తురుపుముక్క. బ్యాట్స్‌మెన్ ఏమాత్రం ఆడలేని విధంగా అతడు సంధిస్తున్న బంతులే దీనికి కారణం. బుమ్రా మొదట్లోనే చెలరేగి ఆసీస్ టాపార్డర్ పని పడితే చహల్, కుల్దీప్ స్థిరంగా వికెట్లు తీయగలరు. మొదట బౌలింగ్‌కు దిగితే గాలులు వీస్తున్న పరిస్థితుల్లో స్వింగ్‌తో భువనేశ్వర్ ప్రభావం చూపగలడు.

మన మీదే పుంజుకుని...

రెండేళ్లలో 33 వన్డేలు ఆడితే ఎనిమిదింట్లోనే గెలుపు...! మూడు నెలల క్రితం ఆస్ట్రేలియా పరిస్థితిది. కానీ, మార్చిలో భారత్‌తో వన్డే సిరీస్ ద్వారా ఆ జట్టు తీరే మారిపోయింది. పరుగులేమితో కొట్టుమిట్టాడుతున్న కెప్టెన్ ఫించ్ సెంచరీల మీద సెంచరీలతో పూర్తి ఫామ్‌లోకి వచ్చాడు. ఖాజా ఏకంగా ప్రపంచ కప్ బెర్త్ కొట్టేశాడు. టీమిండియాపై 0-2తో వెనుకబడి మరీ 3-2తో సిరీస్ నెగ్గిన ఊపులో పాకిస్తాన్‌ను వైట్‌వాష్ చేసింది ఆసీస్. వార్నర్, స్మిత్ చేరికతో ఇప్పుడు దుర్భేధ్యంగా మారింది. అటు పేస్ బౌలింగ్‌లో కమిన్స్ అత్యంత నిలకడగా రాణిస్తున్నాడు. స్టార్క్ విండీస్‌పై 5 వికెట్లతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌ను చూసినవారికి... ఎలాంటి పరిస్థితుల్లోనూ విజయంపై ఆశలు వదులుకోని, ఎంతటి ఒత్తిడిలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వని ఒకప్పటి అచ్చమైన ప్రొఫెషనలిస్ట్ ఆస్ట్రేలియా గుర్తొచ్చి ఉంటే ఆశ్చర్యం లేదు. ఈ నేపథ్యంలో కంగారూలను ఓడించాలంటే భారత్ పూర్తి శక్తి మేర ఆడాల్సి ఉంటుంది.

ముఖాముఖి రికార్డు

రెండు జట్ల మధ్య ఇప్పటివరకు 136 వన్డేలు జరగ్గా భారత్ 49 గెలిచింది. ఆస్ట్రేలియా 77 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పదింట్లో ఫలితం తేలలేదు. ప్రపంచ కప్‌లో పదకొండు మ్యాచ్‌లకు గాను భారత్ మూడింట్లో, ఆసీస్ ఎనిమిది మ్యాచ్‌ల్లో నెగ్గాయి.

పిచ్, వాతావరణం

మ్యాచ్‌కు ఫ్లాట్ పిచ్ ఎదురుకానుంది. గత నాలుగేళ్లుగా ఇంగ్లండ్‌లో భారీ స్కోర్లకు ఓవల్ మైదానం వేదికగా నిలుస్తోంది. ఈసారీ దీనినే ఊహించవచ్చు. గాలులు వీస్తున్నప్పటికీ మొత్తమ్మీద వాతావరణం పొడిగా ఉండనుంది. వర్షానికి అవకాశం లేదు.

తుది జట్లు

భారత్: రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లి (కెప్టెన్), రాహుల్, ధోని, కేదార్ జాదవ్, హార్దిక్, భువనేశ్వర్, చహల్, కుల్దీప్, బుమ్రా.

ఆస్ట్రేలియా: ఫించ్ (కెప్టెన్), వార్నర్, ఉస్మాన్ ఖాజా, స్మిత్, మ్యాక్స్‌వెల్, స్టొయినిస్, క్యారీ, కూల్టర్ నైల్, కమిన్స్, స్టార్క్, ఆడమ్ జంపా.

ఇంగ్లండ్ అదరహో

జేసన్ రాయ్

- జేసన్ రాయ్ భారీ శతకం
- బంగ్లాదేశ్‌పై 106 పరుగులతో ఇంగ్లండ్ విజయం
- షకీబ్ సెంచరీ వృథా

కార్డిఫ్: పాకిస్తాన్‌తో ఎదురైన షాక్ నుంచి ఇంగ్లండ్ వెంటనే తేరుకుంది. శనివారం జరిగిన ప్రపంచకప్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ భరతం పట్టింది. 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. విధ్వంసక ఓపెనర్ జేసన్ రాయ్ (121 బంతుల్లో 153; 14 ఫోర్లు, 5 సిక్స్‌లు) బంగ్లా బౌలింగ్‌ను చీల్చి చెండాడటంతో మొదట ఇంగ్లండ్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 386 పరుగులు చేసింది. బట్లర్ (44 బంతుల్లో 64; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), బెయిర్‌స్టో (50 బంతుల్లో 51; 6 ఫోర్లు) రాణించారు. కష్టసాధ్యమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో 280 పరుగులకు ఆలౌటైంది. ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ (119 బంతుల్లో 121; 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్, స్టోక్స్ చెరో 3 వికెట్లు తీశారు. జేసన్ రాయ్‌కి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

రాయ్ వీర విహారం...

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తొలి ఓవర్లో ఒక పరుగు మాత్రమే చేసింది. తర్వాత నుంచి జేసన్ రాయ్, బెయిర్‌స్టో దూకుడుతో స్కోరుబోర్డు పరుగుపెట్టింది. ముఖ్యంగా రాయ్ నిలదొక్కుకున్నాక షాట్లపై కన్నేశాడు. లాంగాన్, డీప్ మిడ్ వికెట్, లాంగాఫ్, కవర్స్, ఎక్స్‌ట్రా కవర్స్ ఇలా మైదానంలో ఏ ప్రాంతాన్ని వదలకుండా కళ్లు చెదిరే షాట్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో 38 బంతుల్లో అర్ధసెంచరీ చేసిన జేసన్, బెయిర్‌స్టోతో కలిసి తొలి వికెట్‌కు 128 పరుగులు జోడించి ఘనమైన ఆరంభాన్నిచ్చాడు. బెయిర్‌స్టో ఫిఫ్టీ కాగానే ఔటయ్యాడు. రూట్ (21) పెద్దగా పరుగులు చేయలేదు. బట్లర్ రాకతో మళ్లీ పరుగుల ప్రవాహం జోరందుకుంది. రాయ్ 92 బంతుల్లో సెంచరీ మార్కును చేరుకోగా, జట్టు 30.4ఓవర్లలోనే 200 స్కోరు చేసింది. సెంచరీ తర్వాత జేసన్ సిక్సర్లతో విరుచుకుపడటంతో అతడి డబుల్ సెంచరీ ఖాయమనిపించింది. అయితే మెహదీహసన్ మిరాజ్ బౌలింగ్ వరుసగా 6, 6, 6 కొట్టిన రాయ్ మరో భారీషాట్ కొట్టే ప్రయత్నంలో నిష్క్రమించాడు. కెప్టెన్ మోర్గాన్ 35 పరుగులు చేయగా, స్టోక్స్ (6) విఫలమయ్యాడు. చివర్లో ప్లంకెట్ (9 బంతుల్లో 27 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్), వోక్స్ (18 నాటౌట్) 17 బంతుల్లో 45 పరుగులు జోడించారు.

షకీబ్ పోరాటం...

షకీబ్

అసాధ్యమైన లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా ఆరంభంలోనే ఓపెనర్ సౌమ్య సర్కార్ (2) వికెట్‌ను కోల్పోయింది. ఈ దశలో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన షకీబ్ అల్ హసన్ చక్కని పోరాటం చేశాడు. ముందుగా ఓపెనర్ తమీమ్ ఇక్బాల్ (19)తో కలిసి రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించాడు. తర్వాత ముష్ఫీకర్ రహీమ్ (50 బంతుల్లో 44; 2 ఫోర్లు)తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించిన షకీబ్ 53 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. షకీబ్, రహీమ్ జోడీ మూడో వికెట్‌కు 106 పరుగులను జతచేసింది. మొహమ్మద్ మిథున్ (0) డకౌట్ కాగా... మహ్మాదుల్లా (28) అండతో షకీబ్ 95 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇతని పోరాటానికి స్టోక్స్ బౌలింగ్‌లో చుక్కెదురైంది. తర్వాత వచ్చిన వారిలో మొసద్దిక్ 26, మెహదీహసన్ మిరాజ్ 12 పరుగులు చేశారు.

నీషమ్ గప్టిల్

కివీస్ లక్ష్యం 173

టాంటన్: న్యూజిలాండ్ పేస్‌కు అఫ్గానిస్తాన్ తలవంచింది. నీషమ్ (5/31), ఫెర్గుసన్ (4/37) నిప్పులు చెరగడంతో... శనివారం జరిగిన ప్రపంచకప్ డేనైట్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 41.1 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. తొలుత ఓపెనర్లు హజ్రతుల్లా జజాయ్ (28 బంతుల్లో 34; 5 ఫోర్లు, 1 సిక్స్), నూర్ అలీ జద్రాన్ (38 బంతుల్లో 31; 5 ఫోర్లు) తొలి వికెట్‌కు 66 పరుగులు జోడించి మంచి ఆరంభాన్నిచ్చారు. కానీ అదే స్కోరు వద్ద ఓపెనర్లతో పాటు రహ్మత్ షా (0) ఔటయ్యాడు. తర్వాత 4 పరుగుల వ్యవధిలో కెప్టెన్ గుల్బదిన్ నైబ్ (4) కూడా చేతులెత్తేయడంతో 70 పరుగులకే 4 కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో హష్మతుల్లా షాహిది (99 బంతుల్లో 59; 9 ఫోర్లు) ఆఖరిదాకా ఒంటరి పోరాటం చేశాడు. సహచరులు నబీ (9), నజీబుల్లా (4), ఇక్రమ్ (2), రషీద్ ఖాన్ (0) ఇలా సింగిల్ డిజిట్‌కే పరిమితమైన బ్యాట్స్‌మెన్‌తో కలిసి అతను అర్ధసెంచరీ చేయడం విశేషం. తర్వాత 173 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ కడపటి వార్తలందేసరికి 25 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 124 పరుగులు చేసింది. ఓపెనర్ గప్టిల్ (0) డకౌట్ కాగా, మున్రో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. విలియమ్సన్ (50 బ్యాటింగ్), టేలర్ (43 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	నె.ర.రే.	పా
న్యూజిలాండ్	2	2	0	0	+2.279	4
ఇంగ్లండ్	3	2	1	0	+1.307	4
ఆస్ట్రేలియా	2	2	0	0	+1.059	4
శ్రీలంక	3	1	1	1	-1.517	3
పాకిస్తాన్	3	1	1	1	-2.412	3
వెస్టిండీస్	2	1	1	0	+2.054	2
భారత్	1	1	0	0	+0.302	2
బంగ్లాదేశ్	3	1	2	0	-0.714	2
దక్షిణాఫ్రికా	3	0	3	0	-0.952	0
అఫ్గానిస్తాన్	2	0	2	0	-1.264	0

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు, నె.ర.రే-నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు

1 వన్డేల్లో వరుసగా ఏడు మ్యాచ్‌ల్లో 300పైగా పరుగులు చేసిన తొలి జట్టుగా ఇంగ్లండ్ రికార్డు సృష్టించింది. ఆస్ట్రేలియా (వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో) పేరిట ఉన్న రికార్డును ఇంగ్లండ్ సవరించింది.

386 ప్రపంచకప్ చరిత్రలో ఇంగ్లండ్ జట్టుకిదే అత్యధిక స్కోరు. 2011 కప్‌లో బెంగళూరులో భారత్‌పై ఇంగ్లండ్ నమోదు చేసిన 338/8 స్కోరు తెరమరుగైంది.

స్కోరు వివరాలు

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: రాయ్ (సి) మొర్తజా (బి) మిరాజ్ 153; బెయిర్‌స్టో (సి) మిరాజ్ (బి) మొర్తజా 51; రూట్ (బి) సైఫుద్దీన్ 21; బట్లర్ (సి) సర్కార్ (బి) సైఫుద్దీన్ 64; మోర్గాన్ (సి) సర్కార్ (బి) మిరాజ్ 35; స్టోక్స్ (సి) మొర్తజా (బి) ముస్తఫిజుర్ 6; వోక్స్ (నాటౌట్) 18; ప్లంకెట్ (నాటౌట్) 27; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (50 ఓవర్లలో 6 వికెట్లకు) 386. వికెట్ల పతనం:** 1-128, 2-205, 3-235, 4-330, 5-340, 6-341. **బౌలింగ్:** షకీబ్ 10-0-71-0, మొర్తజా 10-0-68-1, సైఫుద్దీన్ 9-0-78-2, ముస్తఫిజుర్ 9-0-75-1, మిరాజ్ 10-0-67-2, మొసద్దిక్ 2-0-24-0.

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: తమీమ్ (సి) మోర్గాన్ (బి) వుడ్ 19, సౌమ్య సర్కార్ (బి) ఆర్చర్ 2; షకీబ్ (బి) స్టోక్స్ 121; రహీమ్ (సి) రాయ్ (బి) ప్లంకెట్ 44; మిథున్ (సి) బెయిర్‌స్టో (బి) రషీద్ 0; మహ్మాదుల్లా (సి) బెయిర్‌స్టో (బి) వుడ్ 28, మొసద్దిక్ (సి) ఆర్చర్ (బి) స్టోక్స్ 26; సైఫుద్దీన్ (బి) స్టోక్స్ 5; మిరాజ్ (సి) బెయిర్‌స్టో (బి) ఆర్చర్ 12; మొర్తజా (నాటౌట్) 4; ముస్తఫిజుర్ (సి) బెయిర్‌స్టో (బి) ఆర్చర్ 0; ఎక్స్‌ట్రాలు 19; మొత్తం (48.5 ఓవర్లలో ఆలౌట్) 280. **వికెట్ల పతనం:** 1-8, 2-63, 3-169, 4-170, 5-219, 6-254, 7-261, 8-264, 9-280, 10-280. **బౌలింగ్:** వోక్స్ 8-0-67-0, ఆర్చర్ 8.5-2-29-3, ప్లంకెట్ 8-0-36-1, వుడ్ 8-0-52-2, రషీద్ 10-0-64-1, స్టోక్స్ 6-1-23-3.

భళా... బార్టీ

- ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ హస్తగతం
- 46 ఏళ్ల తర్వాత ఈ ఘనత సాధించిన తొలి ఆస్ట్రేలియా క్రీడాకారిణి
- రూ.18 కోట్ల 8 లక్షల ప్రైజ్‌మనీ సొంతం

పారిస్: ఆద్యంతం అద్భుత ప్రదర్శన చేసిన ఆస్ట్రేలియా క్రీడాకారిణి యాష్లే బార్టీ తన కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. శనివారం జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ బార్టీ 6-1, 6-3తో అన్‌సీడెడ్ మర్కెటా వొండ్రుసోవా (చెక్ రిపబ్లిక్)పై ఘనవిజయం సాధించింది. 70 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఏదశలోనూ వొండ్రుసోవా నుంచి 23 ఏళ్ల బార్టీకి ప్రతిఘటన ఎదురుకాలేదు. ఫైనల్ చేరే క్రమంలో ఒక్క సెట్ కూడా కోల్పోని 19 ఏళ్ల వొండ్రుసోవా కీలక పోరులో నాలుగు గేమ్‌లు మాత్రమే గెల్చుకోగలిగింది. ఈ విజయంతో యాష్లే బార్టీ 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళల సింగిల్స్ టైటిల్ నెగ్గిన తొలి ఆస్ట్రేలియా క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. చివరిసారి 1973లో మార్గరెట్ కోర్ట్ ఈ వేదికపై ఆస్ట్రేలియాకు సింగిల్స్ టైటిల్‌ను అందించింది. తాజా గెలుపుతో బార్టీ సోమవారం విడుదల చేసే ప్రపంచ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకుంటుంది. 2011లో సమంత స్టోసుర్ (యూఎస్ ఓపెన్) తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ నెగ్గిన ఆసీస్ ప్లేయర్‌గా బార్టీ నిలిచింది. 'నమ్మశక్యంగా లేదు. నాకైతే మాటలు రావడంలేదు. ఫైనల్లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచాను. నా ఆటపట్ల నాకెంతో గర్వంగా ఉంది. గత రెండు వారాలు అద్భుతంగా గడిచాయి' అని బార్టీ వ్యాఖ్యానించింది. విజేత బార్టీకి ట్రోఫీతోపాటు 23 లక్షల యూరోలు (రూ. 18 కోట్ల 8 లక్షలు), రన్నరప్ వొండ్రుసోవాకు 11 లక్షల 80 వేల యూరోలు (రూ.9 కోట్ల 27 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

నాదల్‌తో థీమ్ 'ఢీ'

నేడు జరిగే పురుషుల సింగిల్స్ ఫైనల్లో రాఫెల్ నాదల్ (స్పెయిన్)తో నాలుగో సీడ్ డొమినిక్ థీమ్ (ఆస్ట్రియా) తలపడనున్నాడు. రెండో సెమీఫైనల్లో థీమ్ 6-2, 3-6, 7-5, 5-7, 7-5తో టాప్ సీడ్, ప్రపంచ నంబర్‌వన్ జొకోవిచ్ (సెర్బియా)ను ఓడించాడు. గతేడాది కూడా నాదల్, థీమ్ మధ్యే ఫైనల్ జరగ్గా... నాదల్‌ను విజయం వరించింది. నేటి ఫైనల్లో నాదల్ గెలిస్తే రికార్డుస్థాయిలో 12వసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంటాడు. థీమ్ గెలిస్తే ఈ టోర్నీ ఫైనల్లో నాదల్‌ను ఓడించిన తొలి క్రీడాకారిడిగా చరిత్ర సృష్టిస్తాడు. అంతేకాకుండా 1995లో థామస్ ముస్టర్ (ఫ్రెంచ్ ఓపెన్) తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన ఆస్ట్రియా ప్లేయర్‌గా ఘనత వహిస్తాడు.



యాష్లే బార్టీ

కేవలం అమెరికాలో 1977 నుంచి 1990 వరకు ఏకంగా 60 లక్షల వరకు యాపిల్-2 కంప్యూటర్లు అమ్ముడు పోయాయి.

అందంగా ఉన్నందుకు ఫైన్..



హెల్మెట్ పెట్టుకోలేదని, సీటు బెల్టు పెట్టుకోలేదని, బైక్‌పై ముగ్గురు వెళ్తున్నారని, రాంగ్ రూట్‌లో వెళ్తున్నారని ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేస్తారు. ఇది దాదాపు ఎక్కడైనా కామన్. కానీ ఉరుగ్వేలో బైక్‌పై వెళ్తున్న ఓ అమ్మాయికి ఫైన్ వేశాడు. ఇంతకీ చలానా ఎందుకు విధించాడో తెలుసా.. ఆమె చాలా అందంగా ఉందని! నోరెళ్లబెట్టకండి. మే 25న పేసందు అనే పట్టణంలో ఈ ఘటన జరిగింది. అంతే కాదు చలానాను చించి ఇచ్చాడు. పైగా దానిపై 'చాలా అందంగా ఉండి పబ్లిక్ రోడ్డుపై వెళ్తున్నందుకు ఫైన్ కట్టండి'అని రాసిచ్చాడు. అందంగా ఉన్నవారికి ఫైన్ వేయాలని ఏమైనా చట్టం ఉందా అంటే అదీ లేదు. ఇంతకీ ఆ ఫైన్ ఎందుకు వేశాడో తెలుసా.. ఆ యువతిని చూడగానే ఆ పోలీస్ మనసు పారేసుకున్నాడట. వెంటనే ఆమెను ఆకట్టుకునేందుకు ఇదో ట్రిక్‌గా భావించాడు. ఆ చలానా చివరలో ఐ లవ్ యూ అని కూడా రాశాడు. అయితే అది పెద్ద వివాదాస్పదమైంది. అధికారిక చలానాలను సొంత వ్యవహారాల కోసం వాడుకున్నందుకు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. మనోడి మన్మథ కళలకు ఉద్యోగం ఊడేలా ఉంది ఇప్పుడు.

ఎంత పని చేశావే..



ఊళ్లలో నిద్రలేవాలంటే కోడి కూయాల్సిందే. అది చాలా గ్రామాల్లో చాలా కామన్. అయితే ఫ్రాన్స్‌లో మాత్రం కోడి గట్టిగా కూస్తోందంటూ కోర్టుకు వెళ్లారు కొందరు. విషయం ఏంటంటే.. సెయింట్ పీర్ డీఒలెరాన్ అనే గ్రామంలో మారిస్ అనే కోడి పుంజు ఉంది. అన్ని కోళ్లతో కలిపి దీన్ని కూడా పెంచుకుంటున్నాడు దాని యజమాని. రోజూ ఇది గట్టిగా కూస్తోందంటూ రోజూ యజమానితో గొడవ పెట్టుకునేవారు. ఉదయం 8 గంటల దాకా కోళ్ల గూడు నుంచి బయటకు రాకుండా చేయాలని అడుగుతుండేవారు. కానీ ఆ కోడి అలాగే కూస్తూ ఉండటంతో స్థానిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసుకున్నారు. అయినా ఎలాంటి పరిష్కారం లేకపోవడంతో నేరుగా కోర్టులో కేసు వేశారు. పొద్దుపొద్దున్నే కూస్తూ నిద్రకు భంగం కలిగించడమే కాకుండా న్యూసెన్స్ చేస్తోందటూ వాపోయారు. ఊరులో కోళ్లు కూస్తుంటాయని, అందుకు అంత రచ్చ చేయాల్సిన అవసరం ఏముందని యజమాని అంటున్నాడు. ఇప్పటివరకైతే ఈ సమస్యకు పరిష్కారం లభించలేదు కానీ ఈ కోడి మాత్రం రాత్రికి రాత్రే ఫ్రాన్స్‌లో పెద్ద సెలబ్రిటీ అయిపోయింది.

బావిలో చిరుత

నిచ్చెన వేసి బయటకు పంపిన అధికారులు

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పల్కేరు వాగు వద్ద ఓ వ్యవసాయ బావిలో చిరుత పడిపోయింది. వ్యవసాయ పనులకు వచ్చిన రైతు పీసరి శ్రీను బావిలో శబ్దం వినబడగా.. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఖానాపూర్, పెంబి ఫారెస్ట్ రేంజ్, పెంబి పోలీసులు అక్కడికి చేరుకుని కర్రలతో నిచ్చెన తయారు చేసి బావిలో వేశారు. నిచ్చెన సహాయంతో పైకి వచ్చిన చిరుత అడవి ప్రాంతంలోకి పరుగులు తీసింది.

దళితోద్ధరణతోనే సమాజ మార్పు

దళితులు నిర్ణయాత్మక శక్తిగా మారాలి: మల్లెపల్లి

సిద్దిపేటజోన్: దళితుల జీవితాల్లో మార్పు రాకపోతే సమాజంలో మార్పు రాదని, దళితోద్ధరణతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందని సీనియర్ జర్నలిస్ట్, బుద్ధవనం ప్రాజెక్టు ఓఎస్‌డీ మల్లెపల్లి లక్ష్మయ్య అన్నారు. శనివారం సిద్దిపేటలోని ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర రెండవ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ దళితులు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారని.. చదువుకు, ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు. వ్యవసాయరంగంలో యంత్రీకరణతో దళితులకు కనీసం కూలీ కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో పదిలక్షల మంది దళిత యువతకు ఉపాధి కరువైందన్నారు. భవిష్యత్తులో దళితులు నిర్ణయాత్మక శక్తిగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం జీవించడానికే పనికి వస్తాయన్నారు. దళితుల ఆలోచనల్లో మార్పు ఎంతో అవసరం అన్నారు. అంతకు ముందు సీఎం ఓఎస్‌డీ, ప్రముఖ కవి దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజలంతా కలసి భోజనం చేసే పరిస్థితి లేదన్నారు. మతం పేరుతో దేశంలో విషబీజాలు నాటుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ 70 ఏళ్లుగా పాలకులు, పెట్టుబడిదారులు విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. రెండు రోజుల మహాసభలను డీబీఎఫ్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్‌కుమార్ డీబీఎఫ్ జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తోటపెల్లిలో కుంకుమ పూజలు

పాల్గొన్న చినజీయర్ స్వామి

బెజ్జంకి: సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపెల్లిలో శ్రీభూసమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో చినజీయర్ స్వామి పాల్గొన్నారు. భక్తులకు స్వామి ప్రవచనాలను వినిపించారు. మన సంస్కృతి సంప్రదాయాలను పాటించడం వల్లనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.

పోడు రైతు ఆత్మహత్యాయత్నం

- అటవీ అధికారుల ఎదుటే అఘాయిత్యం
- నాటకాలు చేస్తున్నాడని పట్టించుకోని అధికారులు

లక్క మల్లేష్

కాగజ్‌నగర్: ఇరవై ఏళ్లుగా సాగు చేస్తున్న భూమి తమ పరిధిలోకి వస్తుందని అటవీ అధికారులు అడ్డుకోవడంతో పోడు రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాలలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన లక్క మల్లేశ్ గ్రామ శివారులో మూడెకరాల భూమిలో ఇరవై ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్నాడు. గతేడాది కూడా పత్తి సాగు చేశాడు. కానీ ఈసారి అటవీ అధికారులు సర్వేలు చేపట్టి భూమిని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో అటు వైపు వెళ్లిన మల్లేశ్‌ను శనివారం అటవీ అధికారులు అడ్డుకున్నారు. సదరు భూమి అటవీ పరిధిలోకి వస్తుందని, సాగు మానుకోవాలని ఎఫ్ఆర్వో అనిత, సిబ్బంది తేల్చి చెప్పారు. దీంతో తీవ్ర వేదనకు గురైన మల్లేశ్ అధికారుల కాళ్లవేళ్లా పడ్డాడు. గతంలో కలెక్టర్ ఇచ్చిన హక్కు పత్రాలు కూడా ఉన్నాయని, బతుకుదెరువును అడ్డుకోవద్దని వేడుకున్నాడు. అయినా పట్టించుకోని అధికారులు గతంలో ఇచ్చిన హక్కు పత్రాలు చెల్లవని, ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని వాధించారు. దీంతో మనోవేదనకు గురైన మల్లేశ్ అధికారుల ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే కాగజ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మల్లేశ్ పరిస్థితి మెరుగ్గానే ఉంది.

జెడ్పీటీసీలుగా కేయూ పూర్వవిద్యార్థులు

తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన శ్రీరాం శ్యాం, సైదిరెడ్డి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పూర్వవిద్యార్థులు, తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన డాక్టర్ శ్రీరాం శ్యాం, డాక్టర్ సైదిరెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో జెడ్పిటీసీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట జెడ్పీటీసీగా శ్రీరాం శ్యాం, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ జెడ్పీటీసీగా సైదిరెడ్డి గెలిచారు. ఇందులో శ్రీరాం శ్యాం కేయూలో రాజనీతి శాస్త్ర విభాగంలో పీజీ చదువుతున్న కాలంలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. టీఆర్ఎస్‌వీలో పనిచేస్తూనే కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత డాక్టరేట్ పొందిన ఆయన ఎల్‌బీ కళాశాలలో పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట సమీపంలోని ఆబాద్ గ్రామానికి చెందిన ఆయనకు టీఆర్ఎస్ తరపున జమ్మికుంట నుంచి జెడ్పీటీసీగా అవకాశం రాగా విజయం సాధించారు. ఇక సైదిరెడ్డి కేయూ హిస్టరీ విభాగంలో పీజీ పూర్తి చేశాక డాక్టరేట్ సాధించారు. కేయూలోనే బీఈడీ, ఎంఈడీ పూర్తిచేయగా కొన్నేళ్లుగా కేయూ విద్యావిభాగంలో పీహెచ్‌డీ చేస్తూనే కాంట్రాక్టు లెక్చరర్ పనిచేస్తున్నారు. ఆయన పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేసిన కాలంలో కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా టీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. సూర్యాపేట హుజూర్‌నగర్ సమీపంలోని అమరవర గ్రామానికి చెందిన ఆయన హుజూర్‌నగర్ జెడ్పీటీసీగా విజయం సాధించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను కలవగా ఆయన అభినందించారు.

24 ఏళ్లకే జెడ్పీ పీఠంపై బీటెక్ విద్యార్థిని..

బిందు

బయ్యారం: 24 ఏళ్లకే ఓ బీటెక్ విద్యార్థిని జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైంది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన టీఆర్ఎస్ అభ్యర్థి అంగోత్ బిందు జెడ్పీటీసీగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించింది. ఈమెకు చిన్న వయస్సులోనే జెడ్పీ చైర్‌పర్సన్ పదవి వరించింది. కాగా, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సోదరి కుమార్తె అయిన బిందు తండ్రి శ్రీకాంత్ రేషన్ డీలర్. ఈ ఎన్నికల్లో శ్రీకాంత్ పోటీ చేస్తారని భావించినా బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న బిందు పేరు తెరపైకి వచ్చింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి మహిళకు రిజర్వ్ కావటంతో ముందస్తు వ్యూహంలో భాగంగానే బిందును పోటీ చేయించిన సత్యవతి రాథోడ్ విజయం సాధించారు. కాగా, 24 ఏళ్లకే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి దక్కించుకున్న బిందును పలువురు అభినందించారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి.. జెడ్పీ చైర్మన్‌గా..

శ్రీహర్షిణి

కాటారం: ఉన్నత విద్యావంతురాలు.. ఆపై ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం. ఆశించిన స్థాయిలో వేతనం వస్తున్నా ఇవన్నీ కాదనుకొని భర్తతో కలసి ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకున్న ఆమెకు జెడ్పీ చైర్‌పర్సన్ పదవి వరించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన మాలమహానాడు యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కు రాకేశ్‌కు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సింగరేణి ఉద్యోగి కుమార్తె శ్రీహర్షిణికి వివాహం జరిగింది. అప్పటికే ఆమె బీటెక్ పూర్తి చేసి బెంగళూరులోని ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో రూ.7.2 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం చేస్తున్నారు. అయితే, పెళ్లి జరిగాక ప్రజాసేవపై మక్కువతో కాటారం జెడ్పీటీసీగా టీఆర్ఎస్ తరపున పోటీకి దిగారు. ఈ మేరకు ఆమె విజయం సాధించడమే కాకుండా రిజర్వేషన్ అనుకూలించడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ పదవి దక్కించుకున్నారు.

ఇద్దరు చిన్నారులను మింగిన చెరువు

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘటన

అచ్చంపేట రూరల్: చెరువులోకి వచ్చిన వర్షపు నీటిని చూడడానికి వెళ్లిన ఇద్దరు చిన్నారులు అందులో మునిగి మృత్యువాతపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో శనివారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. బొమ్మనపల్లికి చెందిన జల్లెల పెద్దయ్య, సైదమ్మ కుమారుడు అంజి (11), సన్నాయిలు ఆంజనేయులు, వసంత కుమారుడు గణేష్ (11) వారి మరో స్నేహితుడు విష్ణుశ్ కలసి శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి నల్లేని చెరువులోకి భారీగా నీళ్లు వచ్చాయని తెలుసుకుని చూసేందుకు వెళ్లారు. అక్కడ చెరువు నీటిలోకి దిగి ఆడుకుంటుండగా.. మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా మట్టిని తీయగా ఏర్పడిన గుంతను చూడకుండా అంజి అందులో పడిపోయాడు. పక్కనే ఉన్న గణేశ్ వెంటనే అంజిని పైకి లాగేందుకు ప్రయత్నించి అతనూ మునిగిపోయాడు. ఇది గమనించి సమీపంలో ఉన్న కొందరు మునిగిపోయిన ఇద్దరు చిన్నారులను బయటకు తీశారు. అప్పటికే నీటిని మింగడంతో ఇద్దరు చిన్నారులు మృతిచెందారు.

కంది జైలులో ఎఫ్ఎం రేడియో సేవలు

- ఇప్పటికే సెంట్రల్ జైళ్లలో అమలు
- జిల్లాస్థాయిలో మొదటగా కందిలోని జైలులో అందుబాటులోకి..
- ఈ నెల 10న రేడియో సేవలు ప్రారంభం
- రేడియో జాకీలుగా ఖైదీలు

సంగారెడ్డి అర్బన్: రాష్ట్రంలోనే మొదటిసారిగా సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని జిల్లా జైలులో ఈనెల 10వ తేదీన అంతర్‌వాణి (ఎఫ్ఎం రేడియో) ప్రారంభం కానుంది. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చంచల్‌గూడ, చర్లపల్లి, వరంగల్ సెంట్రల్ జైళ్లలో ఇప్పటికే ఎఫ్ఎం రేడియో సేవలు ఖైదీలకు అందుతున్నాయి. డీజీ వీకే సింగ్, ఐజీ సైదయ్య ఆదేశాల ప్రకారం జిల్లా అధికారులు గతంలో ఇక్కడి జైలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు పంపు, సూపర్‌మార్కెట్, హెయిర్ కటింగ్ సెలూన్, గ్రంథాలయాలు విజయవంతం కావడమే కాకుండా ఖైదీల్లో మార్పును తీసుకువచ్చాయి. కాగా, ఎఫ్ఎం రేడియో అంతర్రాష్ట్ర ఖైదీలు, నిరక్షరాస్యులైన ఖైదీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అంటున్నారు.

ఎఫ్ఎం రేడియో పనితీరు ఇదీ..

జైల్ అంతర్‌వాణిని కేవలం ఖైదీలు, జైలు లోపల ఉండే అధికారులు, సిబ్బందికి వినిపించడానికి మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు. ఖైదీలను కలవడానికి (ములాఖత్) వచ్చే వారు ఉండే చోట స్పీకర్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం 6 బ్లాక్‌లలో 8 స్పీకర్లు అమర్చారు. అదనంగా మరో 4 అమర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఎఫ్ఎం రేడియోలో పనిచేయడానికి ఐదుగురు రేడియో జాకీలను ఎంపిక చేశారు. గత కొన్ని రోజులుగా రిహార్సల్స్ చేయిస్తున్నారు. వీరేకాక మరో ఐదుగురిని జాకీలుగా ఎంపిక చేస్తామని అధికారులు చెబుతున్నారు. జైలు ఎఫ్ఎం రేడియో ద్వారా ప్రసారం చేసే కార్యక్రమాలు ఖైదీల్లో ఉత్సాహం నింపడమేకాక మానసిక ప్రశాంతతకు తోడ్పడతాయని అధికారులు చెబుతున్నారు.

కార్యక్రమ వివరాలు

'వెల్‌కమ్ టు మీ అంతర్‌వాణి.. జైలు ఖైదీల కోసం ప్రత్యేక కార్యక్రమాలు..'అంటూ ఖైదీ రేడియో జాకీలు ఉదయం నుంచే పలుకరిస్తుంటారు. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై రాత్రి వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రస్తుతానికి జైలు కార్యక్రమాలన్నీ వైర్‌లెస్ సెట్లు, అందుబాటులో ఉన్న ఖైదీల ద్వారా సమాచారం చేరవేయడం ద్వారా జరుగుతుండగా, ఇక నుంచి అంతర్‌వాణి ద్వారానే సమాచారాన్ని చేరవేస్తారని అంటున్నారు. బయట నుంచి ఎవరైనా ఖైదీని కలవడానికి వస్తే ఆ వివరాలను రైల్వే, బస్సు స్టేషన్‌లలో అనౌన్స్ చేసినట్లుగా జాకీలు వినిపిస్తారు. ఎప్పటికప్పుడు జైలు సమాచారం. మధ్య, మధ్యలో భక్తిరస, వినోదాత్మక పాటలు, తాజా వార్తలను ఎఫ్ఎం రేడియో ద్వారా వినిపిస్తారు. జైలుకు వచ్చే ఉన్నతాధికారులు సైతం తమ సందేశాన్ని ఎఫ్ఎం రేడియో ద్వారా ఖైదీలకు వినిపించే వీలుంటుందని చెబుతున్నారు.

బతుకులు మారుస్తున్న బందీఖాన

బయటి ప్రపంచం విషయాలు తెలియడంతో పాటు, అంతర్గతంగా సరదాగా గడపడానికి రేడియో సేవలు ఏర్పాటు చేయడం సంతోషకరమని ఖైదీలు చెబుతున్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు శిక్షపడి ఇక్కడికి వచ్చాక వారిలో మార్పు తెచ్చేలా కంది జైలు వాతావరణం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. జిల్లా జైలులో చుట్టూ పచ్చటి చెట్లు, ఎటు చూసినా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. సూపర్‌మార్కెట్‌ను నిర్వహించడం, పురుషుల హెయిర్ సెలూన్, పెట్రోలు పంపు నిర్వహణతో సంగారెడ్డి జైలుకు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు వచ్చింది. మంచి ప్రవర్తనతో విడుదలైన ఐదుగురు ఖైదీలు పెట్రోలు పంపులో పనిచేస్తుండగా మరో నలుగురు ఖైదీలు కూడా ఇందులో పనిచేస్తున్నారు.

ఎఫ్ఎం రేడియోలో పాటలు పాడుతున్న ఖైదీలు

కంది జైలులో ఓపెన్ జిమ్

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జైలులో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నారు. దక్షిణాదిన జైల్లో ఈ విధమైన జిమ్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం కానుంది. జైలు ఆవరణలో ఓపెన్ జిమ్ కోసం స్థలాన్ని చదును చేసారు. జైలులో ఉన్న పరికరాలతోనే తక్కువ ఖర్చుతో జిమ్‌ను ఏర్పాటు చేసి ఖైదీలను మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంచేందుకు కృషిచేస్తున్నామని జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ తెలిపారు.

ఖైదీల్లో కళలను ప్రోత్సహిస్తాం

ఖైదీల్లో ఉన్న కళలను ప్రోత్సహించడానికి ఈ నెల 10న జిల్లా జైలులో ఎఫ్ఎం రేడియోని ప్రారంభిస్తున్నాం. రాష్ట్ర జైళ్లశాఖ అధికారుల ఆదేశాల ప్రకారం అంతర్‌వాణి అని నామకరణం చేశాం. ఇది ఖైదీలకు అన్ని విషయాల్లో ఉపయోగపడుతుంది. ప్రముఖ వ్యక్తులను పిలిచి రేడియో ద్వారా ఖైదీలకు సందేశం ఇప్పిస్తాం. వారిలో దాగిఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీస్తాం. మిగతా కార్యక్రమాల్లాగే ఎఫ్ఎం రేడియో విజయవంతం అవుతుందని ఆశిస్తున్నా.

– శివకుమార్‌గౌడ్, జైలు సూపరింటెండెంట్

ఎంపీపీ ఎన్నికలో ఉద్రిక్తత

- గద్వాల జిల్లా అలంపూర్‌లో రెండు వర్గాల ఘర్షణ
- పోలీసుల లాఠీచార్జి

శనివారం అలంపూర్‌లో లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

అలంపూర్: జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు టీఆర్ఎస్‌కు చెందిన రెండు వర్గాలను చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. క్యాంపు నుంచి నేరుగా అలంపూర్‌కు వచ్చిన ఓ వర్గం ఎంపీటీసీ సభ్యులను మరోవర్గం అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. అలంపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ, వైస్ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. మొదటి రోజు శుక్రవారం కోరం లేక ఎన్నిక వాయిదా పడటంతో రెండోరోజు అధికారులు ఈ ప్రక్రియను కొనసాగించారు. అలంపూర్ మండలంలోని ఆరు ఎంపీటీసీ స్థానాల్లో టీఆర్ఎస్ అభ్యర్థులే గెలుపొందారు. అయితే ఎంపీపీ పీఠం కోసం రెండు వర్గాలు పోటీ పడుతున్నాయి. ఒకవర్గం బుక్కాపురం ఎంపీటీసీ సభ్యురాలు రూపాదేవిని ఎంపీపీగా ఎన్నుకోవాలని.. మరోవర్గం కాశీపురం ఎంపీటీసీ సభ్యురాలు పింజరి బేగంను ఎంపీపీని చేయాలని పట్టుబడుతున్నాయి. ఒక్కో వర్గంలో ముగ్గురు చొప్పున ఎంపీటీసీలు విడిపోయారు. కానీ కో-ఆప్షన్ ఎన్నిక తర్వాత ఒక వర్గంలో నలుగురు ఎంపీటీసీ సభ్యులతో క్యాంపు నిర్వహించారు. మరోవర్గంలో ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే మిగిలారు. రెండోరోజు ఎంపీపీ ఎన్నికకు ఇద్దరు ఎంపీటీసీలు ఉన్న వర్గం ముందుగా చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత నలుగురు ఎంపీటీసీలు ఉన్న వర్గంలో అందరూ మహిళలు కావడంతో ఎవరూ గుర్తు పట్టకుండా ముసుగులు ధరించారు. వీరితో పాటు మరికొందరు ముసుగులు ధరించి ఎంపీడీఓ కార్యాలయానికి ఓ వాహనంలో చేరుకున్నారు. దీంతో వారిని మరోవర్గం వారు అడ్డుకున్నారు. పోలీసులు వారించే ప్రయత్నం చేస్తున్నా జెడ్పిటీసీ సభ్యురాలు షంషాద్ ఇస్మాయిల్ భర్తపై దాడికి దిగారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టడానికి లాఠీచార్జ్ చేసి ఎంపీటీసీలను ఒక్కొక్కరిని లోపలికి పంపించారు. చివరకు కాశీపురం ఎం పీటీసీ సభ్యురాలు పింజరి బేగం ఎంపీపీగా ఎన్నికయ్యారు. వైస్ ఎంపీపీగా క్యాతూర్ ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ ఎన్నికయ్యారు. గొడవ సమాచారం అందుకున్న ఎస్పీ లక్ష్మీనాయక్, ఏఎస్పీ కృష్ణ, డీఎస్పీ షాకీర్‌హుస్సేన్ అలంపూర్ చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

చేపల లూటీ!

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో చేపల కోసం శనివారం జనం ఎగబడ్డారు. మృగశిర కార్తె రోజు చేపలు తినాలనే సంప్రదాయం ప్రచారంలో ఉండటంతో పిల్లలు, పెద్దలు వలలతో తరలివచ్చి చెరువులో దిగి క్వింటాళ్ల కొద్ది చేపలను పట్టుకుని తీసుకెళ్లారు. దీంతో పెద్ద చెరువు పరిసరాలు జాతరను తలపించాయి.

– మహబూబాబాద్ రూరల్

ఆదిలాబాద్ డీఎస్పీ సస్పెన్షన్

- జైనథ్ ఎస్సై కూడా..
- ఓ కేసులో నిందితులకు సహకరించారనే ఆరోపణలు

డీఎస్పీ నర్సింహారెడ్డి

ఎస్సై తోట తిరుపతి

ఆదిలాబాద్ రూరల్: జిల్లాలో సంచలనం రేకెత్తించిన ఫోర్‌స్క్వేర్ టెక్నో మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేసులో ఇద్దరు పోలీసు అధికారులపై వేటు పడింది. కేసు దర్యాప్తు,. నిందితుల అరెస్టులో అలసత్వం ప్రదర్శించడంతో ఆదిలాబాద్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి, జైనథ్ ఎస్సై తోట తిరుపతిలను సస్పెండ్ చేస్తూ డీజీపీ మహేందర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలివీ.. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన నాగారం కల్యాణ్‌కుమార్ ఫోర్ స్క్వేర్ టెక్నో మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నకిలీ సంస్థను స్థాపించాడు. నిరుద్యోగులకు డిజిటల్ ఇండియా పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికాడు. 596 మంది నుంచి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల చొప్పున సుమారు రూ.3.57 కోట్లు ఏజెంట్ల ద్వారా వసూలు చేసి మోసం చేశాడు. పట్టణ సమీపంలోని తంతోలి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో సెమినార్ నిర్వహించి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎస్పీ విష్ణు ఎస్ వారియర్‌కు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు డీఎస్పీ నర్సింహారెడ్డి, అప్పటి ఆదిలాబాద్ రూరల్ ఎస్సై తోట తిరుపతి, సిబ్బందితో కలసి సోదాలు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై 2018 ఏప్రిల్ 11న ఆదిలాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. డీఎస్పీ కె.నర్సింహారెడ్డి దర్యాప్తు కొనసాగించారు. కేసు అనేక మలుపులు తిరుగుతూ ఇప్పటి వరకు 12 మందిని అరెస్టు చేశారు. దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అక్రమాలకు పాల్పడి నిందితులను కాపాడేందుకు ప్రయత్నించారు. దీన్ని గుర్తించిన ఎస్పీ ఇరువురు అధికారులపై డీజీపీకి నివేదిక పంపించడంతో వారిపై వేటు పడింది.

సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 9-6-2019

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

రెడ్డి/ 29/5'10''/MD రేడియోలజి * 30/5'4''/ MD (Gen) * 30/5'9'' /MD (Pedi) Seeks Grooms Cont P.P. Reddy:9391198332 [HA-712057]

రెడ్డి/ 29/5'10''/B.Tech/ MS-USA * 26/5'9''/B.Tech/ MS-USA * 35/ 5'10''/B.Tech/ MS-USA Cont : P.P. Reddy:9391198332 [HA-712057]

రెడ్డి/2వ పెండ్లి 42/5'10''/B.Tech/ MS-సిటిజన్ US * 35/5'10''/B.Tech/ MS-US * 35/5'10''/ సిటిజన్ USA. Cont : P.P. Reddy:9391198332 [HA-712057]

బ్రాహ్మణ వధువులు కావలెను 36y/ Degree/5'7''/ పురోహితం/ 31y / PhD / 5'7''/ Well Settled / నిరుపేద బ్రాహ్మణ కట్నం ఇష్యులేని వాళ్ళు/ నో బ్రోకర్స్/ నో మ్యారేజ్ బ్యూరోస్/ Direct 9866495393 [HA-712012]

విశ్వబ్రాహ్మణ /డైవర్సీ/ Age : 36/5'8''/ PG / Pvt. జాబ్/ 50,000/- PM /వెల్ సెటిల్డ్‌గల అందమైన వరునికి 1వ, 2వ అందమైన అమ్మాయి కావలెను (డైరెక్ట్/ అర్జెంట్) 7981066406 [HA-707760]

యాదవ/27 సం॥ B.Tech /MBA / రైల్వే ఎంప్లాయి Govt. / 70,000/-PM /5'10'' / వెల్ సెటిల్డ్ అబ్బాయికి Any క్వాలిఫికేషన్ వధువు కావలెను No Brokers. Ph: 9642845018 [HA-22847]

పద్మశాలి/28 Y / 5'9''/B.Tech / MBA / SWE / 75,000/-PM / వెల్ సెటిల్డ్ Only Son తగిన వధువు డిగ్రీ అయినా పరవాలేదు కట్నం ప్రసక్తిలేదు. Ph: 6301621607 [HA-22847]

బ్రాహ్మణ/ Govt. Job / 35y/ 5'7''/B.SC వ్యవసాయ శాఖలో Job/ 45000/- PM వరుడికి తగిన వధువు కావలెను. (10+ చదివి ఉండవలెను) కట్నం ప్రసక్తిలేదు. Ph: 8897091926 [HA-22847]

పద్మశాలి/కట్నం ప్రసక్తిలేదు /B.Tech /C. Govt. P.O. / బ్యాంక్ ఆఫ్ ఇండియా / 60,000/-PM /5'11'' ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను Ph: 6309319756 [HA-22815]

వాల్మీకి బోయ/కట్నం ప్రసక్తిలేదు /M.Tech /Govt. Jr. ఇంజినీర్/ R&B / 56,000/- pm /5'10'' ఎత్తు/ 27 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను Ph: 9908222406 [HA-22815]

హిందు మాదిగ/ M.Tech(EEE)/ Govt. AE(TS ట్రాన్స్‌కో) / 70,000/-PM /5'9'' ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను Ph: 9912280929 [HA-10227]

క్రిస్టియన్ మాదిగ/ M.Tech/C. Govt. డిప్యూటీ మేనేజర్ (రైల్వే)/10 Lakhs PA / 5'10'' ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను Ph: 8886957298 [HA-10227]

2వ పెళ్ళి Govt ఆఫీసర్ 90000 PM సొంత ఇల్లు, వెల్‌సెటిల్డ్ వరునికి Any FC/BC వధువు కావలెను. 6309593020 [HA-5935]

కులపట్టింపు లేదు బ్రాహ్మణ/29y/5'7''/ డిగ్రీ/ బ్యాంక్ జాబ్ 50k(pm) & ప్రాపర్టి కలిగి 1Lac(pm) ఇన్‌కమ్ & సొంత ఇల్లు కలిగిన వరుడికి తగిన వధువు కావలెను. 8555923084. [HA-707520]

కులపట్టింపు లేదు బ్రాహ్మణ/35y/5'6''/ 2nd మ్యాచ్/MBA/సొంత బిజినెస్ 2Lac(pm) పిల్లలు లేని వరుడికి వధువు కావలెను. Ph: 8555923084 [HA-707520]

కులపట్టింపు లేదు బ్రాహ్మణ/60y/5'6''/ 2nd మ్యాచ్/రైల్వే రిటైర్డ్ ఎంప్లాయి/పెన్షన్ 1Lac (pm)/BSC/(2 పిల్లలు Married) వరునికి తగిన వధువు కావలెను. 8555923084. [HA-707520]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

Reddy/MBA/22L / Yr / Bangalore / Very Smart Boy/ 29/6'/50 Cr. * Cont: K.C. Reddy Mar Bureau, Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/ Very Smart/ 34/5'10''/ 108K / 60 Cr - Prop. * Cont: K.C. Reddy Mar Bureau, Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS / MD/ 27/5'11''/ V. Smart / 150 Cr (Prop) / Hyd. * Cont: K.C. Reddy Mar Bureau, B. Hills, Road No.3, Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business/B.Tech/MBA/ V. Smart Boy/ 27/6'/80 Cr (Prop) / Hyd* Cont: K.C. Reddy, Road No. 3, B. Hills, Hyd Ph: 9849321309/9347807015

Reddy/Business/B.Tech/MS/28/5'11''/400 Cr (Prop) / Hyd/ Jublihills/Hyd * Cont: K.C. Reddy, Road No. 3, B. Hills, Hyd Ph: 9849321309/9347807015

Reddy/Good Business *B.Tech/MBA/27/5'11''/ 350 Cr. *31/5'11''/300Cr. *28/6'/200Cr *29/6'/300Cr *30/5'11''/ 200Cr *32/5'9''/300Cr. * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business *B.Tech/MS *29/5'11''/ 100 Cr *30/6''/200Cr *32/5'10''/150Cr *34/5'10''/ 300Cr *27/5'6''/100Cr *28/5'9''/75Cr* Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business *MBA/33/5'10''/40Cr *31/ 5'8''/ 100Cr *30/5'10''/100Cr *25/5'10''/100Cr *30/ 5'9''/40Cr *29/6'/50Cr. * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG *27/6'/20Cr *30/6/MS/ 75Cr *31/5'11''/80Cr *29/6'/50Cr *29/ 5'10''/ 10Cr *28/6'/20Cr *28/5'8''/ 10Cr. * Cont: K.C. Reddy, Ph: 9849321309

Reddy/MBBS/Res-Doc-USA *Fellowship/ 32/6' *31/5'7''/Surg/29/6'/50Cr *28/5'8''/*32/ 5'11''/ 328K *28/5'10'' * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/MBBS/PG/Most Beautiful/ (Gynec)/ 25/5'6''/30 Cr * (Paediatric) / 25/5'6'' * Cont: K.C. Reddy-Mar-Bureau, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/IIT/B.Tech/MS/H1/USA/ Most Beautiful / 27/5'6''/ 110 K * 26/5'7''/240 K * Cont: K.C. Reddy-Mar-Bureau, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech / MS/H1/Most Beautiful / 28/5'3''/ 30 Cr / 110 K * Cont: K.C. Reddy-Mar-Bureau, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/BTech / MBA/ Most Beautiful / 34/5'6''/ Rich * MS / 34/ 5'6''/ 50 Cr * Cont: K.C. Reddy-Mar-Bureau, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/BA / Rich Family 24/5'5'' / / 1000 Cr / * MD / 26/5'3'' / 500 Cr (Prop) * Cont: K.C. Reddy-Mar-Bureau, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Business Family *B.Tech/MBA *26/5'5''/ 100Cr *24/5'6''/70Cr *25/5'6''/150Cr *30/5'3''/100Cr *31/5'2 1/2''/150Cr. * Cont: K.C. Reddy - Mar- Bureau, Road No. 3, B. Hills, Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/MBA/26/5'7''/50Cr *27/5'3''/30Cr *30/ 5'5''/50Cr *28/5'8''/50Cr *26/5'31/2/40Cr *30/ 5'3''/40Cr *32/5'4''/70Cr *Cont: K.C. Reddy - Mar- Bureau, Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/Business Family/MBA/ 26/5'6''/80Cr *26'5'4''/30Cr *27/5'5''/ 50Cr *26/5'4''/30Cr *29/5'3''/ 20Cr *29/5'3''/20Cr * Cont: K.C. Reddy - Mar- Bureau, Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/M.Tech/Working/25/5'5''/15Cr *27/5'6''/15Cr *27/5'5''/10Cr *28/5'5''/20Cr *29/5'3''/20Cr *30/5'4''/10Cr * Cont: K.C. Reddy - Mar- Bureau, Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *Most Beautiful *26/5'6''/2Cr *25/5'5''/10Cr *26/5'6''/15Cr *25/5'3''/10Cr *27/5'5''/10Cr * Cont: K.C. Reddy - Hyd Ph: 9849321309/ 9347807015

D-035]

రెడ్డి/28y/5'10''/B.Tech/MBA/SWE/1L pm వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి కలిగిన వరునికి తగిన అందమైన వధువు కావలెను. Ph: 9951049449/7673939882. [HA-4858]

కాపు/డైవర్సీ/32y/5'9''/M.Tech/Manager/1L pm/Well Settled ఫ్యామిలి కలిగిన వరునికి తగిన అందమైన వధువు కావలెను (కుల పట్టింపులేదు). Ph: 9951022798/8790246602. [HA-4858]

SCమాదిగ/28y/5'10''/M.Tech/ PhD/ Professor 80kpm వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి కలిగిన వరునికి తగిన అందమైన వధువు కావలెను. Ph: 9676968974/7674064142. [HA-4858]

కాపు/CNB/29/PVT. Job, 20K అబ్బాయికి మధ్య తరగతి BC/OC అమ్మాయి కావలెను. *40Y. వరునికి ఏ బాదరాబంది లేని వధువు కావలెను సంప్ర: 7396175143/ 8801156729 డైరెక్ట్. [HA-22978]

అగ్ర జాతి క్రిస్టియన్/5'11''/27Y కంప్యూటర్ ఇంజినీర్/US Govt జాబ్ అందమైన వరుడికి ఆత్మీయురాలైన కనీసం B.Tech/ డిగ్రి 5'4 US/IND Convt ఫ్యామిలి ఫెయిర్ వధువు కా॥ సంప్ర॥ 8330944112. [HA-707560]

మంచి స్థోమత గల అందమైన వ్యక్తికి ఏ బాదరబంది లేని మంచి అందమైన యువతి డైవర్సీ కానీ / విడో కానీ 30 సం॥ల నుండి 40 సం॥ల లోపు కావలెను. కుల పట్టింపు లేదు. సంప్రదించండి : 90104 66787. [NA-13520]

డైరెక్ట్ Ag 37 ఎత్తు 5.6 డైవర్స్ BC, OC పిల్లలు లేని వారు మాత్రమే సంప్రదించగలరు. ✆ 90142 92985, 99853 00979 [B-0995357]

OC Groom / 1980/ June / 5'10'' / B.Tech /MS / Unmarried / Living in USA Seeking Unmarried Good Looking OC Bride 9949495441 [HA-707760]

53 Y 5'10'' Fair Educated Businessman Needs A Bride who below 45y Educated Looking Good OC, BC can Conatact : 80746 87749. [V- 1025765]

Sunni/Muslim / 37/5'8''/ Andhra Pradesh / Working in Hyderabad / 80,000/- PM / Looking for Suitable Bride. Send Bio-data & Photo. Email: valimah.sunnah@hotmail.com [HA-707091]

★

క్రిస్టియన్ మాల Age : 45, H : 5.3 B.Sc., ప్రైవేట్ ఉద్యోగం 5 ఎకరాల వ్యవసాయ భూమి కలదు. సంప్ర॥ 9948604039 [YA-425]

పద్మశాలి 5'3''/47/B.Sc /MA/ BED / ప్రైవేట్ టీచర్/ 20K PM డైవర్సీ గల వరునకు 35 - 40 Yrs గల విడో లేట్ మ్యారేజ్ వధువు కా॥ Degree Any Cast.: 8897336592 [HA-712204]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Business, BE, MBA, 27, 6'1", 40 Crores, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, M.Tech, 28, 12 L P/A, 6 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 26, 5'11", Rich Family, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'9" , SWE, H1, USA, 6 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MahaboobNagar, BE, 25, 5' 4", Fair, Rich, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA 26, 5'3", 3.5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 27, 5'7", Hyderabad, Very Rich, Fair, Avinash, Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (IIT), MBA USA, 27, 5'5", 150 K, H1, 10 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, 35, 6' BE, Business, Rich, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి (Now Hyd) Canada, BE, 29, 5' 9", Software, 75 K, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5'11", Sr Manager, 7.2 L P/A, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5'9", SWE, 75 K, H1, USA, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి B Arch, 25, 5'5", Architect, Hyd, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MBBS, 15 Crores, 25, 5'4", Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'2", H1, 110 K, SWE, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 24, 5'3", 20 Crores, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

వరుడు కావలెను



రెడ్డి/Bride / 26/5'6''/ MS (Gynic) * 26/5'3''/ MD (Gen) * 26/5'6'' / MS (Orth) Seeks Grooms any PG డాక్టర్ Cont: 9391198332 [HA-712057]

రెడ్డి/Br / 30/5'5''/ B.Tech MS/H1 (I 140) * 26/5'4''/ B.Tech /MS/H1/USA * 37/5'6'' / B.Tech/ MS సిటిజన్ US II Cont :9391198332 [HA-712057]

రెడ్డి/Br / 23/5'4''/ B.Tech /SWE / Hyd * 26/5'4''/ BVSC Govt డాక్టర్ * 26/5'5'' /M.Tech/ Govt. Elec. Engg. * 23/5'6''/BSc / V. Fair Cont :9391198332 [HA-712057]

SC మాల/38Y / Govt. Job/బిజినెస్ సొంత Company / Own House / తెలంగాణలో భూములు కోట్ల ప్రాపర్టీ కల్గిన వధువుకు కుల, ధన ప్రసక్తిలేని వరుడు కావలెను. 7732008355 [HA-712012]

బ్రాహ్మణ స్త్రీ/52Y / Central Govt. Job/ సొంత ఫంక్షన్‌హాల్/ సొంత ఇల్లు/ఆంధ్రాలో తోటలు కల్గిన వధువుకి ధన ప్రసక్తిలేని FC/BC వరుడు కావలెను. 9581708805 [HA-712012]

యాదవ/49Y / విడో/Gold Shop / 5 LK PM గల వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 7330957963 [HA-712012]

కాపు/నాయుడు/విడో/52Y/V. Fair / సెంట్రల్ Govt. Job / తల్లి తరుపు ఇల్లు/పొలము/ 80K PM ఆదాయం గల సాంప్రదాయ వధువుకు FC/BC వరుడు కావలెను. 9951152591 [HA-712012]

ఏ బాదరాబందీలేని 27 సం॥ పెళ్ళికాని ఒంటరి వధువుకు బాగా స్థిరపడిన ఒంటరి వరుడు కావలెను. CNB, Hyd Only. Direct : 9573647574 [HA-707760]

నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో (Since 2000)

No.1 రెడ్డీస్ మ్యారేజ్ బ్యూరో, హెడ్ ఆఫీసు, G-6, అమృతవిల్లె, యశోద హాస్పిటల్ ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ – ఫోన్: 9848221166, బ్రాంచి ఆఫీసులు: 501, PVT మార్కెట్, కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్, ఫోన్: 8885559579 * ఫారెన్లు ఆఫీసు ప్రక్కన, సుబేదారి, హన్మకొండ, ఫోన్: 9505551788 * కోర్టు సర్కిల్, కరీంనగర్ ఫోన్: 78933 33726. గమనిక: మా యొక్క కస్టమర్లకు విజ్ఞప్తి. ప్రతి 15 రోజులకు ఒకసారి మీ దగ్గరలోని మా ఆఫీసును స్వయముగా సంప్రదించగలరు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు స్వయముగా మీ దగ్గరలోని మా ఆఫీసుకు వచ్చి చేసుకోగలరు. E-mail: naveenreddy0033@yahoo.com, Whatsup No. 9848221166

వధువు కావలెను

రెడ్డి Now in Hyd / 1990/5'11''/ B.Tech / MS/ US/ H1B -I 140 / 120 K PA/ * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & కరీంనగర్, Ph: 9505551788, 9848221166

రెడ్డి 1993/5'8''/B.Tech / MS/US/70K PA / Rental Income / 36 L PA /20 కోట్లు * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీగూడ, Hyd. Ph:8885559579, 9848221166

రెడ్డి 1989/5'8''/ B.Tech / MS/ US/ 80K PA / Rental Income / 18 L PA/ 20 కోట్లు * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & వరంగల్, Ph: 9505551788, 9848221166

రెడ్డి 1992/5'7''/B.Tech / SWE/ Wells Fargo/ 10 L PA / Hyd * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీగూడ, Hyd. Ph:8885559579, 9848221166

రెడ్డి 1990/6'2''/B.Tech / Business / Rental Income / 90 L PA/ Hyd * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & కరీంనగర్, Ph: 9505551788, 9848221166

రెడ్డి 1985 / 5'8''/ MBBS Osmania / 12 L PA/ 10 కోట్ల ఆస్తి * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీ గూడ, Hyd. Ph:8885559579, 9848221166

రెడ్డి 1991/5'9'' / B.Tech / NIT/ 200K /USA * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & వరంగల్, Ph: 9505551788, 9848221166

రెడ్డి 1989 / 5'9''/ B.Tech / MBA/ Rental Income / 42 L PA /Rich / Business * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & కరీంనగర్, Ph:8885559579, 9848221166

రెడ్డి 1991/5'7'' / B.Tech / MS/US/ H1 B-I 140/ 92K PA * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీ గూడ, Hyd. Ph: 9505551788, 9848221166

రెడ్డి 1992/5'6''/ B.Tech / MS/ 10 L PA / Hyd / 10 కోట్ల ఆస్తి * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & వరంగల్, Ph:8885559579, 9848221166

వరుడు కావలెను

రెడ్డి: 1990/5'5''/ MBBS/ Preparing for PG / Fair / 30 కోట్లు ఆస్తి * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. Ph : 9505551788, 9848221166

రెడ్డి: 1994/5'3''/ MBBS/ PG / Pulmanology 1st yr / Fair/ Rich * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & కరీంనగర్ Ph : 8885559579, 9848221166

రెడ్డి: 1992/5'7''/ MBBS / Residency / 2nd Yr / USA * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీగూడ, Hyd. Ph : 9505551788, 9848221166

రెడ్డి: 1993/5'8''/MBBS/MS / Opthalmology 1st Year/Very Fair/20 Cr * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & వరంగల్ Ph : 8885559579, 9848221166

రెడ్డి: 1992/5'5''/ BDS/MDS/Own Clinic / Very Fair / Hyd* సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. Ph : 9505551788, 9848221166

రెడ్డి: 1994/5'6''/ B.Tech / MBA / 6 L PA / 15 కోట్లు ఆస్తి * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & కరీంనగర్ Ph : 8885559579, 9848221166

రెడ్డి: 1991/5'7''/B.Tech / MS / US / 90K PA / H1B * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీ గూడ, Hyd. Ph : 9505551788, 9848221166

రెడ్డి: 1994/5'4''/ B.Tech / Fair / Rich * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & వరంగల్. Ph : 8885559579, 9848221166

రెడ్డి: 1991/5'1''/B.Tech / 9 L PA / Banglore * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, Hyd. & కరీంనగర్. Ph : 9505551788, 9848221166

రెడ్డి: Divorcee / 1988/ 5'5''/ M.Pharma / MBA / US / Very Fair * సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో, సోమాజీ గూడ, Hyd. Ph : 8885559579, 9848221166

LETTER

కాపు/విడో /30/5'5''/MBBS / Govt. డాక్టర్/ 1 L PM / 7 Cr ఈ మధ్యనే భర్తను కోల్పోయిన వధువుకు కుల, ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కావలెను. 7097153199 [HA-707760]

కమ్మ/30 సం॥ / 5'4'' Inches / Vidower / Proff:D.Gynocologist / 15 Crores Property గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 9603093204 [HA-707760]

రెడ్డి/విడో/39/5'4'' /డిగ్రీ/ ప్రైవేట్ జాబ్/ 20,000/- PM/ 4 Cr ప్రాపర్టీ ఉన్న సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. ఇల్లరికం Ok. 7675807596 [HA-707760]

ముదిరాజ్ /30 సం॥ / 5'4'' ఎత్తు/ MBBS / MD/ ప్రైవేట్ డాక్టర్/ 80,000/- PM వధువు కు వరుడు కావలెను. వెల్ సెటిల్డ్ Hyd or any Place. No Brokers Ph: 8897091964 [HA-22847]

క్రిస్టియన్ మాల /26Y/ 5'3''/B.Tech (మెకానికల్) DRDO ప్రాజెక్ట్ మేనేజర్/ వెల్ సెటిల్డ్ in Hyd వధువుకు Govt Job చేసే వరుడు కావలెను. Ph: 7702195227 [HA-22847]

కాపు డైవర్సీ/కుల పట్టింపులేదు /6 కోట్ల ఆస్తి/ A: 30 / Q: B. Pharma / H: 5'4'' / C. Fair/ నెలకు 3 లక్షలు సంపాదన కల్గిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) Ph: 8688051126 [HA-22815]

కుల పట్టింపులేదు/ Widow / Govt. టీచర్/ 70,000/- భీమవరం/ పిల్లలు లేరు / Own Complex / Rents ఎలాంటి బాదరబందీలేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. Ph: 7288846722 [HA-22815]

రెడ్డి/లేట్ మ్యారేజ్/ 32 Yrs / 5'4'' / టెలీ కమ్యూనికేషన్ బిజినెస్/ 12 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9121540854 [HA-22815]

రెడ్డి/(కుల, ధన ప్రసక్తిలేదు)/2 కోట్ల ఆస్తి/ వయస్సు 32 సం॥లు. ఎత్తు 5'5'' Q: డిగ్రీ, నెలకు లక్ష రూ.ల సంపాదన గల అందమైన వధువుకి వరుడు కావలెను. సపోర్ట్ ఇవ్వబడును. Ph: 7569810546 [HA-22815]

బ్రాహ్మణ/41/5'3'' / డిగ్రీ * 43/5'2''/ఇంటర్ * 47/5'3'' / ఇంటర్ వధువులకు వరులు కావలెను. శాఖ బేధం లేదు. మొదటి, రెండవ మ్యాచ్‌లకై ప్రత్యేకం. వాట్సప్ : 8374994855 [HA-10227]

శెట్టి బలిజ (బి.సి.) /25 సం॥లు / గ్రాడ్యుయేట్/ హైద్రాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న వధువుకు తగిన వరుడు కావలెను. సంప్ర: 08814223236 [HA-10227]

ఆర్యవైశ్య/35/5'2'' /10th * 38/5'3''/ ఇంటర్ * 42/5'2'' /10th వధువులకు వరులు కావలెను. బిజినెస్ అయినా Ok. వైశ్య 1st, 2nd వివాహాలకై ప్రత్యేకం. వాట్సప్ : 7288942198 [HA-10227]

బ్రాహ్మణ/21/5'3'' /9th* 26/5'2''/10th * 30/5'2''/7th కట్నాలు ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. పురోహితం అయినా Ok. వాట్సప్ : 8712244110 [HA-10227]

చౌదరి విడో, 40, ఫెయిర్, 5' 4", సొంత వ్యాపారం, 4 లక్షలు PM, 24 కోట్ల ఆస్తిగల వధువుకు 1వ/2వ వరుడు కావలెను – కుల ఆస్తి పట్టింపులేదు / వాట్సాప్ : 9603273429 [HA-5935]

రెడ్డి, విడో, 45, 5'4'', ఫెయిర్, సొంత వ్యాపారం, 3 లక్షలు PM, 20 కోట్ల ఆస్తిగల వధువుకు 1వ, 2వ వరుడు కావలెను వాట్సాప్ : 9603267849 [HA-5935]

రాజులు, 33, కుల ఆస్తి పట్టింపు లేదు, విడో 5'5'', MBA, ఫెయిర్, సొంత రెస్టారెంట్, 22 కోట్ల ఆస్తిగల వధువుకు, 1వ, 2వ, వరుడు కావలెను / 8464968071 [HA-5935]

కాపు, 39, 2వ పెళ్ళి గవర్నమెంట్ ఎంప్లాయి, 55000/– జీతం, అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను – ఇల్లరికం OK 9666405928 [HA-5935]

SC మాల హిందు M.Tech, 25 yrs, 5' 4'' TCS, SWS - HYD, 40K, చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను 9705960270 [HA-5935]

కులపట్టింపు లేదు రెడ్డి/25y/5'4''/ఫెయిర్/1st మ్యాచ్/MA.BED/Govt టీచర్/60K(pm) సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి తగిన వరుడు కావలెను (ఇల్లరికం ok). Ph: 7893688483. [HA-707520]

కులపట్టింపు లేదు కమ్మ/40y/5'4''/2nd మ్యాచ్/MBA/Govt రైల్వే జాబ్/75k(pm), ఫెయిర్/సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7673923785 [HA-707520]

రెడ్డి/24y/5'5''/B.Tech/SWE/40kpm గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7673939882/ 9951022798. [HA-4858]

కాపు/24y/5'4''/B.Tech/SWE/40kpm గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705345003/ 9951049449. [HA-4858]

S.C.క్రిస్టియన్/25y/5'4''/M.Tech/Govt job ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ 50kpm గల వధువుకు కావలెను. Ph: 8790246602/9676968974. [HA-4858]

కాపు విడో Age: 27y, B.Tech, 20 కోట్ల ప్రాపర్టీ ప్రమాదంలో ఫ్యామిలీని కోల్పోయిన ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Photos: 7207214721 [W-720681]

వేదికలు

మనిషి జీవితం శాశ్వతం కానిది ఉన్నంతకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారా! మీ జీవిత భాగస్వామి కోసం వెంటనే సంప్ర॥ కుల పట్టింపులేని 1వ/2వ/లేట్/ విడో/ పెన్షనర్స్ వ॥ 25-60 సం॥ 7286031653 [HA-712012]

ఫాస్ట్ సెటిల్‌మెంట్ కుల పట్టింపులేని అన్ని కులాల వారికి 1వ, 2వ సంబంధములకై విడో, డైవర్సీ 22 సం॥ నుండి 60 సం॥ వరకు సంబంధాలు చూడబడును. Ph: 6301621607 [HA-22847]

బాబురావు మ్యారేజిబ్యూరో: మాల, మాదిగ స్పెషల్: IAS, IPS, IRS, IRTS, MBBS, M.S, MD, GOVT JOBS, SWE, USA, Group-I, II. Cell: 7893013265. [W-1050963]

కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో. 1వ/2వ/లేట్ మ్యారేజెస్ /డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులముల వారికి ఫ్రాన్డ్ సెటిల్ మెంట్. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. 7286931144 [HA-707086]

శ్రీ సాయి మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల వారికి వివాహ సంబంధాలు చూడబడును మరియు రెండవ పెళ్ళి వారికి కూడా సంబంధాలు చూడబడును. సంప్ర॥ 7288088887/8688557565 [HA-3020]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS/IPS/ MBBS/MD/MCA/Abroad & Govt Job Holders సంప్ర॥ శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182. [H-716912]

కాపు, బలిజ వివాహ సంబంధాల కొరకు www.kapumatches.com ని Mobile తో చూడండి. లేదా మీ Biodata ని మాకు సంప్

శనివారం వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మంత్రులు

ఇదో కొత్త చరిత్ర

సరికొత్త రాజకీయ చరిత్రకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శ్రీకారం

సాక్షి, అమరావతి: సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం రాష్ట్రంలో కొత్త చరిత్రను లిఖించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు దాదాపు 60 శాతం మంత్రి పదవులు ఇస్తూ సామాజిక, రాజకీయ విప్లవం సృష్టిస్తూ నవయుగానికి నాంది పలికారు. ఐదు ఉప ముఖ్యమంత్రి పదవుల్లో నాలుగు ఆ వర్గాలకే కేటాయించి యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. మంత్రిత్వ శాఖల కేటాయింపులోనూ ఆ వర్గాలకు అగ్రాసనం వేసి సామాజిక న్యాయ సాధన పట్ల తన చిత్తశుద్ధిని చాటి చెప్పారు. కీలకమైన హోం, రెవెన్యూ, పురపాలక, జలవనరులు, విద్య, అబ్కారీ– వాణిజ్య పన్నులు, ఆర్ అండ్ బి, కార్మిక– ఉపాధి కల్పన, సాంఘిక, మహిళా–శిశు, బీసీ, మైనార్టీ సంక్షేమం తదితర శాఖలను ఆ వర్గాలకే కేటాయించారు. శాసనసభ స్పీకర్ పదవిని కూడా బీసీ వర్గానికే ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించారు. కాపు సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యమిస్తూ వ్యవసాయ, వైద్య, రవాణా, పర్యాటక శాఖలు కేటాయించి ప్రాధాన్యమిచ్చారు. మహానేత వైఎస్సార్ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర హోం మంత్రిగా మహిళను నియమించడం విశేషం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మంత్రిత్వ శాఖల కేటాయింపులో సముచిత ప్రాధాన్యమిచ్చి సమతౌల్యం సాధించారు. ఈ విధంగా మంత్రి మండలి ఏర్పాటు చేయడం దేశ, రాష్ట్ర చరిత్రలో తొలిసారి కావడం విశేషం.

బీసీలకు అగ్రతాంబూలం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన మంత్రివర్గంలో బీసీలకు అగ్రాసనం వేశారు. 'బీసీ–ఇ'కేటగిరీ కిందకు వచ్చే ముస్లిం మైనార్టీలతో కలిపి బీసీలకు ఎనిమిది మంత్రి పదవులు కేటాయించారు. ఇక శాఖల కేటాయింపులో బీసీ వర్గాలకు అత్యున్నత ప్రాధాన్యమిచ్చారు. సీనియర్ నేత పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించి అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖను కేటాయించడం విశేషం. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఆయన శెట్టి బలిజ సామాజికవర్గంలో రాష్ట్రస్థాయి నేతగా గుర్తింపు పొందారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన యువకుడైన అనిల్ కుమార్ యాదవ్‌కు కీలకమైన జలవనరుల శాఖను కేటాయించారు. నెల్లూరు నియోజకవర్గం నుంచి ఆయన వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. దేశంలోనే పొడవైన తీరం ఉన్న మన రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గం కూడా అధికంగా ఉంది. అందుకే ఆ సామాజిక వర్గానికి చెందిన మోపిదేవి వెంకటరమణారావుకు పశు సంవర్ధక, మత్స్య, మార్కెటింగ్ శాఖలు కేటాయించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఆయన ఇటీవల ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ మంత్రి వర్గంలో స్థానం కల్పించడం చూస్తుంటే బీసీ వర్గాలకు ఎంతటి ప్రాధాన్యమిచ్చారనేది ఇట్టే తెలుస్తోంది. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన బొత్స సత్యనారాయణను అత్యధిక ప్రాధాన్యమున్న పురపాలక శాఖ మంత్రిగా నియమించారు. గతంలో ఓసారి ఎంపీగా చేసిన ఆయన విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. పోలినాటి వెలమ సామాజిక వర్గానికి చెందిన ధర్మాన కృష్ణదాస్‌కు రోడ్లు, భవనాల శాఖను కేటాయించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. రాయలసీమలో అత్యధికంగా ఉండే బీసీ వర్గాలైన బోయ, కురుబ సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాధాన్యమిచ్చారు. బోయ సామాజిక వర్గానికి చెందిన గుమ్మనూరు జయరాంను కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా నియమించారు. ఈయన కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. కురబ సామాజిక వర్గానికి చెందిన మాలగుండ్ల శంకర్ నారాయణకు బీసీ సంక్షేమ శాఖను కేటాయించారు. ఈయన తొలిసారి గెలిచినప్పటికీ మంత్రి మండలిలో స్థానం కల్పించడం ఆ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కల్పించిన ప్రాధాన్యతకు నిదర్శనం.

మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవి

బీసీ–ఇ కేటగిరి కిందకు వచ్చే ముస్లిం వర్గానికి చెందిన అంజాద్ బాషాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఉప ముఖ్యమంత్రిగా నియమించి ఆయనకు అరుదైన గౌరవం కల్పించారు. కడప నుంచి వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖను కేటాయించారు.

ఎస్సీలకు అత్యున్నత రాజకీయ గౌరవం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీలకు రాజకీయంగా అత్యున్నత గుర్తింపునిస్తూ ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చారు. అంతే కాకుండా ఏకంగా ఐదు మంత్రి పదవులు కేటాయించడం ద్వారా ఎస్సీ వర్గాలకు తాను ఎంతటి ప్రాధాన్యమిస్తోంది చేతల్లో చూపించారు. మాల సామాజిక వర్గానికి మూడు, మాదిగ సామాజిక వర్గానికి రెండు పదవులు ఇచ్చారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే కలత్తూరు నారాయణస్వామిని ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. మాల సామాజిక వర్గానికి చెందిన ఆయనకు కీలకమైన అబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖలను కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన చిత్తూరు జిల్లా సత్యవేడు నుంచి ఓసారి, గంగాధర నెల్లూరు నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మాల సామాజిక వర్గానికి చెందిన మహిళ ఎమ్మెల్యే మేకతోటి సుచరితను రాష్ట్ర హోం మంత్రిగా నియమించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఆమె మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మాల సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత పినిపె విశ్వరూప్‌కు సాంఘిక సంక్షేమ శాఖను కేటాయించారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆదిమూలపు సురేష్‌కు కీలకమైన విద్యా శాఖను కేటాయించారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నుంచి ఆయన మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మాదిగ సామాజిక వర్గానిక చెందిన తానేటి వనితను మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నుంచి ఆమె రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

కాపు సామాజిక వర్గానికి పెద్దపీట

రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యం కలిస్తూ ఆ వర్గానికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చారు. నాలుగు మంత్రి పదవులు కూడా కేటాయిస్తూ వారికి కీలకమైన శాఖలు కేటాయించి పెద్దపీట వేశారు. ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని)ను ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. ఆయనకు అత్యధిక ప్రాధాన్యమున్న వైద్య శాఖను కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆళ్ల నాని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎంతో ప్రాధాన్యమున్న వ్యవసాయ శాఖను కురసాల కన్నబాబుకు కేటాయించారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి ఈయన రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రవాణా, సమాచార శాఖలను పేర్ని శ్రీవెంకటరామయ్య(నాని)కు కేటాయించారు. ఆయన కృష్ణా జిల్లా మచిలీపట్నం నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవంతి శ్రీనివాస్)కు పర్యాటక, సాంస్కృతిక, యువజ సర్వీసుల శాఖను కేటాయించారు. రాష్ట్రంలో పర్యాటక హబ్‌గా ఉన్న విశాఖపట్నం నగరానికి చెందిన ఆయనకు అందుకు సంబంధించిన శాఖలు కేటాయించడం ద్వారా తగిన ప్రాధాన్యమిచ్చారు. భీమిలి నియోజకవర్గం నుంచి ఈయన రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

గిరిజనులకు రాజకీయ అగ్రాసనం

రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో ఉన్న గిరిజనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజకీయంగా అత్యున్నత స్థానం కల్పించారు. పాముల పుష్ప శ్రీవాణిని ఉప ముఖ్యమంత్రిగా నియమిస్తూ.. ఆమెకు గిరిజన సంక్షేమ శాఖను కేటాయించారు. విజయనగరం జిల్లా కురుపాం నియోజకవర్గం నుంచి ఆమె వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

సామాజిక సమతౌల్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన మంత్రివర్గంలో ఇతర సామాజిక వర్గాలకూ సముచిత స్థానం కల్పించి సమతౌల్యం పాటించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నలుగురికి మంత్రులుగా అవకాశం కల్పించి కీలక శాఖలు కేటాయించారు. సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనుల శాఖ మంత్రిగా నియమించారు. చిత్తూరు జిల్లాకు చెందిన ఈయన ఆరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మరో సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డిని కీలకమైన విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రిగా కీలక స్థానం కల్పించారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు నుంచి ఆయన ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గత శాసనసభలో పీఏసీ చైర్మన్‌గా సమర్థత నిరూపించుకున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి అత్యధిక ప్రాధాన్యమున్న ఆర్థిక శాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం నుంచి ఆయన వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మేకపాటి గౌతంరెడ్డిని కీలకమైన పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రిగా నియమించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఆయన వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కమ్మ, క్షత్రియ, వైశ్య సామాజిక వర్గాలకు ఒక్కో మంత్రి పదవి కేటాయించి ఆ వర్గాలకు గుర్తింపునిచ్చారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల మంత్రిగా నియమించారు. కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం నుంచి ఈయన వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన చెరుకువాడ శ్రీరంగనాథ రాజును గృహ నిర్మాణ శాఖ మంత్రిగా నియమించారు. ఈయన ఎమ్మెల్యేగా ఎన్నికవడం ఇది రెండోసారి. వైశ్య సామాజిక వర్గానికి చెందిన వెలంపల్లి శ్రీనివాస్‌ను దేవాదాయ శాఖ మంత్రిగా నియమించారు.

మహిళలకు మహోన్నత స్థానం

వైఎస్ జగన్ మహిళలకు రాజకీయంగా మహోన్నత స్థానాన్ని కల్పించడం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ముగ్గురు మహిళలకు తన మంత్రివర్గంలో స్థానం కల్పించడమే కాక వారిలో ఒకరిని ఉప ముఖ్యమంత్రిగా నియమించడం ద్వారా మహిళలకు తానెంతటి గుర్తింపునిచ్చేది చెప్పారు. కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణిని ఉప ముఖ్యమంత్రిగా నియమించి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖను కేటాయించారు. అత్యంత కీలకమైన హోం మంత్రిత్వ శాఖను దళిత మహిళకు కేటాయించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 2009లో తొలిసారి రాష్ట్రంలో ఓ మహిళను హోం మంత్రిగా నియమించారు. సబితా ఇంద్రారెడ్డిని హోంమంత్రిని చేశారు. తండ్రి స్ఫూర్తిని తనయుడు వైఎస్ జగన్ కొనసాగిస్తూ తన మంత్రివర్గంలో హోం మంత్రిగా దళిత మహిళ మేకతోటి సుచరితను నియమించారు. ఇక మహిళా, శిశు–సంక్షేమ శాఖ మంత్రిగా తానేటి వనితకు అవకాశం కల్పించారు.

ప్రాంతీయ సమతౌల్యం

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు తన మంత్రివర్గంలో సమాన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాంతీయ సమతౌల్యం సాధించారు. ఉత్తరాంధ్రకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు కీలకమైన పురపాలక, ఆర్ అండ్ బి, గిరిజన సంక్షేమ, పర్యాటక మంత్రిత్వ శాఖలు ఇచ్చారు. ఉభయ గోదావరి జిల్లాలకు రెండు ఉప ముఖ్యమంత్రి పదవుల తోపాటు రెవెన్యూ, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ, వైద్య, గృహనిర్మాణ, మహిళా–శిశు సంక్షేమ శాఖలు కేటాయించారు. కృష్ణా–గుంటూరు జిల్లాల నుంచి ఐదు మందికి మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. కీలకమైన హోం, రవాణా, సమాచార, పౌరసరఫరాలు, దేవాదాయ, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్ శాఖలు కేటాయించారు. ప్రకాశం–నెల్లూరు జిల్లాల నుంచి నలుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కీలకమైన విద్యుత్, విద్య, పరిశ్రమలు, జలవనరుల శాఖలు కేటాయించారు. రాయలసీమ జిల్లాలకు ఆరు మంత్రి పదవులు దక్కాయి. రెండు ఉప ముఖ్యమంత్రి పదవులతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక, అబ్కారీ, వాణిజ్య పన్నులు, కార్మిక, ఉపాధి కల్పన, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు కేటాయించారు. సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా దేశంలో కొత్త రాజకీయ చరిత్రకు నాంది పలికారు. సంక్షేమ, అభివృద్ధి పాలన దిశగా ప్రభుత్వ పాలన వ్యవస్థను పరుగులు పెట్టించి రాజన్న రాజ్య స్థాపనకు ఉద్యుక్తులయ్యారు.

కల్లెదుటే మేనిఫెస్టో | సీఎం చాంబర్ ఎదుట నవరత్నాల బోర్డులు

సాక్షి, అమరావతి: 'మా ఎన్నికల మేనిఫెస్టో మాకు ఓ బైబిల్.. ఓ ఖురాన్.. ఓ భగవద్గీత..' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరచూ చెబుతుంటారు. మేనిఫెస్టోకు ఎంతగా ప్రాధాన్యతను ఇస్తున్నామనేది మాటల్లో కాదు.. చేతల్లో కూడా చూపించాలనే తపన ఆయనలో ఉంది. అందుకే సచివాలయంలో తాను కూర్చునే అధికారిక ఛాంబర్‌కు వచ్చి పోయే దారిలో ఆయన ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లోని అంశాలన్నింటినీ ఫ్రేములుగా కట్టించి గోడలకు ఆకర్షణీయంగా అలంకరింపజేశారు. అంతే కాదు, తన ఛాంబర్ లోపల ఎన్నికల మేనిఫెస్టో ప్రతికి సంబంధించిన పెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. తాను ముఖ్యమంత్రిగా విధి నిర్వహణలో ఉన్నప్పుడు తానిచ్చిన వాగ్దానాలు, ప్రజా సంక్షేమం కోసం చేయాల్సిన పనులు తనకు ఎపుడూ గుర్తుండేలా, ఎప్పుడూ తనను హెచ్చరిస్తూ ఉండేలా జగన్ ఈ విధంగా ఏర్పాటు చేసుకోవడం అందరినీ ఆకర్షించింది. ఛాంబర్ లోపల తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలువెత్తు చిత్ర పటాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

ఆశావర్కర్ల వేతనాల పెంపు ఫైల్‌పై సీఎం తొలి సంతకం

- అనంతపురం–అమరావతి ఎక్స్‌ప్రెస్ ఫైల్‌పై రెండో సంతకం
- జర్నలిస్టుల ఇన్సూరెన్స్ రెన్యువల్ ఫైల్‌పై మూడో సంతకం
- ఉదయం 8.39 గంటలకు సీఎం కుర్చీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శనివారం తొలిసారిగా సచివాలయంలో అడుగుపెట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఉదయం 8.39 గంటలకు సచివాలయం తొలి బ్లాక్ మొదటి అంతస్తులోని తన కార్యాలయంలోకి ప్రవేశించిన వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారు. అంతకుముందు ఆయన తన కార్యాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవుడి పటాల వద్ద కొబ్బరికాయ కొట్టారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

42 వేల మంది ఆశా వర్కర్లకు ప్రయోజనం

ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్ల వేతనాలు రూ.3,000 నుంచి రూ.10 వేలకు పెంచిన ఫైలుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలి సంతకం చేశారు. రాష్ట్రంలో 42 వేల మంది ఆశా వర్కర్లు ఉండగా వారి వేతనాలను ఒకేసారి పది వేల రూపాయలకు పెంచడంతో ఏటా రూ.504 కోట్ల మేరకు వారికి ప్రయోజనం కలగనుంది. అనంతపురం–అమరావతి ఎక్స్‌ప్రెస్ వేకి సంబంధించి నిరంభ్యతర సర్టిఫికెట్ ఫైల్‌పై ముఖ్యమంత్రి రెండో సంతకం చేశారు. జర్నలిస్టుల ఇన్సూరెన్స్ రెన్యువల్‌కు సంబంధించిన ఫైలుపై ముఖ్యమంత్రి మూడో సంతకం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లం, డీజీపీ గౌతం సవాంగ్, వైస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి, ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేద్దాం

పరిపాలనలో పారదర్శకత పెంచడంతో పాటు అవినీతి సమూలంగా నిర్మూలించేందుకు అధికార యంత్రాంగం అంతా సహకరించాలని సీఎం కోరారు. తన కార్యాలయంలోకి ప్రవేశించిన అనంతరం వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులనుద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. పరిపాలనలో మార్పు, కొత్త దనం తేవాలని ప్రజలు తమకు అఖండ మెజారిటీ ఇచ్చారని, వారి ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీలే కాకుండా అధికార యంత్రాంగం కూడా ప్రజలకు జవాబుదారీగా, బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వృథా ఖర్చులను తగ్గించి డబ్బులు ఆదా చేసేందుకు అధికార యంత్రాంగం సహకరించాలని కోరారు. అనవరమైన వ్యయాలను తగ్గిస్తూ నిధులు ఆదా చేసే ప్రతిపాదనలను తెచ్చేవారిని సన్మానిస్తామని ప్రకటించారు.

ఉద్యోగులకు 27 శాతం ఐఆర్

సీపీఎస్ రద్దు పైనా 10న జరిగే కేబినెట్‌లో నిర్ణయం.. ఉద్యోగులతో సీఎం

సాక్షి, అమరావతి: ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 27 శాతం మధ్యంతర భృతి ఇస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. తొలిసారిగా శనివారం సచివాలయంలో సీఎం కార్యాలయనికి వచ్చిన సందర్భంగా ఆయనకు సచివాలయ ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిబ్బంది జై జగన్ అంటూ పెద్దవత్తున నినాదాలు చేయడమే కాకుండా మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగాలని నినదించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతీ విభాగంలో ప్రతీ కార్యదర్శి, శాఖాధిపతి దగ్గర మేనిఫెస్టో ఉండాలని అందరికీ చెప్పానని, అది చెత్తబుట్టలో వేయడానికి కాదన్నారు. అందులోని ప్రతీ అంశాన్ని మళ్లీ ఎన్నికలు వచ్చే నాటికల్లా అమలుచేసి, మంచి ప్రభుత్వం ఇచ్చినందున ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. ప్రజలు మంచి ప్రభుత్వాన్ని కోరి ఓట్లు వేసారని, మంచి ప్రభుత్వం అంటే నేనొక్కడినే కాదని, మీ అందరినీ కలుపుకున్నదే మంచి ప్రభుత్వమని వైఎస్ జగన్ వివరించారు. మేనిఫేస్టోలోని అన్ని అంశాలను అమలుచేయాలని కార్యదర్శులందరికీ చెప్పానని ఆయన వారికి చెప్పారు. మేనిఫెస్టోలో చెప్పిన అంశాల్లో ఉద్యోగులకు సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయన్నారు.

10న కేబినెట్‌లో ఐఆర్‌పై నిర్ణయం

కాగా, కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు 27 శాతం ఐఆర్ ఇస్తూ నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సీపీఎస్ రద్దుపై కూడా ఈ నెల 10న జరిగే కేబినెట్‌లో చర్చిస్తామని.. దాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే దానిపై కమిటీని ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే, కాంట్రాక్టు పద్ధతిన ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల అర్హత, సర్వీసు ఆధారంగా వీలైనంత ఎక్కువ మందిని ప్రభుత్వంలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. దీంతోపాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంపుపైనా కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్ వారికి భరోసా ఇచ్చారు. గతంలో మాజీ సీఎం చంద్రబాబుతో పనిచేసి ఉండటంవల్ల కొంతమంది ఉద్యోగులు ఆయనతో సన్నిహితంగా ఉండి ఉండవచ్చునని, ఆ విషయాన్ని తాను తప్పుగా భావించనని.. ఆ అంశాలను పట్టించుకోబోనని కూడా వైఎస్ జగన్ స్పష్టంచేశారు.

జగన్ టీమ్ 25

కొలువు దీరిన కొత్త మంత్రులు ● నిరాడంబరంగా ప్రమాణస్వీకారం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం 25 మంది సభ్యులతో తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ముందే ప్రకటించిన విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 60 శాతం మంత్రి పదవులను కేటాయించడమే కాకుండా రాజకీయాల్లో చరిత్ర సృష్టిస్తూ... వారిలో ఐదుగురికి ఉప ముఖ్యమంత్రి పదవులను కట్టబెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఓ మహిళకు అందునా ఓ గిరిజన మహిళకు ఉప ముఖ్యమంత్రి హోదాను కల్పించి జగన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఐదుగురు ఉప ముఖ్యమంత్రుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు వర్గానికి చెందిన ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్ శుక్రవారం సాయంత్రం అందజేసిన మంత్రివర్గ సభ్యుల జాబితాను రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ఆమోదించారు. శనివారం వెలగపూడి వద్ద సచివాలయ ప్రాంగణం బయట మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై గవర్నర్ నరసింహన్ 25 మంది కొత్త మంత్రులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. వైఎస్సార్ సీపీ శ్రేణుల కోలాహలం, అభిమానుల సందడి, కరతాళ ధ్వనుల మధ్య ఆహ్లాదకరవాతావరణంలో కొత్త మంత్రులు ప్రమాణం చేశారు. మంత్రి పదవులు చేపట్టబోయే వారందరికీ ఒక రోజు ముందుగానే ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో) నుంచి సమాచారం రావడంతో వారంతా తమ కుటుంబ సభ్యులు, అనుచరులు, అభిమానులతో కలిసి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి చేరుకున్నారు.

జిల్లాల క్రమంలో... ఒక్కొక్కరుగా...

వేదికపైకి గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర అధికారులు చేరుకోగానే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఎల్వీ సుబ్రహ్మణ్యం లేచి మంత్రుల పదవీ ప్రమాణ స్వీకారం జరుగుతుందని ప్రకటించారు. సరిగ్గా ఉదయం 11.49 నిమిషాల నుంచి మంత్రులు ఒక్కొక్కరుగా ప్రమాణం చేయడం ప్రారంభించారు. తొలుత శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన ధర్మాన కృష్ణదాస్ పదవీ ప్రమాణం చేశారు. తరువాత విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ, పాముల పుష్ప శ్రీవాణి, విశాఖ జిల్లాకు చెందిన ముత్తంశెట్టి(అవంతి) శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కురసాల కన్నబాబు, పిల్లి సుభాష్ చంద్రబోస్, పినిపె విశ్వరూప్, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఆళ్ల వంశీ కృష్ణ శ్రీనివాస్(నాని), చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తానేటి వనిత, కృష్ణా జిల్లాకు చెందిన కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), పేర్ని వెంకట్రామయ్య(నాని), వెల్లంపల్లి శ్రీనివాస్, గుంటూరు జిల్లాకు చెందిన మేకతోటి సుచరిత, మోపిదేవి వెంకటరమణారావు, ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆదిమూలపు సురేష్, పీఎస్సార్ నెల్లూరు జిల్లాకు చెందిన పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, మేకపాటి గౌతమ్‌రెడ్డి, చిత్తూరు జిల్లాకు చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కళత్తూరు నారాయణస్వామి, కర్నూలు జిల్లాకు చెందిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గుమ్మనూరు జయరామయ్య, వైఎస్సార్ జిల్లాకు చెందిన షేక్ బేపారి అంజాద్ బాషా, అనంతపురం జిల్లాకు చెందిన మాలగుండ్ల శంకరనారాయణ మంత్రులుగా

ప్రేరేపిత ఉగ్రవాదంతో ముప్పు

ప్రధాని మోదీని 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్' మెడల్‌తో సత్కరిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు సోలిహ్

- మాల్దీవుల పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- భారత ప్రధానికి 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్'తో సత్కారం
- ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు

మాలి: ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదమే ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా మారిందని, దీనిపై పోరాటం సాగించేందుకు అందరూ ఏకం కావాలని భారత ప్రధాని మోదీ ప్రపంచ నేతలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాల్దీవుల పార్లమెంట్ మజ్లిస్‌ను ద్దేశించి ప్రసంగించారు. ప్రధానిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ 'పొరుగుకే మొదటి ప్రాధాన్యం'అన్న ప్రభుత్వ విధానంలో భాగంగా మొట్టమొదటి పర్యటన మాల్దీవులతో ప్రారంభించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మాల్దీవుల రాజధాని మాలీకి చేరుకున్న మోదీకి విమానాశ్రయంలో విదేశాంగ మంత్రి అబ్దుల్లా షాహిద్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రిపబ్లిక్ స్క్వేర్ వద్ద అధ్యక్షుడు సోలిహ్ సాదర స్వాగతం పలికారు. మోదీ సైనిక దళాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అధ్యక్షుడు మొహమ్మద్ సోలిహ్ ఆయనకు విదేశీ ప్రముఖులకిచ్చే అత్యున్నత పురస్కారం రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్‌తో గౌరవించారు. మోదీ భారత క్రికెట్ జట్టు సభ్యుల సంతకాలతో కూడిన క్రికెట్ బ్యాట్‌ను సోలిహ్‌కి బహూకరించారు. రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు క్రికెట్ దోహద పడుతుందని, మాల్దీవుల్లో క్రికెట్ అభివృద్ధికి సాయపడతామని తెలిపారు. అనంతరం ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఫెర్రీ సేవలను ప్రారంభించడం వంటి పలు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

ఉగ్రవాదంపై అంతర్జాతీయ సదస్సు జరగాలి

చరిత్రకు పూర్వం నుంచే భారత్, మాల్దీవుల మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయని భారత ప్రధాని మోదీ అన్నారు. మాల్దీవుల పార్లమెంట్‌లో ఆయన ప్రసంగిస్తూ..స్పీకర్‌గా ఎన్నికైన మొహమ్మద్ నషీద్ మజ్లిస్‌మొదటి సమావేశానికి తనను ఆహ్వానించాలని నిర్ణయించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ చర్య ప్రతి భారతీయుడిని కదిలించి, ఇక్కడి ప్రజల పట్ల గౌరవాన్ని పెంచిందన్నారు. మాల్దీవుల్లో ప్రజాస్వామ్యం బలపడేందుకు ప్రతి భారతీయుడూ వెన్నంటి ఉంటారని భరోసా ఇచ్చారు. 'ఉగ్రవాదం ఏదో ఒక దేశానికే పరిమితమైంది కాదు, అది నాగరికతకే పెనుముప్పు. ప్రపంచ దేశాలన్నీ కలిసి వాతావరణ మార్పులపై సమావేశాలు, చర్చలు జరిపిన విధంగానే ఉగ్రవాదం అంశంపైనా అంతర్జాతీయ సదస్సు జరపాల్సి ఉంది' అని పేర్కొన్నారు. ఉగ్రవాదుల్లో మంచి వారు, చెడ్డ వారు ఉన్నారంటూ కొందరు తేడా చూపుతూ పొరపాటు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాల ప్రేరేపిత ఉగ్రవాదం ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలని ఆయన పరోక్షంగా పాకిస్తాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ తరహా ఉగ్రవాదం తీవ్ర ప్రమాదకరంగా మారిన ప్రస్తుత తరుణంలో ప్రపంచ నేతలంతా ఏకం కావాలని ఆయన కోరారు.

ఇద్దరు నేతల ఉమ్మడి ప్రకటన

రెండు దేశాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కలిసికట్టుగా సమర్థంగా ఎదుర్కోవాలని ప్రధాని మోదీ, అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్ నిర్ణయించారు. ఈ మేరకు వారిద్దరూ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. 'రెండు దేశాల ఉమ్మడి భద్రతా పరమైన అంశాల గుర్తించి, ఈ ప్రాంతంలో సుస్థిరత సాధించేందుకు పరస్పరం సహకరించుకోవాలి. రెండు దేశాల్లోనూ ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరగనివ్వరాదు. హిందూమహా సముద్ర ప్రాంతంలో శాంతి, సుస్థిరత నెలకొల్పేందుకు సహకారం బలోపేతం చేసుకోవాలి. సమన్వయంతో కూడిన గస్తీ, నిఘా, సమాచార మార్పిడి, బలగాల పెంపు తదితర అంశాల ద్వారా సముద్ర ప్రాంత రక్షణను బలోపేతం చేసుకోవాలి.

మెరుగవుతున్న సంబంధాలు

గత ఏడాది నవంబర్‌లో సోలిహ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. భారత ప్రధాని మాల్దీవులు సందర్శించడం ఎనిమిదేళ్లలో అదే ప్రథమం. గత ఏడాది ఫిబ్రవరిలో అప్పటి అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ చైనా పరోక్ష జోక్యం ప్రభావం ఫలితంగా దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించడం వంటి పలు చర్యలతో రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దిగజారిన విషయం తెలిసిందే. సోలిహ్ అధికారంలోకి వచ్చాక భారత్–మాల్దీవుల సంబంధాలు తిరిగి గాడినపడ్డాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత్‌లో పర్యటించిన సందర్భంగా బెంగళూరులో జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ను మాల్దీవుల అధ్యక్షుడు సోలిహ్ వీక్షించారు. అనంతరం ఆయన తమ దేశంలో క్రికెట్ అభివృద్ధికి భారత్ సాయం కోరారు.

కేరళ నాకెంతో ప్రియమైనది

తిరువనంతపురం: లోక్‌సభ ఎన్నికల్లో గెలచాక మోదీ తొలిసారిగా కేరళలో పర్యటించారు. కేరళ బీజేపీ విభాగం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న ప్రధాని.. తన సొంత నియోజకవర్గం వారణాసి మాదిరిగానే కేరళ తనకెంతో ప్రియమైనదని చెప్పారు. బీజేపీకి అద్భుత విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ' ఈ ఎన్నికలు వ్యతిరేక శక్తుల్ని తిరస్కరించాయి. చెడుపై మంచి విజయం సాధించింది. ఇదే స్ఫూర్తితో నవ భారత నిర్మాణానికి అందరం కలసికట్టుగా పనిచేయాలి'' అని మోదీ పిలుపునిచ్చారు. కేరళలో మాకు ఒక్క సీటు రాకపోయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రజలపై ఎంతో గౌరవం ఉంది. ఇక్కడ ప్రజలు ఎంతో అద్భుతమైన వారు. వారితో బంధం మరింత దృఢపడాలని కోరుకుంటున్నాను'' అని అన్నారు.

గురువాయూర్‌లో మోదీ తులాభారం

కేరళ పర్యటనలో భాగంగా మోదీ గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయాన్ని దర్శించుకున్నారు. స్వామివారి సమక్షంలో తామరపూలతో తులాభారం నిర్వహించారు. తామరపూలతో మోదీ శ్రీకృష్ణుడికి మొక్కును చెల్లించుకున్నారు. గురువాయూర్ ఆలయం పరమ పవిత్రమైనది. కృష్ణ భగవానుడికి అరటిపళ్లు, తామరపూలు, నెయ్యి సమర్పించారు. ప్రధాని మోదీ శ్రీకృష్ణ ఆలయంలో దాదాపుగా 20 నిముషాలు సేపు గడిపారు. కేరళ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభాలతో శ్రీకృష్ణ ఆలయ అధికారులు ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేరళ సంప్రదాయ వస్త్రధారణ అయిన తెలుపు రంగు ముండు(ధోతీ), కుర్తాతో పాటు శాలువాను మోదీ ధరించారు.

గురువాయూర్‌లో పంచెకట్టులో ప్రధాని అభివాదం. తామరపుష్పాలతో తులాభారం దృశ్యం

విమానయానం మరికొంత ఖరీదు

న్యూఢిల్లీ: విమానయానం ఇకపై మరికొంత ఖరీదు కానుంది. విమానయాన భద్రత ఫీజును (ఏఎస్ఎఫ్) పౌర విమానయాన శాఖ పెంచాలని నిర్ణయించింది. ప్రతి భారతీయ ప్రయాణికుడి నుంచి ప్రస్తుతం వసూలు చేస్తున్న రూ.130 ఫీజును రూ.150కి పెంచనుంది. జూలై 1వ తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుందని అధికారిక పత్రం ఒకటి వెల్లడించింది. కాగా విదేశీ ప్రయాణికులకు ఏఎస్ఎఫ్‌ను 3.25 అమెరికన్ డాలర్ల (రూ.225) నుంచి 4.85 డాలర్లకు (రూ.336) పెంచుతున్నట్లు ఆ డాక్యుమెంట్ పేర్కొంది. పీఎస్ఎఫ్ (ప్యాసింజర్ సర్వీస్ ఫీజు (భద్రత కేటగిరీ) స్థానంలో ఏఎస్ఎఫ్ వచ్చిందని పౌర విమానయాన శాఖ ఉత్తర్వు తెలిపింది.

బీజేపీతో టచ్‌లో 25 మంది ఎమ్మెల్యేలు

ముంబై: కాంగ్రెస్, ఎన్సీపీలకు చెందిన కనీసం 25 మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని మహారాష్ట్ర జలవనరుల మంత్రి గిరీష్ మహాజన్ శనివారం ముంబైలో చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు విపక్షానికి భారీ ఎదురుదెబ్బ తగలనుందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కాంగ్రెస్, ఎన్సీపీ ఎమ్మెల్యేలు పలువురు తనతో టచ్‌లో ఉన్నారని, కొందరు తనను వ్యక్తిగతంగా కలిశారని, కొందరు ఫోన్ చేశారని చెప్పారు. మరికొందరు మూడో వ్యక్తిద్వారా బీజేపీలో చేరేందుకు తమ ఆసక్తిని వ్యక్తం చేశారని చెప్పారు. తన చుట్టూ ఉన్నవారు త్వరలోనే ఏదో ఒక సమయంలో పార్టీ మారవచ్చనే సంగతి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ చవాన్‌కు తెలియదన్నారు.

ఎవరైనా బేషరతుగానే చేరాలి

స్వయంగా ముఖ్యమంత్రే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలను మహాజన్ ఖండించారు. పార్టీలో బేషరతుగానే చేరాలన్న విషయం కొత్తగా వచ్చేవారికి బీజేపీ స్పష్టం చేసిందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేత రాధాకృష్ణ విఖే తమ పార్టీలో చేరవచ్చని చెప్పారు.

ఎయిర్‌పోర్ట్‌లో తప్పిన ముప్పు

ఎయిర్‌పోర్ట్ నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ

పణజి: గోవా డబోలిం అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. భారత నావికాదళానికి చెందిన యుద్ధ విమాన టేకాఫ్ సమయంలో దాన్నుంచి ఇంధనం ట్యాంకు జారి రన్‌వేపై పడింది. ట్యాంకు నుంచి మంటలు వ్యాపించాయి. సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. రన్‌వే శుభ్రం చేశాక మధ్యాహ్నం నుంచి యథావిధిగా విమానాలు నడిచాయి.

12న కర్ణాటక కేబినెట్ విస్తరణ

బెంగళూరు: ఈ నెల 12వ తేదీన కేబినెట్ విస్తరణ ఉంటుందని కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి శనివారం ప్రకటించారు. శనివారం గవర్నర్‌తో భేటీ తర్వాత కేబినెట్ విస్తరణ విషయాన్ని సీఎం ట్వీట్‌చేశారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్–జేడీఎస్ సంకీర్ణం బీజేపీ హవాలో కేవలం రెండు సీట్లు గెల్చుకోవడం తెల్సిందే. ఈ నేపథ్యంలో రెండు పార్టీల్లో అసమ్మతి ఎక్కువైంది. ఈ అసంతృప్తులను బుజ్జగించేందుకే కేబినెట్ విస్తరణ అంశం తెరపైకొచ్చింది. ప్రస్తుతం కర్ణాటక సంకీర్ణ ప్రభుత్వంలో కాంగ్రెస్‌కు 22, జేడీఎస్‌కు 12 మంత్రి పదవులు ఇవ్వాలని ఒప్పందం కుదిరింది.

జీ20 ఆర్థిక మంత్రుల భేటీకి నిర్మల

న్యూఢిల్లీ/ఫుకోకా: పన్ను ఎగవేయడం, పన్ను కట్టకుండా తప్పించుకోవడం వంటి సమస్య లను అధిగమించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రముఖంగా ప్రస్తావించారు. జపాన్‌లోని ఫుకోకాలో ప్రారంభమైన జీ–20 దేశాల ఆర్థికమంత్రుల సమావేశం సందర్భంగా ఆధునిక అంతర్జాతీయ పన్ను విధానంపై సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ శనివారం ఒక ట్వీట్ చేసింది. సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు కూడా పాల్గొనే జీ–20 భేటీ రెండురోజుల పాటు కొనసాగనుంది. అంతర్జాతీయ పన్ను విధానం, ప్రపంచ ఆర్థికవ్యవస్థ వంటి అంశాల్లో ఎదుర్కొంటున్న ముప్పులు, సవాళ్లపై ఈ సమావేశం దృష్టి పెట్టే అవకాశం ఉంది.

రైళ్లలో ఇక మసాజ్ సేవలు!

న్యూఢిల్లీ: భారతీయ రైల్వే చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఓ వినూత్న పథకానికి తెరలేపింది. ఇక నుంచి రైళ్లలో మసాజ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. తొలుత ఈ సేవలు ఇండోర్ నుంచి వెళ్లే 39 ప్యాసింజర్ రైళ్లలో అందుబాటులోకి రానున్నాయి. వీటిలో డెహ్రాడూన్–ఇండోర్ ఎక్స్‌ప్రెస్ (14317), న్యూఢిల్లీ–ఇండోర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (12416), ఇండోర్–అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ (19325) రైళ్లున్నట్లు ఓ రైల్వే అధికారి తెలిపారు. ఈ సేవలు 20 రోజుల్లో ప్రారంభమవుతాయని, ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు వీటిని పొందవచ్చని తెలిపారు. ప్రయాణికులు రూ.100 చెల్లించి తల, పాదాల మసాజ్ చేయించుకోవచ్చని చెప్పారు. ప్రతి రైలులో ముగ్గురి నుంచి ఐదుగురి వరకు మసాజ్ చేసేవారుంటారు. రైల్వే శాఖ వారికి గుర్తింపు కార్డులు జారీ చేయనుంది.

వయనాడ్‌లో ప్రతినిధులు, చిన్నారులతో రాహుల్

ప్రధాని పర్యటన అబద్ధాలమయం

మోదీపై విరుచుకుపడ్డ రాహుల్

వయనాడ్ (కేరళ): గత లోక్‌సభ ఎన్నికల ప్రచారం సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాలన్నీ అబద్ధాలు, విద్వేషం, విషపూరిత వ్యాఖ్యలతో నిండిపోయాయని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ ప్రజలను విడగొట్టాలనే ఉద్దేశంతో మోదీ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. తమ పార్టీ మాత్రం ప్రేమ, నిజం, ఆప్యాయత వైపు నిలిచిందని పేర్కొన్నారు. వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఎంపీగా తనను గెలిపినందుకు గానూ అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ రాహుల్ కేరళలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం కల్‌పెట్టా, కంబలకాడు, పనమారమ్ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. అనంతరం పలు రోడ్‌షోలలో పాల్గొన్నారు. 'మోదీ దగ్గర డబ్బు, మీడియా, ధనికులైన స్నేహితులు ఉండవచ్చు. కానీ దేశంలో బీజేపీ సృష్టించిన విద్వేషం, అసహనంపై కాంగ్రెస్ ఎప్పటికీ పోరాడుతూనే ఉంటుంది. ప్రేమ, ఆపాయ్యతతో వాటిని అధిగమిస్తుంది'అని రాహుల్ అన్నారు. వయనాడ్‌లో ఎన్నో సమస్యలు ఉన్నాయని.. అందరం కలిసికట్టుగా పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. రాహుల్ రోడ్‌షోలకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది.

రైతులందరికీ పీఎం-కిసాన్

- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం
- ఎన్నికల హామీని నెరవేర్చిన వైనం

న్యూఢిల్లీ: ఎన్నికల హామీని నెరవేరుస్తూ.. రైతులందరికీ ప్రధానమంత్రి కిసాన్ పథకం వర్తింపజేయాలనే నిర్ణయంపై కేంద్రం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 14.5 కోట్ల మంది రైతులకు.. వారికెంత భూమి ఉంది అన్న విషయం పరిగణనలోకి తీసుకోకుండా ఏడాదికి రూ.6 వేల చొప్పున సాయం అందజేస్తారు. మే 31న జరిగిన కొత్త ఎన్డీయే ప్రభుత్వ తొట్టతొలి సమావేశంలోనే ఇందుకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకాన్ని రైతులందరికీ వర్తింపజేస్తామని 2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. దీనిపై శనివారం నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ.. ఈ మేరకు ప్రస్తుతమున్న మినహాయింపు అంశాలను పరిగణనలోకి తీసుకుని లబ్ధిదారులను గుర్తించాల్సిందిగా కోరుతూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసింది. ప్రస్తుతమున్న భూయాజమాన్య విధానాన్ని ఉపయోగించి లబ్ధిదారులను గుర్తించాలని, పీఎం–కిసాన్ పోర్టల్‌లో కుటుంబసభ్యుల వివరాలు అప్‌లోడ్ చేసిన తర్వాత ప్రయోజనాన్ని వారి ఖాతాల్లోకి బదిలీ చేయాలని ఆదేశించింది. అర్హులైన లబ్ధిదారులను గుర్తించే బాధ్యత, వారి డేటా పీఎం–కిసాన్ పోర్టల్‌లో అప్‌లోడ్ అయ్యేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్రాలపై ఉంటుంది.

వీరికి వర్తించదు

సంస్థాగత భూ యజమానులు, రాజ్యాంగ పరమైన పదవులు కలిగిన రైతు కుటుంబాలు, సరీస్సులో ఉన్న లేదా పదవీ విరమణ పొందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, అలాగే ప్రభుత్వం రంగ, స్వతంత్ర ప్రతిపత్తి గల ప్రభుత్వ సంస్థల అధికారులు, ఉద్యోగులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ సిద్ధి (పీఎం–కిసాన్) పథకం కిందకి రారు. డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు వంటి వృత్తి విద్యా నిపుణులు, అలాగే నెలకు రూ.10 వేలకు పైగా పెన్షన్ పొందేవారు, గత మదింపు సంవత్సరంలో ఆదాయ పన్ను కట్టినవారికి కూడా ఈ పథకం వర్తించదు. రూ.75 వేల కోట్ల పీఎం–కిసాన్ పథకాన్ని మధ్యంతర బడ్జెట్ సందర్భంగా ప్రకటించారు. ప్రస్తుతం సవరించిన పథకం ప్రకారం.. మరో 2 కోట్ల మంది రైతులు దీనికింద లబ్ధి పొందుతారు. దీంతో దీని అంచనా వ్యయం కూడా 2019–20లో రూ.87,217.50 కోట్లకు పెరుగుతుంది.

కుటుంబ కథా చిత్రం!

పాశ్వాన్ కుటుంబం నుంచి నలుగురు ఎంపీలు

పట్నా: ఒక కుటుంబం నుంచి ఒకరు ఎంపీ కావడమే గొప్ప. అలాంటిది ఏకంగా నలుగురు ఒకేసారి పార్లమెంట్‌కు ఎన్నిక కావడమంటే విశేషమే. బిహార్‌లోని లోక్‌జన్ శక్తి పార్టీ (ఎల్‌జేపీ) నేత రాంవిలాస్ పాశ్వాన్(73) ఈ ఘనత సాధించనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో ఎన్‌డీయే పొత్తుల్లో భాగంగా ఎల్‌జేపీకి ఆరు సీట్లు దక్కాయి. వాటిలో మూడు చోట్ల.. పాశ్వాన్ కుమారుడు చిరాగ్, సోదరులు పశుపతి, రామచంద్రలు పోటీ చేసి నెగ్గారు. ఈ ఎన్నికల్లో పాశ్వాన్ పోటీ చేయలేదు. అయితే, ఆయన కేంద్ర మంత్రి అయ్యారు. ఎన్డీయేలో ముందుగా కుదిరిన అవగాహన ప్రకారం ఆయన రాజ్యసభకు ఎన్నిక కావాల్సి ఉంది. దీంతో పాశ్వాన్‌తో కలిపి ఆయన కుటుంబంలో నలుగురు ఒకేసారి ఎంపీలుగా ఉన్నట్లవుతుంది. ఇలా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఏకకాలంలో ఎంపీలు కానుండటం పార్లమెంట్ చరిత్రలో ఇదే మొదటిసారి కానుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి గిన్నిస్ కెక్కడం సహా పాశ్వాన్ రాజకీయంగా ఎన్నో రికార్డులు సృష్టించారు. ఇప్పటివరకు ఆయన లోక్‌సభ ఎన్నికల్లో తొమ్మిది సార్లు నెగ్గారు. 1977 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి గిన్నిస్ రికార్డు నెలకొల్పారు.

కొడుకు, ఇద్దరు సోదరులతో పాశ్వాన్ (ఫైల్)

అంతరిక్షంపై ట్రంప్ పరిజ్ఞానమిదీ!

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎప్పుడేం మాట్లాడతారో ఏమని ట్వీట్ చేస్తారో ఆయనకే తెలీదు. ఈసారి ఆయన అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా మీద పడ్డారు. 'అంతరిక్ష పరిశోధనలకు కోట్ల కోట్ల డాలర్లు ఖర్చు చేస్తున్నాం. అవన్నీ చంద్రుడిపై పరిశోధనలకే నాసా ఎందుకు ఖర్చు చేస్తోంది ? 50 ఏళ్ల క్రితమే మనం చంద్రుడిపై కాలు పెట్టాం కదా. రక్షణ, సైన్స్ రంగాల్లో ఇంకా అతిపెద్ద లక్ష్యాలను సాధించాలి. అంగారకుడిపై అధ్యయనం చేయాలి (చంద్రుడు కూడా అంగారకుడిలో భాగమే కదా)' అని ట్వీట్ చేశారు. ఇంకేముంది సోషల్ మీడియా ఆయనపై ట్రోలింగ్ మొదలు పెట్టింది. ఈ ట్వీట్ ఒక వైరల్‌గా మారింది. జోకులు, మెమెలు, వెటకారాలు, వెక్కిరింపులు ఒకటేమిటి నెటిజన్లు ట్రంప్‌ని ఓ ఆటాడుకున్నారు. చంద్రుడు భూమికి ఉపగ్రహమని అయిదో క్లాసు చదివే పిల్లల్ని అడిగినా చెబుతారు. అలాంటిది భూమికి 3.39 కోట్ల మైళ్ల దూరంలో ఉన్న అంగారకుడు చంద్రుడిలో భాగం ఎలా అవుతాడు ? అగ్ర దేశానికి అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తికి ఆ మాత్రం జ్ఞానం లేదా అంటూ వ్యంగ్యబాణాలు విసిరారు. ట్రంప్ అంత అజ్ఞానా అంటూ ఒకరు ఆశ్చర్యపోతే, మరొకరు ట్రంప్ తండ్రి ఆయనకి ఖగోళ శాస్త్రం గురించి ఎన్నడూ చెప్పలేదా? అని విస్తుపోయారు. అసలు అంతరిక్షమంటేనే ఓ రహస్యాల పుట్ట. అంగారకుడిలో చంద్రుడిని భాగం చేసి కొత్త రహస్యాన్ని ప్రపంచానికి ట్రంప్ బట్టబయలు చేశారు అంటూ మరొకరు వ్యంగ్య బాణాలు విసిరారు. అంతరిక్షానికి సంబంధించి అధ్యక్షుడి ట్రాక్ రికార్డు చూస్తే నాసా ట్రంప్ సహాయ సహకారాలు బాగా ఎక్కువగా తీసుకుంటే బాగుంటుందని సలహాలిచ్చారు. గతంలో గ్లోబల్ వార్మింగ్‌పై ట్రంప్ ట్వీట్‌కు మన అస్సామీ అమ్మాయి ఆస్తా శర్మ వెదర్‌కి, క్లైమేట్‌కి తేడా తెలుసుకోవాలంటూ చురకలంటించడం తెల్సిందే.

చంద్రుడు అంగారకుడిలో భాగమే: ట్రంప్

మెక్సికోపై సుంకాల వడ్డింపు రద్దు

మెక్సికో నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 5శాతం సుంకం విధించాలన్న నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్టు ట్రంప్ చెప్పారు. మధ్య అమెరికా నుంచి అక్రమ వలసదారుల రాకను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని మెక్సికో హామీ ఇవ్వడంతో ఆ దేశంపై సుంకం వడ్డించాలన్న ఆలోచనను విరమించుకుంటున్నట్టు ట్రంప్ చెప్పారు. గత వారం ప్రకటించిన ప్రకారం జూన్ 10 నుంచి మెక్సికో ఉత్పత్తులపై సుంకం విధింపు అమల్లోకి రావలసి ఉంది.

ఒక్కో ఓటుపై రూ.700

- ఎన్నికల కోసం ఖర్చుపెట్టిన ఈసీ, రాజకీయ పార్టీలు
- సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అధ్యయనం

దేశంలో ఎన్నికలు ఏవైనా నగదు ప్రవాహం మాత్రం యథేచ్ఛగా సాగుతూ ఉంటుంది. చాలామంది అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో ఖర్చు పెట్టే మొత్తానికి, ఎన్నికల సంఘానికి సమర్పించే వివరాలకు పొంతన ఉండదు. తాజాగా సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చేసిన అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలతో పాటు వేర్వేరు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రూ.55,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్లు ఖర్చు పెట్టినట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ తెలిపింది. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఈసీ పెట్టిన ఖర్చుతో పాటు అభ్యర్థులు చేసిన వ్యయం, తాయిలాలను ఇందులో లెక్కించినట్లు వెల్లడించింది. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన మార్చి 10 నుంచి చివరి విడత ఎన్నికలు జరిగిన మే 19 వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన సంక్షేమ పథకాలు, ఇతర రూపాల్లో ఖర్చుపెట్టిన మొత్తాన్ని ఇందులో కలిపినట్లు పేర్కొంది. ఈ లెక్కల ప్రకారం ఒక్కో నియోజకవర్గంలో పార్టీలన్నీ కలిసి రూ.100 కోట్లను ఖర్చు పెట్టినట్లు తేల్చింది. అంటే ఒక్కో ఓటు కోసం సగటున రూ.700 ఖర్చు పెట్టారన్నమాట. ఒకవేళ ఈసీ ఎన్నికల నిర్వహణ ఖర్చులను, ప్రభుత్వ పథకాల లబ్ధిని తొలగిస్తే ఒక్కో ఓటుపై రాజకీయ పార్టీలు రూ.583 ఖర్చుపెట్టినట్లు అవుతుంది.

పెరిగిపోతున్న ఎన్నికల వ్యయం..

మనదేశంలో రాష్ట్రాలను బట్టి ఒక్కో లోక్‌సభ సభ్యుడు రూ.50 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఖర్చు పెట్టవచ్చు. అదే అసెంబ్లీ అభ్యర్థులైతే రూ.20 లక్షల నుంచి రూ.28 లక్షల వరకూ ఖర్చు చేయొచ్చు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 8,049 అభ్యర్థులు బరిలో నిలవగా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 3,589 మంది పోటీ చేశారు. నిజానికి ఈసీ నిబంధనల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు చేసిన వ్యయం రూ.6,639.22 కోట్లు దాటకూడదు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఈ ఖర్చు రూ.24,000 కోట్లు దాటిపోయిందని స్పష్టం చేసింది. బంగారు ఆభరణాలు, విలువైన లోహాలతో పాటు మత్తుపదార్థాలను సైతం తాయిలాలుగా అందించినట్లు వెల్లడైంది. కేవలం గుజరాత్, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లోనే రూ.1,280 కోట్ల డ్రగ్స్‌ను సీజ్ చేశారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2014 సార్వత్రిక ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి 3 రెట్లు అధికంగా నగదును ఈసీ జప్తు చేసింది.

ఎన్నికల రారాజు బీజేపీ..

ఈ సార్వత్రిక ఎన్నికల ఖర్చులో సింహభాగం బీజేపీదే. ఈ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా రూ.24,750 కోట్ల నుంచి రూ.30,250 కోట్లు ఖర్చు పెట్టిందని సమాచారం. మొత్తం ఎన్నికల ప్రచార వ్యయంలో బీజేపీ వాటా 45 న

హక్కుల కార్యకర్తలను విడుదల చేయాలి

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ప్రజా సంఘాల ధర్నా

సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వివిధ పోరాటాల్లో పాల్గొంటున్న కార్మికులు, దళితులు, మైనార్టీలు, ఆదివాసీలను అరెస్టు చేయడం అణచివేత ధోరణికి నిదర్శనమని ప్రజా సంఘాలు మండిపడ్డాయి. శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన ప్రజా సంఘాలు.. హక్కుల కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. పౌర హక్కుల కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం, బెయిల్ ఇవ్వకపోవడం దారుణమని వరవరరావు, రోనా విల్సన్, మహేశ్ రౌత్, సురేంద్ర కాడ్గిల్ తదితరులు మండిపడ్డారు. ప్రజా పోరాటాలు చేసే వారిపై, చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడే వారిపై ప్రయోగించే చట్టాలు ప్రయోగిస్తూ హక్కుల కార్యకర్తలను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రాజకీయ ఖైదీల విడుదల కమిటీ ఏపీ-తెలంగాణ చాప్టర్ ప్రధాన కార్యదర్శి బి.రవీంద్రనాథ్, పౌర హక్కుల సంఘం తెలంగాణ కమిటీ నేత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వలేక...తోడలేక!

- రూ.80 కోట్లు ఇస్తేనే.. ఎస్ఎల్‌బీసీ పనుల్లో కదలిక
- తవ్వకానికి..నీటి తోడకానికి అవరోధాలు
- ఏడాదిగా ఆగిన సొరంగం పనులు

సాక్షి, హైదరాబాద్: మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ)లో సొరంగాల తవ్వకాల పరిస్థితి. ఎప్పుడూ ఏదో అవాంతరాలతో ఆగుతున్న ఈ పనులకు ప్రస్తుతం సీపేజీ, పాడైన బోరింగ్ యంత్రానికి తోడు నిధుల సమస్య వచ్చి పడింది. గత ఏడాది మే నెల నుంచి ఈ పనులు నిలిచిపోగా, ఇప్పుడు కొత్తగా సీపేజీ సమస్యతో భారీగా నీరు వచ్చి చేరుతూ మొత్తానికి ఎసరు వచ్చేలా ఉంది. తిరిగి పనులను గాడిలో పెట్టేందుకు రూ.80 కోట్ల వరకు చెల్లిస్తే కానీ పనులు ముందుకు సాగవని నిర్మాణ సంస్థ ప్రభుత్వానికి తేల్చిచెప్పడంతో ఇప్పుడు ఆ నిధులు సర్దడం ఎలా అన్నదానిపై ప్రభుత్వం తల పట్టుకుంటోంది.

ఇప్పుడైనా స్పందిస్తారా..?

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగంగా తవ్వాల్సిన రెండు సొరంగాలకు గాను మొదటి దాన్ని శ్రీశైలం డ్యామ్ నుంచి మహబూబ్‌నగర్‌లోని మన్నెవారిపల్లె వరకు తవ్వాలి. దీని మొత్తం పొడవు 43.93 కి.మీ. కాగా, ఇప్పటి వరకు 33.20 కి.మీల పని పూర్తయింది. మరో 10.73కి.మీ.ల పని పూర్తి చేయాల్సి ఉంది. ఈ టన్నెల్‌ను రెండు వైపుల నుంచి తవ్వుతూ వస్తుండగా.. శ్రీశైలం నుంచి జరుగుతున్న పనులు గత ఏడాది మే నెల నుంచి ఆగాయి. టన్నెల్ బోరింగ్ మెషీన్ పాడవడం, కన్వేయర్ బెల్ట్ మార్చాల్సి ఉండటం, ఇతర యంత్రాల్లో మరమ్మతులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇక ఇన్‌లెట్ టన్నెల్ పనుల వద్ద ప్రస్తుతం ఊహించని విధంగా సీపేజీ వస్తోంది. గరిష్టంగా గంటకు 9వేల లీటర్ల మేర నీరు సీపేజీ రూపంలో వస్తుండగా, అంత నీటిని తోడే సామర్థ్యం పనులు చేస్తున్న జేపీ సంస్థ వద్ద లేకపోవడంతో నానా తంటాలు పడాల్సి వస్తోంది. ఈ దృష్ట్యానే యంత్రం మరమ్మతులకు తోడు నీటిని తోడేందుకు తమకు కనిష్టంగా రూ.60కోట్లు అడ్వాన్స్‌గా ఇవ్వాలని ఏజెన్సీ ప్రభుత్వానికి గత ఏడాది నవంబర్ నెలలో కోరింది. ఎన్నికల నేపథ్యంలో అది ఆగి చివరకు దీనిపై చర్యలు తీసుకోవాలని ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం నీటి పారుదల శాఖకు సూచించింది. దీనిపై ఆశాఖ రూ.60 కోట్ల అడ్వాన్సులు కోరుతూ ఆర్థిక శాఖకు పంపినా ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. నిధులు విడుదల చేయలేదు.దీంతో పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. ఈ రూ.60 కోట్లకు తోడు ప్రస్తుతం మరో రూ.20కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.మొత్తంగా రూ.80కోట్లు చెల్లిస్తే కానీ పనులు మొదలయ్యే అవకాశం లేదని ఇటీవల మరోమారు నిర్మాణ సంస్థ ప్రభుత్వానికి మొరపెట్టుకుంది. ఈ నేపథ్యంలో అయినా నిధుల విడుదల జరిగి పనులు మొదలవుతాయో లేదో చూడాలి. అయితే ప్రాజెక్టును రూ.1,925 కోట్లతో ఆరంభించగా, తర్వాత ఈ వ్యయాన్ని రూ.3,074 కోట్లకు సవరించారు. ఇందులో రూ.2,186 కోట్ల మేర నిధులు ఖర్చయ్యాయి.ప్రాజెక్టు పనులను 2022 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నా, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది మరో ఏడాది అదనపు సమయం పట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదని నీటి పారుదల శాఖ వర్గాలే అంటున్నాయి.

Attention Fresh Graduates... Prepare well for
IBPS PO/CLERK | SSC CGL/CHSL
New Batches On 10th & 12th June
RACE www.race4job.com 9985 999900 9912 544004
DSNR | AMPT | NGDA | KPHB | MP | SEC | HPM

SI & కానిస్టేబుల్స్
LONG TERM BATCHES : 12-06-2019
Separate Batches for TM / EM
యూనిక్ 9492459922 9059949607

COACHING @ KPHB, Hyd
Only E/M, Regular & Weekend
CIVILS & GROUP-I,II Prelims Cum Mains
Batch Starts from 12th Jun' 2019
Vali Rameshwar's Rangaraya IAS Academy
9246211058, 9346964028
We have no branches

YVRAO-HYD NEET
Long Term from 18-6-19
20 Students Batch - Ac
Super tips in PHY & CHEM
9100060601, 603

ఆర్జిత సెలవుల పేరిట టీచర్ల అక్రమార్జన..

- పని చేయకున్నా ఈఎల్స్‌కు భారీగా దరఖాస్తులు
- టెన్త్ సప్లిమెంటరీ డ్యూటీ పేరిట సెలవులు తీసుకుంటున్న వైనం
- 100% ఫలితాలు వచ్చిన పాఠశాలల్లోనూ ఇదే తంతు
- ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆరా తీస్తున్న పాఠశాల విద్యా శాఖ

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్జిత సెలవు(ఈఎల్స్)ల ప్రక్రియ గాడితప్పుతోంది. వేసవి సెలవుల్లో విధులు నిర్వహించకున్నా అక్రమంగా పొందుతున్నట్లు విద్యా శాఖ గుర్తించింది. ఒకరిద్దరు కాదు.. ఏకంగా వేలాది మంది బోధన, బోధనేతర సిబ్బంది ఇదే తరహాలో పొందుతున్న వైనంపై విద్యా శాఖకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ ఏడాది ఆర్జిత సెలవులకు ఎవరెవరు దరఖాస్తు చేసుకుంటున్నారనే దానిపై ఆ శాఖ ఆరా తీస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుంచి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జూనియర్ అసిస్టెంట్ లేదా సీనియర్ స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించాలి. సెలవులు పూర్తయ్యే వరకు వారిద్దరు పాఠశాలలో అందుబాటులో ఉండి ఫెయిలైన విద్యార్థుల నామినల్ రోల్స్ (ఎన్ఆర్) రూపకల్పన, ఫెయిల్ విద్యార్థుల మెమోల జారీ, వారి నుంచి అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫీజుల స్వీకరణ తదితర పనులు చేయాల్సి ఉంటుంది. వీరితో పాటు పాఠశాల స్వీపర్ కూడా విధులకు హాజరుకావాలి. ఉద్యోగి పనిచేసిన రోజుల ఆధారంగా ఆర్జిత సెలవులను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. ఈ విధులు నిర్వహించిన ఉద్యోగికి సగటున 10 నుంచి 24 రోజుల వరకు ఈఎల్స్ వస్తాయి. సగటున ఒక్కో ఉద్యోగి సగం నెల వేతనం పొందే అవకాశం ఉంటుంది. ఈ కేటగిరీలో ఏటా రూ.45 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

నూరు శాతం ఫలితాలొచ్చినా..

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన విధులను సాధారణంగా నూరు శాతం కంటే తక్కువ ఫలితాలొచ్చిన పాఠశాలల్లోనే నిర్వహిస్తారు. వంద శాతం ఫలితాలొస్తే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేవారుండరు. కనుక అక్కడ ప్రత్యేకించి విధులు నిర్వహించాల్సిన పనిలేదు. కానీ నూరుశాతం ఫలితాలు సాధించిన స్కూళ్లలోనూ విధులు నిర్వహించినట్లు రికార్డులు రూపొందించి ఆర్జిత సెలవులు పొందుతున్నారు. గతేడాది పలు స్కూళ్లలో ఇదే తంతు జరిగినట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రస్తుత ఏడాది ఈఎల్స్ దరఖాస్తులను సీరియస్‌గా పరిశీలించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 11,026 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో ఈ ఏడాది ఏకంగా 4,374 పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి. ఇందులో ప్రైవేటు పాఠశాలలు 2,279 కాగా, 1,580 జిల్లా పరిషత్ పాఠశాలలు, 59 ప్రభుత్వ పాఠశాలలు, 33 ఎయిడెడ్ పాఠశాలలు, 97 ఆదర్శ పాఠశాలలు, మిగతా కేటగిరీలో కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాలల నుంచి టెన్త్ సప్లిమెంటరీ విధులు నిర్వహించిన కేటగిరీలో ఎందరు ఈఎల్స్ పొందుతున్నారనే వివరాలను రాష్ట్ర కార్యాలయానికి సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ డీఈవోలను ఆదేశించింది.

మెట్రో మరో రికార్డ్

ఒక్కరోజే 2.95 లక్షల మంది ప్రయాణం

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు శుక్రవారం మరో కొత్త రికార్డు నెలకొల్పింది. ఒక్క రోజులో ఏకంగా 2.95 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి మరో అడుగు ముందుకేసింది. వీకెండ్ రోజుల్లో అత్యధికంగా సాధారణ ప్రయాణికులు సైతం తమ విందు, వినోదం, షాపింగ్‌ల కోసం మెట్రో స్టేషన్లను ఎంచుకుంటున్నట్లు తాజా లెక్కలు వెల్లడించాయి. వివిధ రకాల మాల్స్ ఏర్పాటైన అమీర్‌పేట స్టేషన్ నుండి శుక్రవారం ఒక్క రోజే 19 వేల మంది ప్రయాణికులు నమోదు కాగా.. ఇటీవలే ప్రారంభమైన హైటెక్ సిటీ మెట్రో స్టేషన్ నుంచి 17,201 మంది ప్యాసింజర్లు మెట్రో సేవలను ఉపయోగించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పనిచేసే రోజుల్లో 2 మెట్రో రూట్లలో 2.65 మంది ప్యాసింజర్లు సగటున ప్రయాణాలు చేస్తుండగా, వీకెండ్‌లో మాత్రం రోజూ వచ్చిపోయే వారు కాకుండా సాధారణ ప్రయాణికులు (మెట్రో కార్డు లేనివారు) మెట్రో సేవల వైపు మొగ్గుతుండటం శుభపరిణామమని హెచ్ఎంఆర్ పేర్కొంటోంది. 2 నెలల కింద వారానికి 4 వేల మంది చొప్పున పెరిగిన మెట్రో 2 వారాల నుంచి 5 వేల మందికి పెరిగినట్లు ప్రకటించింది. శుక్రవారం నాటి పరిస్థితి చూస్తే అమీర్‌పేట, హైటెక్ సిటీలతోపాటు ఎల్బీ నగర్‌లో 16 వేలు, మియాపూర్‌లో 14 వేలు, కేపీహెచ్‌బీలో 13 వేలు, ఉప్పల్‌లో 10 వేలు, పరేడ్ గ్రౌండ్‌లో 7 వేల మంది ప్రయాణాలు చేశారు. ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ స్టేషన్లలో జిల్లాల నుంచి వస్తోన్న ప్రయాణికుల సందడి అధికంగా కనిపిస్తోంది.

లక్ష్యం సాధిస్తాం: ఎన్వీఎస్‌రెడ్డి, ఎండీ మెట్రో రైల్

హైదరాబాద్ మెట్రో ఆశించిన లక్ష్యం దిశగా పరుగులు పెడుతోంది. వారానికి 5 వేల మంది చొప్పున ప్రయాణికులు అదనంగా యాడ్ అవుతున్నారు. మెట్రో స్టేషన్లు నగరంలో మరో కొత్త హ్యాంగవుట్లకు కేరాఫ్ అడ్రస్‌గా మారబోతున్నాయి. ఇప్పటికే అమీర్‌పేట స్టేషన్ పూర్తి వ్యాపార, వినోద కేంద్రంగా మారిపోయినట్లు ప్రయాణికుల లెక్కలే చెబుతున్నాయి.





Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792